ఈనాడు శ్రీకాకుళం

సోమవారం 14 ఆగస్టు 2017 | 16 పేజీలు

తీర నియంత్రణ రేఖ దాటేశారు!!

ఈనాడు కథనానికి స్పందన

- అవన్నీ నిబంధనలు మీరి తవ్విన రొయ్యల చెరువులే
- దోనిపేటలో తీరాన్ని పరిశీలించిన ఆర్డీవో వెంకటేశ్వరరావు

పూర్తివివరాలు 6లో



గట్లు తొలగించిన చెరువులను పరిశీలిస్తున్న టెక్కలి ఆర్డీవో ఎం.వెంకటేశ్వరరావు, తహసీల్దార్ కె.శ్రీరాములు

- న్యూస్‌టుడే,రణస్థలం

ప్రాణవాయువుపైనా నిర్లక్ష్యమే!!



సెంట్రల్ ఆక్సిజన్ వ్యవస్థ లేని ఓ విభాగం

- 'రిమ్స్'లో ఏర్పాటు కాని 'సెంట్రల్ ఆక్సిజన్ వ్యవస్థ'
- నెలకు 2000 పైగా ఆక్సిజన్ సిలిండర్ల వినియోగం
- వాటికి దాదాపు రూ.లక్ష అద్దె చెల్లింపు

న్యూస్‌టుడే–గుజరాతీ పేట(శ్రీకాకుళం)


ఉత్తరప్రదేశ్‌లో నాలుగు రోజుల క్రితం నాటి ఘటన...
దేశ వ్యాప్తంగా కలకలం రేపింది!
ఆక్సిజన్ అందక ఎంతో మంది పిల్లలు
ఆసుపత్రిలోనే ప్రాణాలు కోల్పోయారు!
మరి...
అలాంటి ముప్పు జిల్లాకూ పొంచి ఉందా ...అంటే
అంత తీవ్రం కాకున్నా....
ఒక్కోసారి అలాంటి అత్యవసర పరిస్థితులు
ఒక్కొక్కరి విషయంలో భీతిగొల్పుతున్నాయి!!
ముఖ్యంగా 'రిమ్స్'లోనే ఇలాంటి పరిస్థితి ఉంది!
సెంట్రల్ ఆక్సిజన్ వ్యవస్థ ఏర్పాటులో
నాన్చుడు ధోరణి విమర్శలకు దారి తీస్తోంది!
ప్రతిపాదనలంటూ...రోజులు గడిపేస్తున్నారు!!
నూతనంగా నిర్మిస్తున్న భవనాల్లో ఏర్పాటుకు
ఇప్పటికీ ముందుకు రాకపోవటం అనుమానాలకు తావిస్తోంది!!
ఆక్సిజన్ సిలిండర్లకు అద్దె చెల్లింపులతోనే నెట్టుకొచ్చేస్తుండటం గమనార్హం.

రాజీవ్‌గాంధీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (రిమ్స్) సర్వజన ఆసుపత్రిలో 600 పడకలు ఉన్నాయి. జిల్లా నలుమూలల నుంచి వచ్చే రోగులకు ఇదే పెద్ద దిక్కు. రూ.116 కోట్లతో నిర్మించిన ఈ ఆసుపత్రిలో సెంట్రల్ ఆక్సిజన్ వ్యవస్థ లేకపోవటం గమనార్హం. ఫలితంగా ఒక్కోసారి అత్యవసర వైద్యం అందుబాటులో లేకుండా పోతోంది. జిల్లాలో దాదాపు 190 కి.మీ. పొడవున్న జాతీయ రహదారిపై నిత్యం రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ఈ ఘటనల్లోని బాధితులను రిమ్స్‌కు తీసుకువస్తుంటారు. పరిస్థితులు ఇంత తీవ్రంగా ఉన్నా సెంట్రల్ ఆక్సిజన్ వ్యవస్థ లేకపోవడం బాధాకరం. అత్యవసర విభాగానికి వచ్చే (మిగతా 6వ పేజీలో)



నగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో ఏర్పాటు చేసుకున్న ఆక్సిజన్ ప్లాంటు

మనసులో....కనిపించని సం 'గ్రామం' !!



- లేని గ్రామాలు రద్దు కావు
- కొత్త గ్రామాలు ప్రకటనకు నోచుకోవు
- పునరావాస కాలనీల్లో అయోమయ పరిస్థితి
- ప్రభుత్వ పథకాలకు పరుగులు తీయాల్సిందే
- పట్టించుకోని జిల్లా పంచాయతీ అధికారులు

మాది చిన్నకొల్లివలస. మాది పదెకరాలు పోయింది. ఊరు ఖాళీ చేసి వెళ్లి పొమ్మన్నారు. మాకు ఎల్.ఎన్.పేట మండలం పెద్దకొల్లివలసలో మోదుగువలసలో పునరావాసం కల్పించామంటే.. ఇక్కడికి వచ్చాం. ఏడేళ్లయింది. ఉపాధి పనులు అడిగితే ఇవ్వరు. రేషన్ అడిగితే అక్కడికెళ్లి తెచ్చుకోమంటారు. ఇదేమని నిలదీస్తే...ఇది పెద్దకొల్లివలస, ఎల్.ఎన్.పేట మండలం. మీది చిన్నకొల్లివలస.. హిరమండలం మండలం. మీకిక్కడెలా ఇస్తాం అంటారు. మా ఊరు ప్రాజెక్టులో కలిసిపోతుందనే కదా మమ్మల్ని ఇక్కడికి పంపించారు అని చెబుతాం. అధికారికంగా మీ ఊరు ఇంకా అలానే ఉంది. డీ-నోటిఫై కాలేదు. మీరు ఇక్కడికొచ్చినట్లు మా లెక్కల్లో ఎక్కడా లేదు అంటారు. ఇంతకీ మాది ఏ ఊరు..? మాకే తెలియడం లేదు!!

- బూడిద మల్లేశ్వరరావు, మోదుగులవలస

పనులు అడిగితే....
మీది ఏ ఊరంటారు!
కార్డులడిగితే...మీది ఈ ఊరు కాదంటారు!
రేషన్ అడిగినా...అంతే!
ఓటరు కార్డు దక్కదు...
ఒక్కోచోట...చనిపోయిన వ్యక్తుల అంత్యక్రియలూ వివాదమవుతున్నాయి!!
నిర్వాసితులమని పంపించేశారు సరే!!
ఇంతకీ మాది ఏ ఊరు!!
ఇదే ఇప్పుడు పలువురి ప్రశ్న!!

ఈనాడు – శ్రీకాకుళం

వంశధార ప్రాజెక్టులో సర్వం కోల్పోయి వచ్చిన హిరమండలం మండల చిన్నకొల్లివలస గ్రామానికి చెందిన మల్లేశ్వరరావు ఆవేదన పైన చదవండి. అది అతనొక్కడి సమస్య కాదు. ఎంతో మంది పరిస్థితి దాదాపుగా అలాగే ఉంది. పునరావాస కాలనీల్లో చేరిన వారు ప్రస్తుతం తాము ఏ గ్రామానికి చెందిన వారో తెలియని అయోమయంలో కొట్టుమిట్టాడుతున్నారు. ఇంకా పలువురు కాలనీల్లోకి వస్తున్నారు. ఈ సమస్య పరిష్కారం కావాలంటే కలెక్టర్ ధనంజయరెడ్డి సత్వరమే స్పందించాల్సిన ఆవశ్యకతపై 'ఈనాడు' అందిస్తున్న పరిశీలనాత్మక కథనం.

డీ-నోటిఫై ఎలా..: వంశధార ప్రాజెక్టులో మునిగిపోయే గ్రామాలకు ప్రభుత్వం చాలా వరకు నష్టపరిహారం అందించింది. తదుపరి చర్యగా.. ఆ ప్రాంతం డీ-నోటిఫై చేయాలి. ఈ గ్రామం ప్రాజెక్టులో మునిగిపోతుంది. ఈ గ్రామ పొలాలు.. మునిగిపోతాయి. ప్రజలను వేరే చోటుకు తరలించాం. ఈ కారణంగా డీనోటిఫై చేశాం' (మిగతా 6వ పేజీలో)



సీతంపేట, కొత్తూరు, హిరమండలం, ఎల్.ఎన్.పేట, ఆమదాలవలస మండలాల్లో వివిధ గ్రామాల్లో ఒక్కో నిర్వాసిత కుటుంబానికి ఐదుసెంట్ల భూమి ఇచ్చారు. కొందరు ఇళ్లు నిర్మించుకున్నారు. కొన్ని కాలనీల్లోకి 80 శాతం నిర్వాసితులొచ్చారు.

కొలిక్కిరాని అవార్డుల జాబితా!



కలెక్టరేట్(శ్రీకాకుళం),న్యూస్‌టుడే

- **87 శాఖలు.... 445 దరఖాస్తులు**

ప్రభుత్వ శాఖల్లో పని చేస్తూ ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ఏటా స్వాతంత్ర్య, గణతంత్ర వేడుకల్లో ప్రశంసా పత్రాలు ఇచ్చి గౌరవించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ వేడుకల్లో అవార్డు అందుకోవాలని ఎందరో ఉద్యోగులు ఆశపడుతుంటారు. తాము చేసిన శ్రమకు తగిన గుర్తింపు దక్కాలని ఎదురు చూస్తుంటారు. అయితే... జాబితా ఎంపికలోనే సందేహాలు ముసురుకుంటున్నాయి. ఏటా చాంతాడంత జాబితా తొలుత రూపొందించటం...తరువాత దానిని కుదించటం చేస్తున్నారు. అయినప్పటికీ పురస్కారాల ప్రదాన సమయంలోనూ కొన్ని పేర్లు జత చేస్తుండటం విమర్శలకు తావిస్తోంది. దీనిని నియంత్రించడంలో జిల్లా యంత్రాంగం ఘోరంగా విఫలమవుతోందనే విమర్శలూ వస్తున్నాయి. ఏటా 300 మందికి పైగా అవార్డులను ఇస్తున్నారు. దీంతో గందరగోళ పరిస్థితులు నెలకొంటున్నాయి. ఎంపికలో కూడా పారదర్శకత ఉండటం లేదని... కొన్ని శాఖలకు ప్రాధాన్యం ఇవ్వటం లేదనే ఆరోపణలూ ఉన్నాయి. అందువల్లే కొందరు అవార్డులు తీసుకోకుండా తిరస్కరిస్తున్న సంఘటనలూ ఉన్నాయి. గతంలో వాణిజ్య పన్నుల శాఖలో ఇదే పరిస్థితి నెలకొనగా ఆ శాఖ అధికారులంతా అవార్డులు తీసుకోలేదు.

ఇప్పుడు ఇలా : రేపు నిర్వహించబోయే స్వాతంత్ర్య వేడుకల పురస్కారాల నిమిత్తం జిల్లా వ్యాప్తంగా 87 ప్రభుత్వ శాఖల నుంచి 445 దరఖాస్తులు కలెక్టర్ కార్యాలయానికి (మిగతా 6వ పేజీలో)

3లో
ఉద్యోగాలే ఉద్యోగాలు

8,9లో
ఆకట్టుకుంటూ.. ఆదుకుంటూ..!



సాధారణ వర్షాలు సంభవిస్తే బీల ప్రాంత పంట పొలాల దుస్థితి ఇలా..(దాచినచిత్రం)

మూడు మండలాల్లో బీల విస్తీర్ణం	ఆధునికీకరణకు మంజూరైన నిధులు
18 కి.మీ.	రూ.2కోట్లు
రెండు విడతల్లో పనులకైన ఖర్చు	ఖర్చు చేయక వెనక్కిమళ్లిన నిధులు
రూ.70లక్షలు	రూ.1.30 కోట్లు

బీలబట్టీ... సమస్యలతో జతకట్టి

- ఖరీఫ్‌లో వరద ముంపు
- రబీలో సాగునీటికి ఇబ్బంది
- అర్ధంతర పనులతో అన్నదాతల అవస్థలు

న్యూస్‌టుడే, సోంపేట

జిల్లాలోనే ముందుగా నాట్లుపడే ప్రాంతం అది. ఏడాది పొడవునా నీటి లభ్యత ఉండే సహజసిద్ధమైన జలాశయంగా గుర్తింపు పొందింది. పర్యావరణం, జీవావరణం పరంగా ప్రత్యేకతను సాధించుకుంది. మూడు మండలాల పరిధిలో విస్తరించి ఉన్న బీలబట్టి ప్రస్తుత పాలకుల నిర్లక్ష్యంతో తన ఉనికి కోల్పోయే పరిస్థితి నెలకొంది. గత ఐదు దశాబ్దాలుగా హామీలకే పరిమితమైన బీలప్రాంత అభివృద్ధిపై పాలకులు ఉదాసీనంగా వ్యవహరిస్తుండడంతో అన్నదాతల అవస్థలు అన్నీఇన్నీకావు. ఖరీఫ్‌లో పంట ముంపు, రబీలో సాగునీటి కొరతల నేపథ్యంలో 20వేల ఎకరాల్లోని భూములకు సమస్య తలెత్తుతుంది. ఈ సమస్య పరిష్కారానికి కొద్దిపాటి నిధులు ఖర్చుచేస్తే చాలు. ఏడాది పొడవునా సాగునీటి ఇబ్బందులు అధిగమించే అవకాశమున్నా ఆ దిశగా ఏమాత్రం ప్రయత్నాలు జరగకపోవడంతో వ్యవసాయం పరిస్థితి రోజురోజుకీ దిగజారిపోతుంది. మూడేళ్లక్రితం చేపట్టిన బీల అభివృద్ధి పనులను అర్ధంతరంగా ఆపేయడంతో బీలబట్టితో రైతులు కొత్త సమస్యలు ఎదుర్కొంటున్నారు.



బారువ పేట వద్ద అసంపూర్తిగా అభివృద్ధి పనులు

అసంపూర్తి పనులే కారణం

మహేంద్రగిరుల నుంచి వచ్చే వరద నీరంతా బీల ప్రాంతంలోకి వచ్చి చేరుతుంది. సోంపేట మండలంలోని బారువ కంబ ప్రాంతంలో చేరే వరదనీరు, కవిటి మండలంలోని ఇద్దివానిపాలెం వద్ద సముద్రంలో కలుస్తుంది. సోంపేట, కంచిలి, కవిటి మండలాల పరిధిలోని బీల కాల్వను అభివృద్ధి చేస్తే ఖరీఫ్‌లో వరద ముంపు నుంచి పంట పొలాలను కాపాడుకోవడమే కాకుండా, రబీలో సాగునీటి సమస్య తలెత్తకుండా పంటలు పండించుకొనే అవకాశముంది. ఏళ్లతరబడి రైతులు దీనిపై అధికారులు, ప్రజాప్రతినిధులకు మొరపెట్టుకుంటే హామీలతోనే కాలయాపన చేస్తూ వచ్చారు. మూడేళ్లక్రితం అప్పటి కలెక్టర్ వెంకట్రామిరెడ్డి బీల ప్రాంతాన్ని స్వయంగా పరిశీలించి రైతుల మొరను ఆలకించి ఉపాధి పథకంలో భాగంగా బీల బట్టి ఆధునికీకరణకు నిధులు మంజూరుచేశారు. ఉపాధి హామీ పనులతో అనుసంధానించేందుకు గాను ప్రభుత్వం నుంచి ఆయన ప్రత్యేక అనుమతులను కూడా తీసుకున్నారు. అయితే ఆ నిధులు సద్వినియోగపరచకపోవడంతో మిగిలినవన్నీ వెనక్కిమళ్లాయి. గత రెండేళ్లుగా ఈ పనుల గురించి పట్టించుకోకపోవడంతో అతీగతి లేని పరిస్థితి నెలకొంది.

పాలకుల నిర్లక్ష్యమే కారణం



జిల్లాలోనే సహజసిద్ధ జలాశయంగా గుర్తింపుపొందిన బీల ప్రాంతంలో ఏడాది పొడవునా నీటి నిల్వలు ఉంటాయి. సాగునీటితో పాటు మంచి నీటి అవసరాలను తీర్చే బీలను అభివృద్ధి పరిచే విషయంలో పాలకులు దశాబ్దాలుగా హామీలతోనే సరిపెడుతున్నారు. గత కలెక్టర్ వెంకట్రామిరెడ్డి చొరవతో నిధులు మంజూరైనా అధికారుల నిర్లక్ష్యం వల్ల అవి సద్వినియోగం కావడం లేదు. బీలబట్టి ప్రారంభ ప్రాంతంలో కొద్దిపాటి పనులు చేసి వదిలేయడంతో ఖరీఫ్ పంట సైతం చేతికందే పరిస్థితి లేదు. వరద నీరు సముద్రంలోకి వెళ్లేందుకు సరైన మార్గం లేకపోవడంతో ఏటా రైతులు అష్టకష్టాలు పడుతున్నారు. ఖరీఫ్‌లో వరద ముంపుతోను, రబీలో నీటి నిల్వకు అవకాశం లేని పరిస్థితుల మధ్య అన్నదాతలు తీవ్రంగా నష్టపోతున్నారు.

– కర్రి కామేశ్వరరావు, కన్వీనర్, బీలబట్టి బాధిత రైతుల కమిటీ

పంట పొలాల్లోకి చేరుతున్న వరదనీరు

ఉపాధిహామీలో భాగంగా రుషికుద్ద ప్రాంతంలో నాలుగు కిలోమీటర్ల మేర బీల కాల్వ ఆధునికీకరణ పనులు చేపట్టగా బారువ కంబ ప్రాంతంలో 2.5 కి.మీ.మేర పనులు చేసి వదిలేశారు. ప్రారంభంలోను, మధ్యభాగంలో కాలవ తవ్వకాలు జరిపి మిగిలిన భాగాలు వదిలేయడంతో వరదనీరు పంట పొలాల్లోకి వచ్చి చేరుతుంది. దీంతో సాధారణ వర్షాలు కురిసినా భారీగా వరద నీరు బీలలోకి వచ్చి చేరుతుంది. కాలవ పనులు అసంపూర్తిగా మిగలడంతో కొంత నీరు మాత్రమే కాలవలోకి వెళ్లి, మిగిలినది పంట పొలాలను ముంచెత్తుతుంది. దీంతో కంచిలి మండలంలోని కుత్తుమ పరిధి, సోంపేట మండలంలోని బెంకిలి, జింకిభద్ర, పలాసపురం, రుషికుద్ద, ఇసకలపాలెం, గొల్లగండి, కవిటి మండలంలోని మాణిక్యపురం, బల్లిపుట్టుగ, కుసుంపురం, బొరివంక, కవిటి ప్రాంతాలకు చెందిన వేలాది ఎకరాల పంట పొలాలు వరద ముంపునకు గురవుతున్నాయి. బీలబట్టిలో కాకుండా వేర్వేరు ప్రాంతాల్లో ఆరేడు కిలోమీటర్లు మాత్రమే తవ్వకాలు జరిపి వదిలేయడంతో వరదనీరు అంతా నిలిచిపోయే పరిస్థితి నెలకొంది.



బీలలో పూర్తయిన నాట్లు

ప్రతిపాదనలు సిద్ధం చేశాం



బీలబట్టి అభివృద్ధిపై జలవనరుల మంత్రితో పలుమార్లు చర్చించాం. ప్రతిపాదనలు సిద్ధంచేసి ప్రభుత్వానికి పంపించడమే కాకుండా ఉన్నతాధికారులతోను దీనిపై మాట్లాడాం. నిధులు మంజూరైతే పూర్తిస్థాయిలో అభివృద్ధి చేపట్టడమే కాకుండా పర్యటకపరమైన అభివృద్ధి చేసేందుకు వీలుగా చర్యలు తీసుకుంటాం. వరద ముంపు నుంచి రక్షణ కోసం తాత్కాలికంగా చర్యలు చేపడుతున్నాం. శాశ్వత పనులు చేపడితే జిల్లాలోనే బీల ప్రాంతం సహజసిద్ధమైన జలాశయంగా అభివృద్ధి చేసేందుకు అవకాశం ఉంటుంది.

– డాక్టర్ బెందాళం అశోక్, ఎమ్మెల్యే, ఇచ్ఛాపురం

అథ్లెటిక్స్ పోటీలకు జిల్లా జట్ల ఖరారు

బలగ(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: ఈ నెల 19 నుంచి 21 వరకు కడప జిల్లా ప్రొద్దుటూరులో జరగనున్న సౌత్ జోన్ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొనున్న జిల్లా జట్ల వివరాలను అసోషియేషన్ అధ్యక్ష, కార్యదర్శిలు కె.వెంకటేశ్వరరావు, ఎన్.విజయ్‌కుమార్‌లు విడుదల చేశారు. బాల, బాలికల విభాగంలో ఈ పోటీలు జరుగుతాయని వివరించారు. ఇటీవల నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో ఎంపికైన క్రీడాకారులు హాజరుకావాలని సూచించారు. ఈ నెల 18న ఆమదాలవలస రైల్వేస్టేషన్ వద్దకు ఉదయం 8 గంటలకు రావాలని సూచించారు. అండర్-14,16,18,20 విభాగాల్లో పోటీలు జరగనున్నాయని తెలిపారు.

అండర్–14 బాల, బాలికల విభాగంలో: రాజు, నవీన్‌రెడ్డి, సిద్ధార్థ మహారాణి, ప్రశాంతి, సోను, తిరుమల, స్వాతి, అశ్వినిలు ఎంపికయ్యారని వారు తెలిపారు.

అండర్-16 బాల, బాలికల విభాగంలో: రాజు, కేశవరావు, లోకేశ్, కృష్ణారావు, నవీన్, కుమార్‌రెడ్డి, అంజనీకుమార్, ఎస్.శివాని, ఎ.సాహస్, చందు, రోషిక, భార్గవి, వైష్ణవి, దుర్గాభవాని, దేవిలు ఎంపికయ్యారని వారు చెప్పారు.

అండర్–18 బాల, బాలికల విభాగంలో: రమేష్, ప్రశాంత్ బెహర, చిరంజీవి, విజయ్, శంకర్, ఎర్రయ్య, లక్ష్మణ్, మహేశ్, వెంకటరావు, జగదీశ్, నాగమణి, సంధ్యారాణి, శ్రీలక్ష్మి, రోజా, ఝాన్సీలు ఎంపికయ్యారని తెలిపారు.

అండర్–20 బాల, బాలికల విభాగంలో: శరత్‌బాబు, కామేశ్, గిరీశ్, నవీన్, మోహన్‌రత్నా, ఉదయ్‌కుమార్, రవి, సూర్యతేజా, దుర్గారావు, సాయికుమార్, రమ్య, త్రివేణి, సరస్వతి, హరిణి, లోకేశ్‌లు ఎంపికయ్యారని చెప్పారు. వీరంతా జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తారని వివరించారు.

క్రీడాకారులకు సూచన

బలగ(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: ఈ నెల 18 నుంచి 20వ తేదీ వరకు కడప జిల్లా జమ్మలమడుగులో జరగనున్న రాష్ట్ర స్థాయి బేస్‌బాల్ పోటీల్లో పాల్గొనున్న జిల్లా జట్టు క్రీడాకారులు ఈ నెల 16వ తేదీ మధ్యాహ్నం 4 గంటలకు ఆమదాలవలస రైల్వే స్టేషన్ వద్దకు రావాలని బేస్‌బాల్ అసోషియేషన్ జిల్లా కార్యదర్శి కె.భాస్కర్ తెలిపారు. ఇటీవల జిల్లా స్థాయిలో ఎంపికైన క్రీడాకారులు తగిన అర్హత పత్రాలతో రావాలని సూచించారు.

ఆదిత్యాలయాన్ని అభివృద్ధి చేస్తాం

రాష్ట్ర మంత్రి కిమిడి కళావెంకటరావు

అరసవల్లి, న్యూస్‌టుడే: అరసవలి సూర్యనారాయణస్వామి ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు, విద్యుత్తు శాఖ మంత్రి కిమిడి కళావెంకటరావు అన్నారు. ఆదివారం ఆయన అరసవల్లి సూర్యనారాయణస్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆలయ భద్రతపై కలెక్టర్‌తో మాట్లాడి తగు చర్యలు చేపడతామని వివరించారు. సీఎం చంద్రబాబునాయుడు గతంలో అరసవల్లి స్వామిని దర్శించుకున్నప్పుడు ఆలయాన్ని అభివృద్ధి చేసేందుకు ఆదేశాలు ఇచ్చారని, వాటిని పూర్తిచేస్తామని తెలిపారు. చంద్రబాబు మూడేళ్ల పాలనలో ఏపీ అభివృద్ధి, సంక్షేమానికి నాంది పలికారన్నారు. నంద్యాలలో తెదేపా గెలుపు ఖాయమని చెప్పారు. అంతకు ముందు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో మంత్రికి సాదరంగా స్వాగతం పలికారు. ప్రధానార్చకులు ఇప్పిలిశంకరశర్మ ప్రత్యేక పూజలు చేశారు. ఈఓ వి.శ్యామలాదేవి స్వామి చిత్రపటాన్ని మంత్రికి అందజేశారు. ఆయన వెంట ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి, పట్టణ అధ్యక్షుడు మాదారపు వెంకటేశ్, పాండ్రంకి శంకర్, సింతు సుధాకర్, రామ్మోహన్, జయరామ్ తదితరులు ఉన్నారు.



మంత్రి కళావెంకటరావును ఆశీర్వదిస్తున్న అర్చకులు

❖ అరసవల్లి ఆలయంలో ఆదివారం సాయంత్రం శ్రీకాకుళానికి చెందిన ఎస్.శెట్టి రామకృష్ణశర్మ, బి.శ్రీనివాసశర్మల వీణవాయిద్య కచేరి, మృదంగ వాయిద్యాల కార్యక్రమం జరిగింది.

నాణ్యమైన విద్యుత్తును అందిస్తాం

గుజరాతీపేట(శ్రీకాకుళం) న్యూస్‌టుడే: దేశంలో నాలుగు వేల మెగావాట్ల విద్యుత్తును ఉత్పత్తి చేస్తున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి కిమిడి కళావెంకటరావు అన్నారు. ఆదివారం స్థానిక ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి గృహంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నాణ్యమైన విద్యుత్తును అందిస్తామని, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విద్యుత్తు శాఖపై ప్రత్యేక దృష్టి పెట్టారని, సోలార్ విద్యుత్తు ప్లాంట్లు ఎక్కువగా ఏర్పాటు చేయడం వల్ల ఇది సాధ్యమైందన్నారు. పవర్ స్టోరేజీ యూనిట్ల ఏర్పాటునకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. జిల్లాలో తరచుగా ఏర్పడుతున్న విద్యుత్తు అంతరాయాలపై ఆయన దృష్టికి తెచ్చినప్పుడు తక్షణ చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. విద్యుత్తు ఛార్జీలు పెంచే యోచన ప్రభుత్వానికి లేదని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. మాజీ మంత్రి గుండ అప్పలసూర్యనారాయణ, ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి, నగర తెదేపా అధ్యక్షుడు మాదారపు వెంకటేశ్, నాయకులు గుత్తు చిన్నారావు, పాండ్రంకి శంకర్, తదితరులు పాల్గొన్నారు.



ఉద్యోగాలే ఉద్యోగాలు!

- ఇప్పటికే అందుబాటులో రెండు నియామక నోటిఫికేషన్లు
- రానున్న రోజుల్లో మరో రెండు వచ్చే అవకాశం
- ప్రణాళికాబద్ధంగా సన్నద్ధమయితే ఏదోఒకటి సాధించే అవకాశం
- బ్యాంకుల్లో ప్రారంభం కానున్న కొలువుల జాతర

ప్రస్తుత రోజుల్లో గడిచిన కొన్నేళ్లుగా క్రమం తప్పకుండా వచ్చే ఉద్యోగ నియామక నోటిఫికేషన్లు ఏవీ అంటే బ్యాంకు అధికారులు, క్లర్క్‌లవేనని నిరుద్యోగ అభ్యర్థులు, వారి తల్లిదండ్రులు ముక్తకంఠంతో చెపుతుంటారు. రోజురోజుకీ బ్యాంకింగ్ కార్యకలాపాలు, వాటి అవసరాలు పెరుగుతుండడం, పెరుగుతున్న జనాభా అవసరాలకు తగ్గట్టుగా అన్నిరకాల సదుపాయాలు గ్రామీణ ప్రాంతాలకు సైతం అందించాలనే కేంద్రప్రభుత్వం, రిజర్వుబ్యాంకు మార్గదర్శకాలకు అనుగుణంగా బ్యాంకులు విస్తరణ దిశగా ముందుకు సాగుతుండడం..ఆపైన రానున్న రోజుల్లో బ్యాంకుల్లో భారీగా చోటుచేసుకోనున్న ఉద్యోగ విరమణలు.. వీఆర్ఎస్‌లు తదితర కారణాల నేపథ్యంలో ఏటా బ్యాంకుల్లో కొత్తగా అధికారులు, క్లర్క్ స్థాయి ఉద్యోగాల అవసరం పడింది. ఈ పరిస్థితులే ఉద్యోగుల పాలిట వరంగా మారాయని చెప్పవచ్చు.

–న్యూస్‌టుడే, పాతశ్రీకాకుళం

ఇప్పటికే గ్రామీణ బ్యాంకుల్లో అధికారులు, ఆఫీస్ అసిస్టెంట్ ఉద్యోగాలకు, 19 జాతీయ బ్యాంకుల్లో అధికారుల పోస్టులకు నోటిఫికేషన్‌లను విడుదల చేసిన ఐబీపీఎస్ సంస్థ రానున్న రోజుల్లో మరో క్లరికల్ నోటిఫికేషన్‌ను కూడా విడుదల చేయనుంది. ఆపైన కొద్దినెలల్లో స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రత్యేకంగా క్లరికల్, ప్రొబేషినరీ అధికారుల పోస్టులకు ప్రత్యేకంగా మరో నోటిఫికేషన్‌ను జారీ చేస్తుందని ఆ బ్యాంకు వర్గాలు చెబుతున్నాయి. అదే జరిగితే నిరుద్యోగులకు బ్యాంకు ఉద్యోగాల పండగేనని చెప్పుకోవచ్చు. ఇంచుమించుగా అన్ని నియామక నోటిఫికేషన్లకు సంబంధించిన పరీక్షలను పరిశీలిస్తే అన్నింటిలోనూ రీజనింగ్ ఎబిలిటీ, న్యూమరికల్ ఎబిలిటీ, జనరల్ ఎవేర్‌నెస్, ఇంగ్లీషు పరిజ్ఞానంపైనే ప్రశ్నలు రావడం సర్వసాధారణంగా కనిపిస్తుంటుంది. అంటే సరిగ్గా ఆ నాలుగు అంశాలకు సంబంధించి పూర్తిస్థాయి శిక్షణ తీసుకున్నా..అవసరమైన సాధనను ప్రణాళికాబద్ధంగా చేస్తూ పోతే సరిగ్గా ఏడాది వ్యవధిలో ఏదో ఒక ఉద్యోగాన్ని సొంతం చేసుకోవచ్చుననే అభిప్రాయం నిపుణుల నుంచి, శిక్షణ సంస్థల నిర్వాహకుల నుంచి వ్యక్తమవుతోంది.

గ్రామీణ బ్యాంకుల్లో అధికారులు, ఆఫీస్ అసిస్టెంట్ ఉద్యోగాలు: దేశవ్యాప్తంగా కొనసాగుతున్న గ్రామీణ బ్యాంకుల్లో 15,337 ఆఫీస్ అసిస్టెంట్, వివిధ విభాగాల అధికారుల పోస్టుల భర్తీకి ఐబీపీఎస్ కొద్ది వారాల కిందట నియామక నోటిఫికేషన్‌ను జారీ చేసింది. ఆఫీస్ అసిస్టెంట్ ఉద్యోగానికి ఈ ఏడాది జులై 1వ తేదీ నాటికి 18 నుంచి 30 ఏళ్లలోపు వయసు కలిగి ఉండాలి. స్కేల్-1 అధికారి ఉద్యోగానికైతే 18 నుంచి 30 ఏళ్లు, మిగిలిన అధికారుల పోస్టులకు 21 నుంచి 32 ఏళ్లలోపు వయసు కలిగి ఉండాలి. కనీస విద్యార్హత డిగ్రీ లేదా తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి. స్కేల్-2 అధికారి పోస్టుకు మాత్రం కనీసం 50 శాతం ఉత్తీర్ణత తప్పనిసరి. ఆఫీస్ అసిస్టెంట్, అధికారి పోస్టులకు వేర్వేరుగా దరఖాస్తు చేసుకోవచ్చు. ఆన్‌లైన్‌లో దరఖాస్తుకు ఆగష్టు 14 (ఈరోజు) చివరి రోజు. ప్రిలిమ్స్ పరీక్షకు శ్రీకాకుళంలోనూ కేంద్రం కేటాయించారు. దరఖాస్తుల సంఖ్య ఆధారంగా ఆఫీస్ అసిస్టెంట్ ఉద్యోగాలకు సెప్టెంబరు 17, 23, 24వ తేదీల్లోనూ, అధికారుల పోస్టులకు సెప్టెంబరు 9, 10, 16వ తేదీల్లోనూ ప్రిలిమ్స్ పరీక్షలను నిర్వహిస్తారు. ఆఫీస్ అసిస్టెంట్ ఉద్యోగాలకు ప్రిలిమ్స్, మెయిన్స్ పరీక్షల్లో ప్రతిభ ఆధారంగా, స్కేల్-1 అధికారుల పోస్టులకు అదనంగా మౌఖిక పరీక్షలో కనబరిచే ప్రతిభ ఆధారంగా నియామకాలను ఖరారు చేస్తారు. స్కేల్-2, 3 అధికారుల పోస్టులకు మాత్రం కేవలం ఆన్‌లైన్ పరీక్ష, మౌఖిక పరీక్ష ఆధారంగానే ఎంపిక చేస్తారు. ఆఫీస్ అసిస్టెంట్ ఉద్యోగాలకు రీజనింగ్‌పై 40 ప్రశ్నలు, న్యూమరికల్ అప్టిట్యూడ్‌పై 40 ప్రశ్నలుంటాయి. ప్రిలిమ్స్‌లో వచ్చే మార్కుల ఆధారంగా ఎంపికైతే మెయిన్స్ పరీక్ష నవంబరులో నిర్వహిస్తారు. మెయిన్స్ పరీక్షలో రీజనింగ్, న్యూమరికల్ ఆప్టిట్యూడ్‌తో పాటు జనరల్ అవేర్‌నెస్, ఇంగ్లీషు లాంగ్వేజ్, కంప్యూటర్ పరిజ్ఞానంపై చెరో 40 ప్రశ్నలు వస్తాయి. మరిన్ని వివరాలకు ఐబీపీఎస్ డాట్ ఇన్ వెబ్‌సైట్‌లో చూడవచ్చు.



సద్వినియోగం చేసుకోవాలి: బ్యాంకు ఉద్యోగాల నోటిఫికేషన్లను జిల్లాలోని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి. అన్నింటికి ఇంచుమించుగా ఒకే తరహా సిలబస్ కొనసాగుతున్న నేపథ్యంలో కనీసం ఆరు నెలల శిక్షణ తీసుకుని, ప్రశ్నల సాధనలో మెలకువలు తెలుసుకోవడం, వేగంగా చేయడాన్ని మెరుగుపరచుకోవాలి. కఠోర సాధన చేస్తూ ముందుకుసాగడం ద్వారా ఏదో ఒక నోటిఫికేషన్‌లో మార్కుల పరంగా పొందవచ్చు.

పి.రాధాకిషన్‌రావు, డీజీఎం, ఆంధ్రాబ్యాంకు, శ్రీకాకుళం



ఆ నాలుగు అంశాలే కీలకం: బ్యాంకులకు సంబంధించి క్లరికల్, అధికారుల ఉద్యోగానికైనా కేవలం నాలుగు అంశాలు బాగా చూసుకుంటే సరిపోతుంది. రీజనింగ్ ఆప్టిట్యూడ్, న్యూమరికల్ ఎబిలిటీ, జనరల్ అవేర్‌నెస్, ఇంగ్లీషు పరిజ్ఞానంలో తర్ఫీదు పొందడంతో పాటు మిగిలినవారి కంటే వేగంగా తప్పుల్లేకుండా సరైన సమాధానాన్ని గుర్తించడం అలవరుచుకోవాలి. ఇతర వ్యాపకాలను పక్కనపెట్టి అదేపనిగా సాధన చేస్తే ఫలితం దక్కుతుంది.

సుధాకర్, సీనియర్ మేనేజర్, కార్పొరేషన్ బ్యాంకు, శ్రీకాకుళం

ప్రొబేషినరీ ఆఫీసర్లు ఉద్యోగాలు

దేశవ్యాప్తంగా 19 జాతీయ బ్యాంకుల పరిధిలోని 3,249 ప్రొబేషినరీ అధికారి ఉద్యోగాల భర్తీ కోసం కొద్దిరోజుల కిందట ఐబీపీఎస్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ప్రిలిమినరీ, మెయిన్స్, మౌఖిక పరీక్ష మొత్తం మూడు దశల్లో జరిగే ఈ ఉద్యోగాల ఎంపికకు ఈ నెల 6వ తేదీ నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం కాగా, ఈ నెల 26వ తేదీతో ఆ గడువు ముగుస్తుంది. కనీస విద్యార్హత డిగ్రీ కాగా, ఈ ఏడాది జులై 1వ తేదీ నాటికి 20 నుంచి 30 ఏళ్ల వయసు నిండిన అభ్యర్థులు అర్హులు. ప్రిలిమినరీ పరీక్ష అక్టోబరు 7, 8, 14, 15వ తేదీల్లో శ్రీకాకుళం కేంద్రంగానే జరగనున్నాయి. ప్రిలిమినరీ పరీక్ష మొత్తం వంద మార్కులకు ఉంటుంది., అందులో ఇంగ్లీషు లాంగ్వేజి 30 మార్కులకు, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ 35 మార్కులకు, రీజనింగ్ ఎబిలిటీ 35 మార్కులకు చొప్పున ప్రశ్నలు వస్తాయి. పరీక్ష వ్యవధి గంట సమయం. ప్రతి విభాగంలోనూ నిర్దేశించిన కటాఫ్ మార్కులను సాధించాల్సి ఉంటుంది. ఇందులో అర్హత సాధించినవారికి మెయిన్స్ పరీక్ష నవంబరు 26వ తేదీన నిర్వహించనున్నారు. ఇందులో రీజనింగ్ ఎబిలిటీ 50 మార్కులకు, ఇంగ్లీషు లాంగ్వేజి 40 మార్కులకు, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ 50 మార్కులకు, జనరల్ ఎవేర్‌నెస్ 40 మార్కులకు, కంప్యూటర్ పరిజ్ఞానంపై 20 మార్కులకు ప్రశ్నలు వస్తాయి. పరీక్ష వ్యవధి 140 నిమిషాలు. ప్రిలిమ్స్, మెయిన్స్ రెండు పరీక్షలోనూ ప్రతి తప్పు సమాధానానికి పావు మార్కు కోల్పోయే ప్రమాదం ఉంది. ఆన్‌లైన్‌లోనే జరిగే పరీక్షల్లో నిర్దేశించిన సమయంలో ఆయా విభాగాలను పూర్తి చేయాల్సి ఉంటుంది. మెయిన్స్‌లో కనబరిచిన ప్రతిభ ఆధారంగా వచ్చేఏడాది జనవరిలో జరిగే మౌఖిక పరీక్షకు పిలుస్తారు. వంద మార్కులకు జరిగే ఈ పరీక్షలో జనరల్ అభ్యర్థులు కనీసం 40 మార్కులు, బీసీ, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు కనీసం 35 మార్కులు సాధించాల్సి ఉంది. మెయిన్స్, మౌఖిక పరీక్షలో చూపిన ప్రతిభ ఆధారంగా తుది ఎంపికలు జరుపుతారు. మరిన్ని వివరాలకు ఐబీపీఎస్ డాట్ ఇన్ వెబ్‌సైట్‌ను చూడవచ్చు.



ఏడాది శ్రమిస్తే ఉద్యోగం ఖాయం: అన్ని రకాల బ్యాంకు ఉద్యోగాలకు ఒకే తరహా ప్రశ్నాపత్రాలు వస్తుండడంతో నిర్దేశించిన నాలుగైదు అంశాల్లో బాగా తర్ఫీదు పొందినట్లయితే అన్నింటిని సులభంగా ఎదుర్కొనే పట్టు వస్తుంది. ఏడాదిపాటు సాధనే లక్ష్యంగా సాధన చేస్తూ ముందుకుసాగితే అనుకున్న బ్యాంకులో ఉద్యోగం సాధించవచ్చు. ఏటా బ్యాంకు ఉద్యోగాలకు నోటిఫికేషన్లు రావడం నిరుద్యోగులకు కలిసొచ్చే అంశం.

బలివాడ సుధీర్, డైరెక్టర్, ఎచీవర్స్ శిక్షణ సంస్థ, శ్రీకాకుళం

గుర్తుతెలియని మహిళ మృతదేహం గుర్తింపు

పాలకొండ, న్యూస్‌టుడే : మండలంలోని గోపాలపురం నాగావళి నదిలో ఆదివారం గ్రామస్థులు గుర్తు తెలియని మహిళ మృతదేహాన్ని గుర్తించారు. కాలకృత్యాల కోసం వెళ్లిన కొందరు గ్రామస్థులు ఈ విషయాన్ని గమనించి వీఆర్‌వోకు సమాచారం అందించారు. వీఆర్‌వో పోలీసులకు సమాచారం అందించడంతో వారు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని ప్రాంతీయాసుపత్రికి తరలించారు. మృతి చెందిన మహిళ వయస్సు సుమారు 60 సంవత్సరాలు ఉండవచ్చని, పొలం పనులకు వెళ్లి ప్రమాదవశాత్తు నదిలో పడి మృతిచెంది ఉండవచ్చని ఎస్సై ఎం.చంద్రమౌళి తెలిపారు. ఆచూకీ తెలిసిన వారు వెంటనే తమకు సంప్రదించాలని ఆయన సూచించారు. వీఆర్‌వో ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

మద్యం సీసాల కలకలం

కాశీబుగ్గ, న్యూస్‌టుడే: కాశీబుగ్గలో విజయనగరం జిల్లాకు చెందిన మద్యం సీసాలను విక్రయిస్తున్నట్లు తెలియడంతో స్థానికంగా కలకలం రేగింది. రెండురోజుల క్రితం కాశీబుగ్గలోని మద్యం దుకాణాలను ఎక్సైజ్ పోలీసులు తనిఖీ చేశారు. ఈసందర్భంగా విజయనగరం జిల్లాకు చెందిన మద్యం దుకాణానికి కేటాయించిన 36 సీసాలను కాశీబుగ్గలోని ఓ మద్యం దుకాణంలో విక్రయిస్తున్నట్లు ఎక్సైజ్ అధికారులు గుర్తించారు. దీంతో ఆ సీసాలను స్టేషన్‌కు తరలించి సంబంధిత దుకాణం నిర్వాహకుడిని విచారించినట్లు తెలిసింది. దీనిపై ఎక్సైజ్ సీఐ త్రినాథరావును వివరణ కోరగా కొన్ని మద్యం సీసాలకు సంబంధించి సాంకేతిక సమస్య వలన గుర్తించలేకపోయామని, ఆ సీసాలు కాశీబుగ్గ మద్యం దుకాణానికి చెందినవేనని తర్వాత గుర్తించామన్నారు.

నేటి గిరిజన దర్బార్ రద్దు

సీతంపేట, న్యూస్‌టుడే: సీతంపేట పీఎమ్మార్సీలో సోమవారం జరగాల్సిన గిరిజన దర్బార్‌ను రద్దు చేసినట్లు ఐటీడీఏ పీవో ఎల్.శివశంకర్ తెలిపారు. శ్రీకృష్ణాష్టమి సందర్భంగా పబ్లిక్ హాలిడే కావడంతో దర్బార్ నిర్వహించడం లేదని తెలిపారు. జిల్లాలోని గిరిజనులు, అధికారులు ఈవిషయాన్ని గమనించాలన్నారు. దర్బార్ పని మీద ఎవరూ సీతంపేట రావద్దని కోరారు.

చికెన్ ధరలు

బ్రాయిలర్ (బ్యాగ్) లైవ్: 90; డ్రెస్డ్: 135; స్కిన్‌లెస్: 155; **వెన్‌కాబ్:** లైవ్: 92; డ్రెస్డ్: 129; స్కిన్‌లెస్: 152, **సుగుణ:** లైవ్ 92; డ్రెస్డ్: 133; స్కిన్‌లెస్: 156.

సైనికుల సమస్యలు పరిష్కరించాలి

ఆమదాలవలస గ్రామీణం, న్యూస్‌టుడే: దేశం కోసం అహర్నిశలు కష్టపడి పనిచేస్తున్న సైనికులు, విశ్రాంత సైనికులు, సైనిక వితంతువుల సమస్యలను పరిష్కరించాలని ఆమదాలవలస నియోజకవర్గ మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు సూర అవతారం అన్నారు. శనివారం ఆమదాలవలస ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద సంక్షేమ సంఘ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైనిక సంక్షేమ సంఘానికి కమ్యూనిటీహాలు మంజూరు చేయాలని కోరారు. కమ్యూనిటీ భవనం కోసం ప్రభుత్వ విప్ కూన రవికుమార్‌కు వినతపత్రం అందించినట్లు తెలిపారు. సైనిక, మాజీ సైనిక, సైనిక వింతువులకు ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. మాజీ సైనికులకు గతంలో ప్రభుత్వం అయిదెకరాల వరకు భూమి మంజూరు చేసిందని, అయితే వాటి పత్రాలు పట్టుకొని జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి సరిచూసుకోవాలని కోరారు. సైనికులు, మాజీ సైనికులు, వితంతువులు రోగాల బారిన పడితే శ్రీకాకుళం కిమ్స్ శేషాద్రి ఆసుపత్రిలో వైద్య సౌకర్యాలు కల్పిస్తున్నారని, అయితే శస్త్ర చికిత్సలకు విశాఖపట్నంలోని ఆసుపత్రులకు తరలిస్తున్నారని, అలా కాకుండా ఇక్కడే చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈసీహెచ్ ద్వారా శ్రీకాకుళం కిమ్స్ ఆసుపత్రిలోనే వైద్య సేవలు అందించాలని కోరారు. ఇచ్ఛాపురం నుంచి విశాఖపట్నం వెళ్లాలంటే ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన చెందారు. ఈ సమావేశంలో సంఘ ప్రధాన కార్యదర్శి పైడి గోవిందరావు, కార్యదర్శి కిల్లి రవికుమార్, కోఆర్డినేటర్లు రాజు, అప్పలనాయుడు, జగ్గనాయుడులతో పాటు సైనికులు, మాజీ సైనికులు, సైనిక వితంతువులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న సూర అవతారం



పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘం పారసాంబ వీధులు మురుగుకూపాలుగా మారాయనడానికి ఈ చిత్రమే సాక్ష్యం. ఇక్కడ ఓ వీధిలోని ఆంజనేయ స్వామి ఆలయం చెంతన ఉండే దారిపై ఇటీవల కురిసిన వర్షానికి నీళ్లు నిలవడంతో నాచుపట్టి నడవడానికి కూడా వీల్లేనివిధంగా తయారైంది. పాఠశాలకు వెళ్లే దారిలోను ఇదే పరిస్థితి నెలకొనడంతో నిలిచివున్న మురుగు నీటిలోనే స్థానికులు రాళ్లు వేసుకొని వాటి మీదుగానే రాకపోకలు సాగిస్తున్నారు. ఇప్పటికైనా పురపాలక అధికారులు కళ్లుతెరిచి వెంటనే ఈ మురుగును తొలగించకపోతే రాకపోకలు సాగించడం కష్టమే.

– కాశీబుగ్గ, న్యూస్‌టుడే

చంద్రన్న వైద్య సేవల సమాచారం

సోంపేట, న్యూస్‌టుడే: చంద్రన్న వైద్యసేవల సంచార వాహనం ద్వారా సోమవారం కంచిలి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ద్వారా కంచిలి మండలంలోని నారాయణపురం, గోకర్ణపురం గ్రామాల్లో వైద్యసేవలు అందించనున్నారు.

ఇచ్ఛాపురం

మంచినీటి సరఫరా వేళలు

సోంపేట, న్యూస్‌టుడే: ఉద్దానం మంచినీటి సరఫరా పథకం ద్వారా ఇచ్ఛాపురం, పలాస నియోజకవర్గాలకు మహేంద్రతనయ సోర్స్ ఆధారంగా ఫేజ్-1, ఫేజ్-2 కేంద్రాల ద్వారా సోమవారం ఉదయం 6.30 గంటల నుంచి 8 గంటల వరకు, సాయంత్రం 5 గంటల నుంచి 6 గంటల వరకు నీరు సరఫరా చేస్తామని ఉద్దానం ప్రాజెక్టు ఏఈఈ కె.రమేష్‌బాబు తెలిపారు.

యువతకు సమయస్ఫూర్తి అవసరం

కెరీర్ టాక్ కార్యక్రమంలో వక్తల అభిప్రాయం



కార్యక్రమానికి హాజరైన విద్యార్థులు

కవిటి, న్యూస్‌టుడే: ఎలాంటి క్లిష్ట పరిస్థితుల్లోనైనా సమయస్ఫూర్తి, సానుకూల దృక్పథంతో ముందడుగువేసినప్పుడే సత్ఫలితాలు వస్తాయని వ్యక్తిత్వ వికాసనిపుణులు చెప్పారు. కవిటిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆదివారం స్థానిక ఉషోదయ యువజన సంఘం ఆధ్వర్యంలో కెరీర్‌టాక్ నిర్వహించారు. ఈసందర్భంగా ఆచార్య డి.విష్ణుమూర్తి, ఎల్.శ్రీనివాసరావు, వై.హరికుమార్ విద్యార్థులకు కీలక అంశాలపై అవగాహన, మార్గనిర్దేశనం చేశారు. ప్రతికూల పరిస్థితులను అనుకూలంగా మార్చుకున్నప్పుడే విజయాలు సొంతమవుతాయన్నారు. కఠోర సాధనకు ప్రణాళికాబద్ధమైన కృషి తోడైనప్పుడే అనుకున్న లక్ష్యాన్ని చేరుకోగలమన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు బి.రమేష్, సర్పంచి పి.శేఖర్, రిటైర్డ్ ప్రిన్సిపల్ ప్రగడ వెంకటరమణ, ఉషోదయ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు పి.జయరామ్, దిలీప్‌రౌళో, నాయకులు ఎ.మధుబాబు, ఎ.రాజు, లోకనాథం, ఏపీఎం ప్రసాదరావు పాల్గొన్నారు. ఈసందర్భంగా కార్యక్రమానికి హాజరైన ప్రముఖులు, విద్యార్థులు వ్యక్తంచేసిన అభిప్రాయాలు ఇలా ఉన్నాయి.

లోతైన అధ్యయనం అవసరం

ప్రతీ విషయంపైనా లోతైన అధ్యయనం అవసరం. ఈ విషయ పరిజ్ఞానాన్ని ఎప్పటికప్పుడు మారుతున్న కాలమాన పరిస్థితులకు అనుగుణంగా అభివృద్ధి చేసుకుంటుండాలి. ప్రముఖుల విజయగాథలను అధ్యయనం చేస్తూ స్ఫూర్తి పొందే ప్రయత్నం చేయాలి. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎంతవరకు వాడుకోవాలో అంతే వాడాలి. ఎక్కువగా మానవ మేథస్సుకు అవకాశం కల్పించాలి.

- ఆచార్య డి.విష్ణుమూర్తి, వ్యక్తిత్వ వికాసనిపుణులు

ఆంగ్లభాషపై పట్టు అవసరం



మాతృభాష విషయంలో ఎంత పరిజ్ఞానం కలిగివున్నామో ఆంగ్లభాషపైనా అంతే పట్టు సంపాదించాలి. ప్రతీ వ్యక్తి ఆకర్షణ, మాటమాధుర్యం, శరీర భాష, ప్రవర్తన, ఇంగిత జ్ఞానం, దైవాన్ని శాస్త్రీయబద్ధంగా నమ్మడం, ఏకాగ్రత, గ్రహణశక్తిలపైనా అవగాహన పెంచుకోవాలి.

-ఎల్.శ్రీనివాసరావు, వ్యక్తిత్వ వికాస నిపుణులు

సమస్యలకు పరిష్కారం దొరికింది



నాపేరు సుజాత. మాది ఆర్.భైరిపురం. నేను ఇంటర్ ద్వితీయ సంవత్సరం (బై.పీసీ) చదువుతున్నాను. ప్రథమ ఏడాదిలో 411 మార్కులు సాధించాను. చదువు విషయంలో మంచి అవగాహన ఉన్నప్పటికి చిన్నపాటి సమస్యలకు తీవ్ర ఒత్తిడికి గురయ్యేవాళ్లం. ఈ రోజు కార్యక్రమంలో పాల్గొన్న తర్వాత నాలో ఆత్మవిశ్వాసం పెరిగింది. సమస్యలను ఎదుర్కోవడమెలాగో తెలుసుకున్నాను.

- పి.సుజాత- ఇంటర్ విద్యార్థిని

ఇన్ని అవకాశాలుంటాయని తెలియదు



నా పేరు వై.గోపీనాథం. ప్రథమ ఇంటర్‌లో 470 మార్కులకు గాను 452 మార్కులు సాధించాను. ఇంటర్ పూర్తయ్యాక కేవలం నాలుగైదు కోర్సులపై అవగాహన ఉంది. కానీ కనీసం మరో 40 కోర్సులు ఉన్నాయన్న కనీస అవగాహన సైతం ఇదివరకు లేదు. ఇప్పుడు భవిష్యత్తుపై స్పష్టమైన అవగాహన వచ్చింది.

- వై.గోపీనాథం- ఇంటర్ విద్యార్థి

ఆసక్తి, అభిరుచి ఉంటేనే మంచి భవిష్యత్తు

వ్యక్తిత్వ వికాసనిపుణుడు విష్ణుమూర్తి



మాట్లాడుతున్న జడ్పీటీసీ సభ్యులు రమేష్

కవిటి, న్యూస్‌టుడే: ఆసక్తి, అభిరుచుల పైనే భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు ఆచార్య డి.విష్ణుమూర్తి అన్నారు. ఎలాంటి ప్రతికూల పరిస్థితుల్లోనైనా మెండైన ఆత్మవిశ్వాసంతో పోరాడినప్పుడే జీవితంలో ఉత్తమ ఫలితాలు సాధించగలరన్నారు. కవిటి ఉషోదయ యువజనసంఘం ఆవిర్భవించి 30 ఏళ్లు పూర్తైన సందర్భంగా ఆదివారం కెరీర్ టాక్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కవిటి, కంచిలి, ఇచ్ఛాపురం, సోంపేట, మందస, పలాస మండలాలకు చెందిన విద్యార్థులు ఇందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని జడ్పీటీసీ సభ్యులు బి.రమేష్ ప్రారంభించారు. ఉషోదయసంఘం అధ్యక్షుడు టి.జయరామ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆచార్య విష్ణుమూర్తి మాట్లాడుతూ స్వదేశీ పరిజ్ఞానానికి సాంకేతికత తోడైతే భారతదేశానికి అంతర్జాతీయ సమాజంలో ఎదురే ఉండదన్నారు. విద్యార్థి ముందుగా తాను ఎంచుకోబోయే రంగంపై స్పష్టమైన అవగాహన కలిగివుండాలన్నారు. సాంకేతిక విద్యా మానసిక నిపుణులు ఎల్.శ్రీనివాసరావు, వై.హరికుమార్ విద్యార్థులకు విభిన్న రంగాల్లో గల అవకాశాలను వివరించారు. సర్పంచి పి.శేఖర్, కార్యక్రమం స్పాన్సర్ పి.వి.రమణ, ఉషోదయ కార్యదర్శి దిలీప్‌రౌళో, మాజీ సర్పంచి ఎ.మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

పార్టీని బలోపేతం చేయాలి

రాజపురం, బి.జి.పుట్టుగ(కవిటి గ్రామీణం) న్యూస్‌టుడే : తెదేపా బలోపేతానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని పార్టీ పరిశీలకులు బి.చినబాబు, పి.కృష్ణారావు అన్నారు. బి.గొనపపుట్టుగ, రాజపురంలో ఆదివారం తెదేపా గ్రామసమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. తెదేపా నాయకులు సీతారాం, ముకుందరావుపట్నాయక్, పి.రామారావు, బి.హేమాచలం, ఎ.జగ్గారావు, ఎం.ఆదినారాయణ, జానకిరావు, జి.లక్ష్మణరావులు సంక్షేమపథకాల అమలు, గ్రామస్థాయిలో పార్టీ ఆధ్వర్యంలో చేపట్టే చర్యలపైనా సమీక్షించారు.



రాజపురంలో తెదేపా సమావేశం

చింతామణి అమ్మవారికి విశేష పూజలు



పూజలు అందుకుంటున్న అమ్మవారు

కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే : ఉత్కళాంధ్రుల ఆరాధ్య దైవం కవిటి చింతామణి అమ్మవారికి ఆదివారం భక్తులు విశేష పూజలు చేపట్టారు. వేకువజామున అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేశారు. పరిసర మండలాలతో పాటు ఒడిశాకు చెందిన భక్తులు దీనికి పెద్ద సంఖ్యలో హాజరై హోమాలు, ప్రత్యేకార్చనలు విశేషపూజలు చేపట్టి మొక్కులు తీర్చుకున్నారు. సాయంత్రం భజనలు చేశారు.

శ్రమదానంతో స్వచ్ఛ పాఠశాల



పాఠశాల ఆవరణలో పేరుకుపోయిన పిచ్చిమొక్కలు తొలగిస్తున్న యువత

పాలవలస (సోంపేట), న్యూస్‌టుడే: పాలవలస ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో ఆదివారం స్థానిక యువత శ్రమదానం చేసి పరిసరాలను శుభ్రపరిచారు. పాఠశాలల పరిధిలో పిచ్చిమొక్కలు పెరగడం, అపరిశుభ్రత నెలకొనడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఆదివారం పాఠశాలలకు సెలవు కావడంతో గ్రామంలోని ప్రతినిధులు, యువజన సంఘం సభ్యులు శ్రమదానం చేసి పరిసరాలను మెరుగుపరిచి స్వచ్ఛ పాఠశాల కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రమదానం కార్యక్రమాన్ని స్థానిక ప్రముఖులు కె.శ్రీను, ఎన్.భాస్కరరావు, ఎం.శంకరరావు, పిల్లి చంద్రశేఖర్, నరేంద్రపతి, వెంకటేష్ తదితరులు పర్యవేక్షించారు.

చిన్నారుల స్వచ్ఛభారత్

బెజ్జిపుట్టుగ (కవిటిగ్రామీణం) న్యూస్‌టుడే : మండలంలోని పెద్దకర్రివానిపాలెంలో సత్యసాయి భజనమండలి చిన్నారులు ఆదివారం స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. చిన్నారులు తమ సేవా కార్యక్రమాలలో భాగంగా శ్రమదానంతో గ్రామ పరిసరాలు పరిశుభ్రత చేశారు. ప్రధాన, అనుసంధాన రోడ్లకు ఇరువైపులా కలుపుమొక్కలు తొలగించారు. వీధులను చీపుళ్లతో ఊడ్చి శుభ్రం చేశారు. కొళాయిలు, నీటి పథకాల వద్ద మురుగును తొలగించి నిర్మూలించారు.

ప్రణాళికాబద్ధమైన విద్యతోనే ఎదుగుదల సాధ్యం


సోంపేట, న్యూస్‌టుడే: విద్యార్థుల జీవితంలో కళాశాల స్థాయి ఎంతో విలువైనదని, ప్రణాళికాబద్ధమైన విద్యతోనే గొప్పగా ఎదుగుదల సాధించవచ్చని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఆదివారం సోంపేటలో కృష్ణసాయి జూనియర్ కళాశాలలో నిర్వహించిన నూతన విద్యార్థుల ఆహ్వాన వేడుకల్లో విద్యాసంస్థల కరస్పాండెంట్ తమ్మినాన రామారావు, అధ్యక్షురాలు డాక్టర్ శాంతిశ్రీ, డీన్ ప్రకాశరావు, ప్రిన్సిపల్స్ జయశంకర్, శ్రీకాంత్, జయప్రకాష్‌లు మాట్లాడుతూ ఉన్నతంగా ఎదుగుదల సాధించేందుకు విద్యార్థులు చేపట్టాల్సిన చర్యలను వివరించారు. వార్షిక పరీక్షల్లో ప్రథమ, ద్వితీయ స్థానాలను సాధించే విద్యార్థులకు తమ్మినాన ఢిల్లీ మాస్టారు జ్ఞాపకార్థం రూ.5వేలు, రూ.3వేలు నగదు బహుమతి అందజేస్తామని కరస్పాండెంట్ రామారావు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు జానపద, సినీ, లలిత, సంగీత నృత్యాలతో అలరించారు. వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.



నృత్యాలతో ఆకట్టుకుంటున్న విద్యార్థులు

సాయం సద్వినియోగం చేసుకోవాలి

కపాసుకుద్ది (కవిటి) న్యూస్‌టుడే: ప్రభుత్వ సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఇచ్ఛాపురం ఎమ్మెల్యే డాక్టర్ బి.అశోక్ అన్నారు. సి.హెచ్.కపాసుకుద్దికి చెందిన ఆర్.పాపయ్య విద్యుదాఘాతంతో ఆరు నెలల క్రితం మృతి చెందగా అతని భార్య రేణుకమ్మకు రూ.2 లక్షలు ఆర్థికసాయాన్ని ఎమ్మెల్యే అశోక్ ఆదివారం సాయంత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు బి.రమేష్, ఎ.ఎం.సి.ఉపాధ్యక్షులు ఎస్.వి.రమణ సర్పంచ్ బి.జగ్గారావు, ఎంపీటీసీ సభ్యుడు బి.రామకృష్ణ పాల్గొన్నారు.



ఆర్థికసాయం అందజేస్తున్న ఎమ్మెల్యే అశోక్

గ్యాస్ సమాచారం

న్యూస్‌టుడే, సోంపేట: సోంపేట శ్రీసాయి గ్యాస్ ఏజెన్సీ ద్వారా కవిటి, కంచిలి, సోంపేట, మందస మండలాల పరిధిలో గ్యాస్ సిలిండర్లు సరఫరా చేయడం జరుగుతుంది. ఆరు వాహనాల ద్వారా నిర్దేశిత సమయానికి అన్ని ప్రాంతాలకు ఏకకాలంలో గ్యాస్ సిలిండర్లు సరఫరా చేస్తున్నట్లు డీలర్ కొంచాడ శంకరరావు తెలిపారు. ఆగస్టు 11న నమోదుచేసుకున్న గ్రామీణవినియోగదారులకు, ఆగస్టు 12న నమోదుచేసుకున్న పట్టణ వినియోగదారులకు ఆగస్టు 14న గ్యాస్ సరఫరా చేయనున్నట్లు ఆయన వివరించారు.

కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: కవిటి చింతామణి భారత్ గ్యాస్ ఏజెన్సీలో గ్యాస్ కోసం ఆది, సోమవారాలలో నమోదు చేసుకున్న వారికి సోమవారం గ్యాస్ సరఫరా చేయనున్నట్లు ఏజెన్సీ ప్రతినిధి ఎం.శివప్రసాదరావు తెలిపారు.

ఇచ్ఛాపురం

నవరత్నాలపై విస్తృత ప్రచారం

కవిటి, న్యూస్‌టుడే: వైఎస్. జగన్మోహనరెడ్డి పిలుపునిచ్చిన నవరత్నాలు కార్యక్రమంపై ప్రజల్లో విస్తృత ప్రచారం చేయాలని వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త రామారావు అన్నారు. కవిటిలో ఆదివారం రాత్రి వైకాపా సమావేశాన్ని నిర్వహించారు. నాయకులు శ్యామ్‌పురియా, పి.ఎం.తిలక్, ఇప్పిలి కృష్ణారావు, బి.మృత్యుంజయ, కె.ప్రకాష్, ఎస్.ఎన్.పాడి, తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత లక్ష్యాలతోనే గొప్ప విజయాలు సాధ్యం



కార్గిల్ వీరుడు జయకృష్ణను సన్మానిస్తున్న ప్రముఖులు

సోంపేట, న్యూస్‌టుడే: ఉన్నత లక్ష్యాలతోనే గొప్ప విజయాలు సాధ్యమని, చిన్నచిన్న మొక్కలు వృక్షాలుగా మారాలంటే భరోసా అవసరమని, పేదల విద్యాభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్న సోంపేట వుయ్‌ఫర్‌యూ సేవలు ప్రశంసనీయమని సివిల్స్ మూడో ర్యాంకరు ఆర్.గోపాలకృష్ణ పేర్కొన్నారు. ఆదివారం వుయ్‌ఫర్‌యూ స్వచ్ఛంద సంస్థ 9వ వార్షికోత్సవం ముప్పన ఈశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన గోపాలకృష్ణ మాట్లాడుతూ సరిహద్దు రక్షణలో నిరంతరం శ్రమించే జవాన్ కన్నా, ఎవరూ గొప్పవారు కాదన్నారు. తన విజయం వెనుక ఆర్థిక పరిస్థితులు, తల్లిదండ్రుల కృషి, ప్రభుత్వ పాఠశాలల సహకారం, పేదరికపు నేపథ్యం ఉందని, పది మంది కోసం బతకాలనే ఉద్దేశంతోనే దేశంలో అత్యున్నత సర్వీసు కావాలని కోరుకున్నానన్నారు. సిపాయిల త్యాగాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలని, కార్గిల్ పోరులో చేయి కోల్పోయిన జయకృష్ణ స్ఫూర్తిదాయకం కావాలన్నారు.

ప్రతిభావంతులకు పురస్కారాలు

విద్యతో పాటు పలు రంగాల్లో ప్రతిభావంతంగా రాణించినవారికి వుయ్‌ఫర్‌యూ ఆధ్వర్యంలో పురస్కారాలు, సన్మానాలు జరిగాయి. కార్గిల్ యుద్ధంలో పాల్గొని చేతిని కోల్పోయిన జయరాజ్‌కు సివిల్స్ విజేత, ప్రముఖుల చేతులమీదుగా ఘనసన్మానం జరిగింది. పదోతరగతిలో పది పాయింట్లు సాధించిన ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులు తోట శిరీష, వి.నందిని, కె.సాయిసింధు, సి.హెచ్.జ్యోత్స్న, పి.ప్రవీణ్‌కుమార్, పి.దీప్తి, ఆర్.నవీన్, ఎస్.తరుణ్‌లకు ప్రోత్సాహక బహుమతులు, ప్రసంశాపత్రాలు ప్రముఖుల చేతుల మీదుగా అందజేశారు. ముప్పన దండాశి మాస్టారు నిస్వార్థ సేవా పతకాన్ని కార్గిల్ వీరుడు బుద్దాన జయకృష్ణకు అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా సివిల్స్ విజేత గోపాలకృష్ణను వుయ్‌ఫర్‌యూ ఆధ్వర్యంలో ఘన సన్మానం జరిగింది.

గుణాత్మక విద్యతోనే విషయపరిజ్ఞానం పెంపు

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: గుణాత్మక విద్యతో పుస్తక సంబంధమైన అంశాలతో పాటు, భవిష్యత్తులో ఉపకరించేలా విశ్లేషణాత్మక అంశాలు అలవడతాయని జాగృతి స్వచ్ఛందసేవాసంస్థ అధ్యక్షులు రాంబుడ్డి గణపతి పేర్కొన్నారు. ఆదివారం జ్ఞానభారతి జూనియర్ కళాశాలలో స్వాగతోత్సవ కార్యక్రమం సంస్థ కార్యదర్శి జోహర్‌ఖాన్ అధ్యక్షతన వేడుకగా జరిగాయి. ఈసందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న వ్యక్తిత్వ వికాసనిపుణులు గణపతి మాట్లాడుతూ, ఇంటర్మీడియట్ విద్య భవితకు కీలకమన్నారు. బట్టీపట్టే విధానం నుంచి విశ్లేషణాత్మక విద్యవైపు అడుగుపెట్టారని గుర్తుచేశారు.



గణపతిని సత్కరిస్తున్న జోహర్‌ఖాన్

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్య సమాజం



స్వచ్ఛభారత్‌కు మేము సైతం అంటూ మహిళలు, యువత

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: ఇంటితో పాటు పరిసరాలు, వీధి పరిశుభ్రంగా ఉన్నపుడే అందరికీ ఆరోగ్యం సాధ్యమౌతుందని, ఈ దిశగా స్వచ్ఛభారత్ సాధన చేస్తున్నామని ఇచ్ఛాపురం పురపాలక సంఘం పరిధి కస్పా వీధి పూజాకమిటీ ప్రతినిధులు పేర్కొన్నారు. వివిధ మతాలు, కులాల వారు సమైక్యంగా నివశించే ఈప్రాంతంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు సామాజిక కార్యక్రమాలను కూడా నిర్వహిస్తుంటారు. అందులోభాగంగా ప్రతీ ఇంటా తడి, పొడిచెత్తల కోసం వేర్వేరు బుట్టలను నిర్వహించుకొనేలా చేశారు. తొలుత నిరుపేదలుగా గుర్తించిన 80 మందికి వీటిని అందించారు. ఆదివారం ఇంటింటికీ వీటిని అందించి, రోడ్డున చెత్తవేయవద్దని, మురుగుకాలువను మురుగుదొడ్డిగా మార్చొద్దని చైతన్యపరిచారు. పాతటైర్లు, వాడిపడేసిన కొబ్బరిబొండాల్లో వర్షం నీరు నిల్వవుంటే దోమలు వృద్ధి చెందుతాయని, ఆ పరిస్థితి రాకుండా, వ్యాధులు లేని ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు సహకరించాలని పూజా కమిటీ ప్రతినిధులు ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ చైతన్యం అన్నివార్డులలోనూ వస్తే, పురపాలకసంఘం స్వచ్ఛ పట్టణంగా అలరారుతుంది.

అందరికీ అవకాశాలు కల్పించండి



సంస్థను ప్రారంభిస్తున్న ఎంపీపీ, పురాధ్యక్షురాలు

గాంధీపార్కు (ఇచ్ఛాపురం), న్యూస్‌టుడే: బాధ్యతతో కూడిన సేవాకార్యక్రమంగా నిరుద్యోగులకు మంచి అవకాశాలను కల్పించి, సంస్థను ప్రగతిపథంలో నడపాలని ఇచ్ఛాపురం మండలపరిషత్ అధ్యక్షులు దక్కత డిల్లీరావు, పురపాలకసంఘ అధ్యక్షురాలు పిలక రాజలక్ష్మి పిలుపునిచ్చారు. ఆదివారం గాంధీపార్కు సమీపంలో పురపాలకసంఘ వాణిజ్య సముదాయంలో ఏర్పాటుచేసిన ఎలైట్ సెక్యూరిటీ ఫోర్స్ లిమిటెడ్ సంస్థ శాఖ కార్యాలయాన్ని వారు సంయుక్తంగా ప్రారంభించారు. పదోతరగతి చదివిన వారికి కూడా ఉద్యోగావకాశం కల్పించడం ముదావహమన్నారు. 19 నుంచి 35 ఏళ్లలోపు నిరుద్యోగుల నుంచి దరఖాస్తులు స్వీకరించి, ఇక్కడే శారీరక సామర్థ్య నిర్ధరణ జరిపి, హైదరాబాద్‌లోని ప్రధాన కార్యాలయానికి పంపిస్తామని సంస్థ ప్రతినిధులు కృష్ణారావు పాత్రో, శ్రీనివాసరావు వివరించారు. కౌన్సిలర్ శ్రీనివాససాహు, స్థానికులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి తులసీదాస్ సేవలు అభినందనీయం

ఎమ్మెల్యే డా.అశోక్



సంతోష్‌మెహ్రోను అభినందిస్తున్న ఎమ్మెల్యే డా.అశోక్

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: నిరుపేద విద్యార్థులకు అండగా ఉంటూ, తన ఉదార స్వభావంతో వారికి మంచి విద్యను అందిస్తూ, సంస్థను అభివృద్ధి పథంలో నడిపిస్తున్న తులసీదాస్ అభినందనీయులని ఇచ్ఛాపురం ఎమ్మెల్యే డా.బెందాళం అశోక్ అన్నారు. ఆదివారం స్థానిక స్వర్ణభారతి విద్యాసంస్థ ప్రాంగణంలో డిగ్రీ విద్యార్థుల స్వాగతోత్సవ వేడుకలను సంస్థ అధ్యక్షులు చాట్ల తులసీదాసు అధ్యక్షతన నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే డా.అశోక్ విద్యార్థులను ఉత్సాహపరిచేలా ప్రసంగించారు. మంచి లక్ష్యాలను నిర్ధేశించుకొని వాటిని సాధించేలా కృషి చేయాలన్నారు. ఈ కళాశాలలో చదివి, తృతీయసంవత్సర పరీక్షలలో 9.3 పాయింట్లతో విజయం సాధించడమే కాకుండా నేవీ ఉద్యోగాన్ని సాధించిన సంతోష్‌మెహ్రోను ఎమ్మెల్యే జ్ఞాపికతో సత్కరించారు. నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన సంతోష్ పరిస్థితి గమనించిన తులసీదాస్ మంచి ప్రోత్సాహం అందించడంతో ఉద్యోగ సాధనలోనే మేటిగా నిలిచాడని ఎమ్మెల్యే కొనియాడారు. అనంతరం ఎమ్మెల్యే డా.అశోక్, ఎంపీపీ దక్కత డిల్లీరావు, ఇతర అతిథులను తులసీదాస్ ఘనంగా సత్కరించారు. వ్యవసాయ మార్కెట్‌కమిటీ అధ్యక్షులు సాడి సహదేవురెడ్డి, సూపర్‌బజార్ అధ్యక్షులు కె.శంకరరెడ్డి, ఆసుపత్రి కమిటీ అధ్యక్షులు గుజ్జు జగన్నాథరెడ్డి(జగ్గు), పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యదర్శి నందిక జాని, కౌన్సిలర్ శ్రీనివాససాహు, మాజీ కౌన్సిలర్ నీలాపు డిల్లీ పాల్గొన్నారు. విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలతో అందరినీ అలరించారు.

క్రమశిక్షణతో కూడిన విద్యను అలవర్చుకోవాలి

కంచిలి, న్యూస్‌టుడే : విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే క్రమశిక్షణతో కూడిన విద్యను అలవర్చుకోవాలని స్థానిక కృష్ణసాయి విద్యాసంస్థల డీన్ బమ్మిడి ప్రకాశరావు తెలియజేశారు. ఆదివారం ప్రిన్సిపల్ జల్లు జయప్రకాశ్ ఆధ్వర్యంలో విద్యార్థులు కళాశాల ఆవరణలో కొత్తగా చేరిన విద్యార్థులకు స్వాగత దినోత్సవ వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు ఆటపాటలు, నృత్య ప్రదర్శనలతో అలరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ శాంతిశ్రీ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడే తత్వం అలవర్చుకోవాలన్నారు. అనంతరం మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



ప్రొక్లెయినరుతో తొలగిస్తున్న చెరువులు

తీర నియంత్రణ రేఖ దాటేశారు!!



తొలగిస్తున్న షెడ్డులు

రణస్థలం, న్యూస్‌టుడే: రణస్థలం మండలంలోని దోనిపేట తీరం ప్రాంతాన్ని టెక్కలి ఆర్డీవో ఎం.వెంకటేశ్వర రావు పరిశీలించారు. ఇక్కడ నిబంధనలు అతిక్రమించి తవ్విన రొయ్యల చెరువులను తహసీల్దారు కె.శ్రీరాములుతో కలసి పరిశీలించారు. రొయ్యల చెరువుల తవ్వకంలో అడుగడుగునా నిబంధనలు అతిక్రమించినట్లు గుర్తించారు. 'ఈనాడు'లో శనివారం 'కన్నేసి...కడలి తీరాన్ని కబళించేసి'; 'మానవతి'మింగ'లాలొచ్చాయి శీర్షికన ప్రచురితమైన కథనాలకు సంయుక్త కలెక్టరు కేవీఎన్ చక్రధరబాబు స్పందించారు. ఆయన ఆదేశాల మేరకు మరోసారి ఆదివారం కూడా అధికారులు సమగ్ర పరిశీలన చేశారు. తీర నియంత్రణ రేఖ పరిధిలోనే కాకుండా అటవీ, డి.పట్టా భూముల్లో తవ్విన చెరువులకు కూడా అనుతులు లేవని గుర్తించారు. దోనిపేట తీరంలో 55 రొయ్యల చెరవులు 60 ఎకరాల్లో ఉన్నట్లు నిర్ధరించారు. 11 చెరువులు తీర నియంత్రణ రేఖ పరిధిలో ఉన్నాయని, మిగతావన్నీ అనుమతులు లేకుండా ఉన్నాయని పరిశీలనలో తేలింది. తీర నియంత్రణరేఖ పరిధిలో ఉన్నవి తక్షణమే తొలగించాలని ఆదేశించారు. రొయ్య పిల్లలు ఉన్న చెరువులకు కొంత సమయమిచ్చి వాటిని కూడా తొలగిస్తామన్నారు. నిబంధనలు అతిక్రమించి ఎక్కడ చెరువులు తవ్వినా తొలగించి చర్యలు తీసుకుంటామన్నారు. చెరువుల వద్ద ఉన్న షెడ్డులను తొలగించారు. ఆదివారం మరికొన్ని చెరువుల గట్లు తొలగించారు. పర్యావరణానికి హాని కలిగించే కార్యకలాపాలకు పాల్పడొద్దని హెచ్చరించారు. అధికారులతో పాటు ఆర్ఐలు మూర్తి, శర్మ, వీఆర్వోలు పాల్గొన్నారు.

మనసులో... కనిపించని సం'గ్రామం'!!

(మొదటిపేజీ తరువాయి) అని ప్రకటించాలి. హిరమండలం మండలాన్నే తీసుకుంటే.. చిన్న కొల్లివలస, గార్లపాడు, పాడలి, తులగాం, దుగ్గుపురం, పెద్ద సంకిలి.. ఆరు పంచాయతీలు. హిరమండలం గ్రామంలోని కొంత భాగం ప్రాజెక్టులో కలిసిపోతాయి. వంశధార ప్రాజెక్టు జలాశయం నిర్మాణం కోసం భూసేకరణ పూర్తయింది. 2001 జనాభా లెక్కల ప్రకారం ఆయా గ్రామ పంచాయతీల్లో నష్టపరిహారం ఇచ్చేందుకు.. సోషియో ఎకనమిక్ సర్వే చేశారు. పరిహారంలో భాగంగా నిర్వాసితుల కోరిక మేరకు కోరుకున్న చోట పునరావాస కాలనీల్లో పట్టాలు ఇచ్చారు. కాలనీలను నిర్మించారు. నిర్వాసితులగా మారారు. ఆయా గ్రామ పంచాయతీలు.. ప్రాంతాలు వంశధార ప్రాజెక్టుకు చెందాలంటే డీనోటిఫై చేయాలి. ఈ దస్త్రాన్ని జిల్లా పంచాయతీ అధికారి నడిపించాలి. 'గ్రామస్థులు నిర్వాసితులుగా పునరావాస కాలనీలకు తరలిపోతున్న సందర్భంలో ఈ గ్రామ పంచాయతీ అస్థిత్వం కోల్పోతుంది. దీన్ని డీ-నోటిఫై చేసేందుకు మాకు ఎలాంటి అభ్యంతరం లేదు' అని గ్రామ పంచాయతీల చేత తీర్మానం చేయించి.. దానిని మండల పరిషత్తు ద్వారా జిల్లా పంచాయతీ శాఖ నుంచి కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి పంపించాలి.

చిన్నకొల్లివలసనే తీసుకుంటే..

చిన్నకొల్లివలస గ్రామస్థులకు లక్ష్మీనరుసుపేట(ఎల్ ఎల్ పేట) మండలం పెద్ద కొల్లివలస గ్రామ శివారు మోదుగువలస రెవెన్యూ గ్రామంలో పునరావాసం కల్పించారు. దీంతో ఈ ప్రాంతానికి వచ్చారు. ప్రభుత్వం నుంచి లభించే అన్ని రకాల మౌలిక వసతులు ఇక్కడ కల్పించాలి. ఓటర్లుగా చేర్చాలి. పరిపాలనలో పాలు పంచుకోవడానికి.. వారికి ఓటు హక్కు నుంచి రేషన్‌కార్డు, పట్టాదారుపాసు పుస్తకాలు, ఆరోగ్యశ్రీ కార్డులు.. పింఛను దక్కాలంటే ఈ ప్రకటనే మూలం. డీ-నోటిఫికేషన్ ఎంత ముఖ్యమో.. కొత్తగా వచ్చిన క్రమంలో ప్రకటన (నోటిఫికేషన్) కూడా అంతే ముఖ్యం. ఆ గ్రామస్తులు మా గ్రామంలో చేరేందుకు మాకు అభ్యంతరం లేదు. లేదా వేరే పంచాయతీగా ఏర్పాటు చేసేందుకు కూడా మాకు అభ్యంతరం లేదు అని ఆమోదించాలి. అలాగే ఎల్.ఎన్.పేట మండల పరిషత్తు ఆమోదించాలి. జిల్లా పంచాయతీ అధికారికి పంపించాలి. జిల్లా పంచాయతీ శాఖ చొరవ తీసుకుని.. కలెక్టర్ పరిశీలనకు ఉంచి.. ప్రభుత్వానికి నివేదించాలి. నోటిఫై అయితేనే పంచాయతీగా గుర్తిస్తారు. జిల్లా పంచాయతీ శాఖనే ఈ చర్యలు చేపట్టాలి. ఆ దిశగా చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు.

రాజకీయంగానూ అడ్డంకులు..

కొత్తగా పంచాయతీగా గుర్తిస్తే.. సర్పంచి.. వార్డు సభ్యులు.. ఎంపీటీసీ సభ్యులుగా ఆయా గ్రామాల వారికి అవకాశాలు కలుగుతాయి. తమ పదవులే ముఖ్యమని భావించే కీలక నేతలకు వీటిపై మాత్రం చులకన భావం ఉన్నట్లు ద్వితీయ శ్రేణి నేతలు ఆరోపణలు గుప్పిస్తున్నారు. ఈ దిశగా చర్యలకు ఉపక్రమించకపోవడంలో వైఫల్యాలే వారి ఆరోపణలకు అద్దం పడుతున్నాయి.

కొత్త ప్రాంతాల్లోనూ..

నిర్వాసితులు ఎక్కడికి వెళ్తే అక్కడ....అంటే.. సీతంపేట, కొత్తూరు, హిరమండలం, ఎల్.ఎన్.పేట, ఆమదాలవలస మండలాల్లో కూడా ఈ తీర్మానాలు చేయించాలి. కొన్ని పంచాయతీల్లో డీ-నోటిఫికేషన్, నోటిఫికేషన్ కూడా చేయాల్సిన అవసరం ఉంది. ఈ చర్యలేవీ జిల్లా పంచాయతీ శాఖ తీసుకోలేదు. నిర్దిష్ట అవగాహన లేమి కూడా కొంత కారణంగా భావిస్తున్నారు. ప్రభుత్వం కూడా ముంపుగ్రామాలపై చట్టపరమైన హక్కు కోల్పోవడానికి కూడా ఇదే కారణమన్న వాదనలు వినిపిస్తున్నాయి.

ఎన్నికలు తరువాత

2014 ఎన్నికల తరువాత వంశధార ప్రాజెక్టును పూర్తి చేయాలని చంద్రబాబు పభుత్వం కృతనిశ్చయానికి వచ్చింది. నాటి వివేక్ యాదవ్ సంయుక్త కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టాక కొంత కదిలింది. గ్రామాల్లో సమావేశాలు ఏర్పాటు చేశారు. పంచాయతీరాజ్, రెవెన్యూ, హౌసింగ్, ఆర్‌డబ్ల్యూఎస్, విద్య.. సంబంధితఅన్ని శాఖలతో సమావేశాలు నిర్వహించారు. గ్రామాలను డీ-నోటిఫై చేయలేదు. ఈ విషయం గుర్తించారు. జిల్లా పంచాయతీ శాఖ అధికారులను పిలిపించారు. 2015లో డి.నోటిఫికేషన్ కోసం తీర్మానాలు చేశారు. సర్పంచి, వార్డు సభ్యులుతో పంచాయతీ సమావేశాలు ఏర్పాటు చేసి తీర్మానాలు చేయించారు. ప్రభుత్వం కల్పించిన అన్ని పరిహారాలు చెల్లించి.. పునరావాస కాలనీల్లో అన్ని వసతులు కల్పిస్తే.. వెళ్లిపోడానికి అభ్యంతరం లేదని కొన్ని చోట్ల తీర్మానించారు. మండల పరిషత్తులకు డీ-నోటిఫికేషన్ల కోసం ప్రతిపాదించారు.

గండి పడిందిలా....

2011లో ఎన్నికల వాతావరణం నెలకొనగా అప్పటి నేతలు కొందరు తమ వ్యూహాలు ప్రదర్శించారు. తమకు అనుకూలంగా నిర్ణయాలు సాగేలా చేసుకున్నారు. అయితే 2013లో పంచాయతీ ఎన్నికలు వచ్చాయి. పంచాయతీ అస్థిత్వం ఏమిటనేది తేలలేదు. అప్పటి అధికారులు గ్రామ పంచాయతీల అభిప్రాయాలు సేకరించారు. ఎన్నికలు అయ్యే వరకు అక్కడే ఉంటారా.. వెళ్లిపోతారా..? అని సంశయం వ్యక్తం చేశారు. దానికి ముందు 2011లో ఒక సర్క్యులర్ జారీ చేశారు. గ్రామాలను డీనోటిఫికేషన్ చేయాల్సి ఉంది.. దీనికి మీకు సమ్మతమేనా..? అని అడిగారు. వారిని అక్కడి నుంచి కదలనివ్వకుండా సహకరించారు. ఎన్నికలు అయ్యే వరకు ఇక్కడే ఉంటామని చెప్పించారు. అదే తీర్మానం చేయించేసి.. దానికి అనుకూలంగా దస్త్రాన్ని రూపొందించి నివేదించారు. పరోక్షంగా ఆ ఎన్నికల వరకు అక్కడే ఉండేందుకు సహకరించారు. ఇప్పటికే అదే కొనసాగుతోంది. కాపురాలు ఇక్కడే ఉంటారు. రేషన్ అక్కడికెళ్లి తెచ్చుకుంటారు. పింఛన్లూ అక్కడికెళ్లి తీసుకుంటారు. అక్కడ పాఠశాల్లో కొందరు.. పునరావాస కాలనీల్లో కొత్తగా ఏర్పాటు చేసిన పాఠశాల్లో మరికొందరు చదువుకుంటున్నారు.

కలెక్టర్ చొరవతోనే

ఈ విషయమై రాజకీయాలకు తావు లేకుండా చర్యలు చేపట్టాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్ కె.ధనంజయరెడ్డిపైనే ఉంది. రాజకీయంగా ఉనికి కోల్పోతారన్న భయాలు చూపించి తెరవెనక కొందరు నేతలు రైతులను రెచ్చగొడుతున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి. ఈ గ్రామాల్లో కొత్త గ్రామాల ఎంపికపై న్యాయబద్ధంగా అవసరమైన చర్యలు తీసుకునే దిశగా అధికార యంత్రాంగాన్ని నడిపించాల్సిన బాధ్యత ధనంజయరెడ్డిపైనే ఉంది. ఇప్పటికే పునరావాస కేంద్రాలకు చేరిన వారు ఉపాధి అవకాశాలను కోల్పోయారు. ఏళ్ల తరబడి వారికి ఉపాధి హామీ పథకం కింద పనులు దక్కకుండా అవరోధాలు ఎదురవుతున్నాయి. అలాగే పునరావాస కాలనీల్లో అవసరమైన మౌలిక వసతుల కల్పనపై కూడా శ్రద్ధ వహించాల్సిందిగా బాధిత కుటుంబాలు ముక్త కంఠంతో కలెక్టర్‌ను కోరుకుంటున్నాయి.

డీ-నోటిఫై, నోటిఫై చేసేందుకు చర్యలు

వంశధార ప్రాజెక్టులో మునిగిపోతున్న అన్ని గ్రామాలను డీ-నోటిఫై చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటాం. అలాగే కొత్త గ్రామాల ప్రకటనకు చర్యలు చేపడతాం. కొత్తగా ఏర్పాటు చేసిన పునరావాస కాలనీలను ఆయా గ్రామాల్లో విలీనం చేయాలా.. లేదా కొత్తగా అవే గ్రామాల పేర్లతో గుర్తిస్తూ ప్రకటన చేయాలా అనే అంశాలపై నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.

– కోటేశ్వరరావు, జిల్లా పంచాయతీ అధికారి, శ్రీకాకుళం

కొలిక్కిరాని అవార్డుల జాబితా!

(మొదటిపేజీ తరువాయి) చేరాయి. వీటిని జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. వాటిలో కొన్నింటిని తగ్గించారు. ఆమోదం కోసం కలెక్టర్ కె.ధనంజయరెడ్డికి పంపారు. ఆదివారం ఉదయం నుంచి క్యాంపు కార్యాలయంలోనే జాబితా ఉంది. దీనిని తగ్గించేందుకు కసరత్తు చేస్తున్నారు. 445 దరఖాస్తుల్లో ఇప్పటి వరకు కొంత తగ్గించినప్పటికీ జాబితా ఇంకా పెద్దదిగానే ఉన్నట్లు భావిస్తున్నారు. దీంతో మరిన్ని పేర్లను తొలగించాలని జేసీ-2 రజనీకాంతరావుకు కలెక్టర్ ధనంజయరెడ్డి బాధ్యతలు అప్పగించారు. సోమవారం సాయంత్రానికిగాని జాబితా సిద్ధమయ్యే పరిస్థితి కనిపించడంలేదు.

ఆర్ఎఫ్ఓగా స్వామికి పదోన్నతి



స్వామి

విజయనగరం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: ప్రాంతీయ అగ్నిమాపక శాఖ అధికారి(ఆర్ఎఫ్‌వో)గా జిల్లా అగ్నిమాపక అధికారి ఇ.స్వామికి పదోన్నతి లభించింది. విశాఖపట్నం కేంద్రంగా ఆయన పదోన్నతపై వెళ్లనున్నారు. గత ఏడాది జులై 11న జిల్లా అగ్నిమాపక అధికారిగా బాధ్యతలు చేపట్టిన స్వామి సుమారు 14 నెలల పాటు జిల్లాలో విధులు నిర్వర్తించారు. ఉత్తరాంధ్ర అధికారిగా పదోన్నతిపై వెళ్లడం పట్ల జిల్లా సంబంధిత శాఖ అధికారులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ప్రాణవాయువుపైనా నిర్లక్ష్యమే!!



రిమ్స్‌లో చిన్న పిల్లల వార్డు (పాత చిత్రం)

(మొదటిపేజీ తరువాయి) రోగులను పది పడకల ఐసీయూలో ఉంచి చికిత్స చేస్తున్నారు. ఆక్సిజన్ సిలిండర్లను అద్దె ప్రాతిపదికన తీసుకుని వైద్యం అందిస్తున్నారు. జిల్లాలో కొత్తగా ఏర్పాటవుతున్న కొన్నికార్పొరేట్ ఆసుపత్రుల్లో ఆక్సిజన్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకుంటున్నారు. ప్రతి పడకకు ఆక్సిజన్ అందే విధంగా సెంట్రల్ ఆక్సిజన్ వ్యవస్థ ఏర్పాటు చేసుకుంటున్నా రిమ్స్‌లో ఇంకా పట్టాలెక్కకపోవటం శోచనీయమనే భావన పలువురిలో వ్యక్తం అవుతోంది.

అద్దె చెల్లిస్తూ...

రిమ్స్‌లో రోజుకి 60 నుంచి 70 ఆక్సిజన్ సిలిండర్లు అవసరం. ఈ లెక్కన నెలకు 2100 సిలిండర్లు వాడతారు. ఒక్కోసారి భారీ ప్రమాదాల సంభవిస్తే 2500 సిలిండర్లు కూడా అవసరమవుతుంటయాయి. ప్రస్తుతానికి ఓ ప్రైవేటు ఏజన్సీ ద్వారా రిమ్స్‌కు రప్పిస్తున్నారు. నెలకు దాదాపు రూ. లక్ష వరకూ అద్దె చెల్లిస్తున్నారు. కొన్నేళ్లుగా ఇలాగే రోజులు గడిపేస్తున్నారు.

కీలక విభాగాలకు అత్యవసరం

రిమ్స్‌లో చిన్న పిల్లలు, ప్రసూతి, ఛాతి, అత్యవసర విభాగం ...వీటిలో సెంట్రల్ ఆక్సిజన్ వ్యవస్థ ఉండాలి. కానీ అద్దె ప్రాతిపదికన తీసుకువస్తున్న ఆక్సిజన్ సిలిండర్లే వాడుతున్నారు. ప్రతి సిలిండర్ తూకం వేసి తీసుకువచ్చే బాధ్యత ఏ ఒక్కరికీ లేకపోవడంతో ప్రైవేటు ఏజన్సీ ప్రతినిధి ఇచ్చిందే తీసుకుంటున్నారనే విమర్శలూ ఉన్నాయి.

రూ.40 లక్షలు ఖర్చు చేస్తే...

రిమ్స్‌లో సెంట్రల్ ఆక్సిన్ వ్యవస్థ ఏర్పాటు చేయడానికి రూ.40 లక్షల వ్యయం అవుతుందని వైద్యులు చెబుతున్నారు. ప్రభుత్వం కేటాయించిన రూ.116 కోట్లతో ఆసుపత్రి నూతన భవనాలు రూపుదిద్దుకుంటున్నాయి. రూ.25 కోట్లు వైద్య పరికరాల కొనుగోలుకు వెచ్చించారు. రోగుల ప్రాణాలు నిలపగలిగే ఆక్సిజన్ వ్యవస్థ ఏర్పాటుకు మాత్రం ఎటువంటి చర్యలు చేపట్టకపోవటం గమనార్హం. ఏవైనా ప్రమాదాల్లో చిక్కుకునే వారికి తక్షణం ప్రాణవాయువు అందించాల్సి ఉంటుంది. అలా ప్రాణాలు నిలిపే ప్రాణవాయువు లేకపోవడంతోనే రిమ్స్‌లో ఇంటెన్సివ్ కేర్ యూనిట్లు నెలకొల్పడం లేదని విశ్వసనీయ సమాచారం. ఐసీయూ ఏర్పాటయితే రోగులను నిరంతరం కనిపెట్టుకుని ఉండాలి. వారు కోలుకునేంత వరకూ చాలా బాధ్యతగా వ్యవహరించాలి. ఇవన్నీ ఎందుకనే భావనతోనే ఏర్పాటు చేయటానికి ఎవరూ ముందుకు రావటం లేదనే అపప్రద ఉంది.

ముందుగానే ఏర్పాటు చేస్తే...


రిమ్స్‌లో ఏడు నుంచి 13 బ్లాకుల భవనాల నిర్మాణం శరవేగంగా జరుగుతోంది. వీటిల్లో ప్రతి విభాగంలో కార్పొరేట్ ఆసుపత్రుల మాదిరిగా నిర్మాణం సమయంలోనే సెంట్రల్ ఆక్సిజన్ వ్యవస్థ ఏర్పాటుకు ఆలోచించాలి. వాస్తవానికి రిమ్స్‌లోని చిన్నపిల్లల విభాగం, గైనిక్ ఆర్థో, ఛాతి, ఈఎన్‌టీ, ఆప్తమాలజీ, జనరల్ సర్జరీ తదితర విభాగాల్లో రూ. 40 లక్షలతో సెంట్రల్ ఆక్సిజన్ వ్యవస్థ ఏర్పాటు చేయాలి. నిర్మాణ సమయంలో దీన్ని ఏర్పాటు చేస్తే వ్యయం తగ్గుతుందని లేదంటే అందంగా నిర్మించిన గోడలు పగులగొట్టి ఆక్సిజన్ అందించేందుకు అవసరమైన పైపులైన్లు వేయాల్సి ఉంటుందని పలువురు సూచిస్తున్నారు.

ప్రతిపాదన ఉంది

రిమ్స్‌లో సెంట్రల్ ఆక్సిజన్ వ్యవస్థ ఏర్పాటుకు అవసరమైన ప్రతిపాదన ఉంది. నెలకు 2000 పైచిలుకు ఆక్సిజన్ సిలిండర్లు అవసరం. డైరెక్టర్ డాక్టర్ కృష్ణవేణి ప్రస్తుతం సెలవులో ఉన్నారు. ఆమె వచ్చిన తరువాత రిమ్స్‌లో స్వతంత్రంగా సెంట్రల్ ఆక్సిజన్ వ్యవస్థ ఏర్పాటు చేయాలా, పబ్లిక్, ప్రైవేట్ భాగస్వామ్యంలో ఏర్పాటు చేయాలా అనే అంశంపై ఒక నిర్ణయం తీసుకుంటారు. వాస్తవానికి రిమ్స్‌లో సెంట్రల్ ఆక్సిజన్ వ్యవస్థ ఉండటం అత్యవసరం అని వైద్యులంతా భావిస్తున్నారు.

– డాక్టర్ బీసీహెచ్ అప్పలనాయుడు, ఆర్ఎంఓ రిమ్స్


సంతకవిటి: పనసపేట వద్ద ఉపకాలువకు చేపట్టిన పనులు


సంతకవిటి: చిత్తారపురానికి కాలువ ద్వారా నీరు అందక పోవటంతో పడని నాట్లు

- ప్రాజెక్టు పేరు: నారాయణపురం ఆనకట్ట
- సాగునీరు అందే మండలాలు: 7
- ఆయకట్టు విస్తీర్ణం: 37,400 ఎకరాలు
- కాలువల పొడవు: 110 కి.మీ.


ఎచ్చెర్లలో నారాయణపురం కాలువ మదుము ఇలా..

న్యూస్‌టుడే పరిశీలన

జూన్‌లో నిధులు.. జులైలో పనులు

- అభివృద్ధికి నోచుకోని నారాయణపురం కాలువలు
- నిధులున్నా..అసంపూర్తి పనులు
- శివారు గ్రామలకు అందని సాగునీరు
- వేల మంది రైతుల ఆందోళన
- పట్టించుకోని యంత్రాంగం

జూన్ 8 : కాలువల అభివృద్ధి పనులకు నిధులు విడుదల
విలువ : రూ.6.80 కోట్లు, పనులు : 130
జులై 7 : ఆనకట్ట నుంచి సాగునీరు విడుదల చేశారు.
ఆగస్టు 14 : 40 రోజులైనా శివారు గ్రామాలకు నీరు అందలేదు.

న్యూస్‌టుడే, సంతకవిటి, పొందూరు గ్రామీణం, ఎచ్చెర్ల

నారాయణపురం కుడి కాలువ

నారాయణపురం కుడి ప్రధాన కాలువ పొడవు 50 కి.మీ.. ఈ కాలువ సంతకవిటి, పొందూరు, ఎచ్చెర్ల మండలాల మీదుగా 50 కి.మీ. విస్తరించి ఉంది. ఈ కాలువ, ఉప కాలువల ఆధారంగా 18,600 ఎకరాలకు సాగునీరు అందాలి, సకాలంలో మరమ్మతు పనులు చేపట్టకపోవడంతో ఆయకట్టకు సక్రమంగా సాగునీరు అందడం లేదు.


ముద్దాడ వద్ద కాలువకు నీరు చేరని దృశ్యం

సంతకవిటి మండలంలో 5,500 ఎకరాలకు సాగు నీరు అందాలి, ఇంకా గుజ్జన్నపేట, చిత్తారపురం, హొంజరాం, గార్నాయుడుపేట తదితర గ్రామాల్లో 1,500 ఎకరాలకు అందలేదు. ఈ గ్రామాల్లో వ్యవసాయ పంపుసెట్లు ద్వారా నాట్లు వేస్తున్నారు.

పొందూరు మండలంలో 6,600 ఎకరాలకు సాగునీరు అందాలి. గోకర్నపల్లి, తుంగపేట, దళ్లవలస, కింతలి, కోలిపల్లి, కనిమెట్ట తదితర గ్రామాల్లోని 2,200 ఎకరాల శివారు ఆయకట్టుకు నీరు లేదు.

నిధులు విడుదలైన సమయం జూన్ 8 నుంచి సాగు నీరు విడిచిపెట్టిన తేదీకి మధ్య నెల రోజుల సమయముంది. ఈ మధ్య కాలంలో కాలువ అభివృద్ధి పనులు పూర్తిచేయాల్సి ఉన్నా అధికారులు చేపట్టలేదు. వర్షాల సమయానికి ఎక్కడిపనులు అక్కడ నిలిచిపోయాయి. దీంతో శివారు గ్రామాలకు సాగు నీరు అందే పరిస్థితి కనిపించడం లేదు.

మండలం	మొత్తం పనులు	చేసిన పనులు	మంజూరైన నిధులు
సంతకవిటి	36	25	రూ. 1.56 కోట్లు
పొందూరు	39	లేదు	రూ. 2.52 కోట్లు
ఎచ్చెర్ల	31	16	రూ. 1.55 కోట్లు
బూర్జ	5	02	రూ. 34.80 లక్షలు.
ఆమదాలవలస	11	లేదు	రూ. 34.55 లక్షలు
శ్రీకాకుళం	08	లేదు	రూ. 47.07 లక్షలు
గార	-	-	-

ఎడమ కాలువ

ఎడవ ప్రధాన కాలువ బూర్జ, ఆమదావలస, శ్రీకాకుళం, గార మండలాల్లో 50 కి.మీ. పొడవున ఉంది. ప్రధాన కాలువ, ఉప కాలువలు ద్వారా 18,800 ఎకరాలకు సాగునీరు అందాలి. ఆమదావలస, శ్రీకాకుళం, గార మండలాల్లోని వేల ఎకరాలకు ఇంకా సాగునీరు దరిచేరలేదు.


దళ్లవలస వద్ద కాలువ పరిస్థితి

ఎచ్చెర్ల మండలంలో 9000 వేల ఎకరాలకు నీరందాలి. 3 వేల ఎకరాలకు అందాలి. ఈ కాలువ మండలంలో శివారు కావడంతో ఇప్పటివరకు నీరు అందలేదు. శివారు గ్రామాల రైతులు ముందు ఊహించే వెదలు విధానంలో వరినాట్లు వేసుకున్నారు. అయినా వర్షం కురవక, కాలువ నుంచి నీరందక పంటలు ఎండిపోతున్నాయి. పొన్నాడ, చిన, పెద్ద కొంగరాం, ధర్మవరం, పెద్దరుప్పపేట, కమ్మపేట, భగీరధపురం, ఓలేటి అగ్రహారం తదితర గ్రామాల్లో పంటలు నీరులేక ఎండిపోతున్నాయి.

సాగునీరు అందిస్తాం

వర్షాలు కురవక పోవడం వల్ల శివారు ఆయకట్టుకు సాగునీరు అందడం కష్టంగా ఉంది. శివారు ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు ఉదయం నుంచి సాయంత్రం వరకూ కాలువపై తిరుగుతూ కాలువలో వస్తున్న నీటికి రైతులు అడ్డుపెట్టకుండా చూస్తున్నాం. రాత్రి వేళల్లో కొందరు రైతులు కాలువలకు అడ్డుకట్ట వేస్తున్నారు. మంజూరు చేసిన పనులను ప్రాధాన్యత క్రమంలో చేపట్టాం. మిగిలిన పనులు తరువాత చేపడతాం.

–రామశివ, రమణారావు,
ఏఈలు, నారాయణపురం ఆనకట్ట

నైపుణ్యాలతో కూడిన బోధన చేయండి


అధ్యాపకుల గుర్తింపు ప్రక్రియ నిర్వహిస్తున్న వీసీ నాగేశ్వరరావు

అంబేడ్కర్ విశ్వవిద్యాలయం (ఎచ్చెర్ల), న్యూస్‌టుడే: అధ్యాపకులు విద్యార్థులకు నైపుణ్యాలతో కూడిన బోధన అందించాలని అంబేడ్కర్ విశ్వవిద్యాలయం ఇన్‌ఛార్జి వీసీ నాగేశ్వరరావు అన్నారు. జిల్లాలోని ఉపాధ్యాయ విద్య బోధిస్తున్న బీఈడీ కళాశాలల అధ్యాపకులకు ఆదివారం వర్సిటీలో రాటిఫికేషన్ ప్రక్రియ నిర్వహించారు. జిల్లాలో 17 కళాశాలలు ఉండగా వీటిలో తొలిరోజు 10 కళాశాలలకు సంబంధించిన అధ్యాపకులకు ఈ ప్రక్రియ చేపట్టారు. మిగిలిన కళాశాలలకు ఈ నెల 18వ తేదీన నిర్వహిస్తామని, మిత్ర బీఈడీ కళాశాల ప్రవేశాల నుంచి తప్పుకుందని ప్రధానాచార్యుడు పెద్దకోట చిరంజీవి తెలిపారు. బీఈడీ కళాశాలల్లో ఈ విద్యాసంవత్సరం చేరిన అధ్యాపకులకు మాత్రమే ఈ రాటిఫికేషన్‌ను అధికారులు నిర్వహించారు. ఇన్‌ఛార్జి వీసీ గొల్లపల్లి నాగేశ్వరరావు అభ్యర్థుల అర్హత వివరాలు తెలుసుకొని సంబంధిత సబ్జెక్ట్‌లలో బోధనా వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఎటువంటి నైపుణ్యాలు పెంపొందించుకోవాలనేది అభ్యర్థులకు తెలియజేశారు. పీహెచ్‌డీ, నెట్, స్లెట్ అర్హత లేని అధ్యాపకులు తప్పనిసరిగా వచ్చే ఏడాది వీటిని సాధించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ గుంట తులసీరావు, ఆంధ్రవిశ్వవిద్యాలయం ఐఏఎస్‌ఈ విభాగం ఆచార్య శివప్రసాద్, గాయత్రి బీఈడీ కళాశాల ప్రధానాచార్యులు రంగారావు పాల్గొన్నారు.

మూడో నేత్రం.. మీ ఇల్లు భద్రం!



● అందుబాటులోకి ఎల్‌హెచ్‌ఎంఎస్ యాప్ ● తాళాలు వేసిన ఇళ్లకు సీసీ కెమెరాలు

పండగలు, వేసవి సెలవులు, పెళ్లిళ్లు, వ్యక్తిగత పనులతో దూరప్రాంతాలకు వెళ్లే ప్రజలు ఇకపై నిశ్చింతగా వెళ్లి రావచ్చు. ఎన్ని రోజులైనా ఆ ప్రాంతంలో ఉండవచ్చు. కుటుంబమంతా కలిసి ఇంటికి తాళాలు వేసి వెళ్లిన సరే పర్వాలేదు. దొంగలు వచ్చేస్తారు....ఇంటిని కొల్లగొట్టేస్తారనే భయం లేకుండా జిల్లా పోలీసుశాఖ మూడో నేత్రాన్ని మీ ఇంటి వద్దనే ఏర్పాటు చేయనుంది. ఉచితంగా సేవలందించేందుకు ముందుకొచ్చింది. మీ ఆస్తులను కాపాడేందుకు నడుం బిగించింది. పైసా ఖర్చు లేకుండా ఇంటి వద్దనే కూర్చోని లాక్‌డ్ హౌస్ మోనటరింగ్ సిస్టం యాండ్రాయిడ్ ఫోన్‌లో (ఎల్‌హెచ్‌ఎంఎస్) యాప్ ద్వారా పోలీసులకు సమాచారం చేరవేయవచ్చు. మీ ఇంటికి భద్రతను ఏర్పాటు చేసుకోవచ్చు. అయితే మీరు చేయాల్సిందంతా ఒక్కటే యాండ్రాయిడ్ ఫోన్‌లో యాప్‌ను డౌన్‌లోడు చేయడం, ఊరికెళ్తున్నప్పుడు యాప్ ద్వారా పోలీసులకు సమాచారం ఇవ్వడం. ఈ రెండు పనులు చేస్తే చాలు మీ ఇల్లు భద్రం. **- న్యూస్‌టుడే, అరసవల్లి**

ఇలా చేయాలి: యాండ్రాయిడ్ ఫోన్‌లో గూగుల్ ప్లేస్టోర్‌కు వెళ్లి ఎల్‌హెచ్‌ఎంఎస్ ఆప్లికేషన్‌ను డౌన్‌లోడు చేసుకోవాలి. ఇన్‌స్టాల్ అయ్యాక అందులో మీ పేరు, వివరాలు పొందుపర్చి మీ ఇంటి వద్ద నుంచే లాగిన్ కావాలి. అప్పుడు వన్‌టైం పాసువర్డ్ వస్తుంది. ఆ నెంబర్‌ను పొందుపరిస్తే యూనిక్ ఐడీ వస్తుంది. అప్పుడు మీరు లాక్‌డ్ హౌస్ మోనటరింగ్ సిస్టంలోకి నమోదవుతారు.





జిల్లాకు వచ్చిన పరికరాలు

దూరప్రాంతాలకు వెళ్లేటప్పుడు లాక్‌డ్ హౌస్ మోనటరింగ్ సిస్టం వినియోగించుకోవచ్చు. ఎల్‌హెచ్‌ఎంఎస్‌లోకి వెళ్లి రిక్వస్టు పోలీసు వాచ్‌ను ఎంపిక చేసుకోవాలి. ఏ రోజు, ఏ తేదీ, ఏ సమయంలో ఊరు వెళ్తారు...తిరిగి ఎప్పుడొస్తారు, ఎన్ని రోజులు ఊర్లో ఉండరు అనే వివరాలను పూరించి క్లిక్ చేయాలి. జిల్లా పోలీసు కార్యాలయంలోని కమాండ్‌కంట్రోల్ గదికి సందేశం వెళ్తుంది. ఇంటర్నెట్ ప్రోటోకాలు బేస్డ్‌తో కూడిన వైఫై కెమెరాలను సంబంధిత పోలీసులు తీసుకొచ్చి ఇంటికి అమర్చుతారు. రిక్వస్టు పోలీసు వాచ్‌లో పేర్కొన్న నిర్దేశిత సమయాల్లో ఆ ఇంట్లో ఎటువంటి కదలికలున్నా వెంటనే వైఫై కెమెరా ద్వారా కమాండ్‌కంట్రోల్‌లో సైరన్ మోగుతుంది. ఇది గమనించిన పోలీసులు వెంటనే సంబంధిత పోలీసుస్టేషన్‌కు, రక్షక్ వాహనాలకు, బ్లూకోట్స్ వాహనాలకు సమాచారం అందిస్తారు.

మొదటి విడతగా: శ్రీకాకుళం నగరంతో పాటు, కాశీబుగ్గ నగరంలో ఈ వ్యవస్థను ఏర్పాటు చేయనున్నారు. మరో రెండు రోజుల్లో ప్రారంభించనున్నారు. మీరు తాళం వేసుకొని వెళ్తున్నామంటూ సందేశం పంపిన వెంటనే ఒక కానిస్టేబుల్ మీ ఇంటికి వచ్చి విషయాలను కనుగొంటారు. సీసీ కెమెరా, మోడెంలు బిగించి వెళ్తారు. అనుమానితులు చొరబడితే ఫోటోలు తీయడం, వీడియో రికార్డింగ్ చేయడం లాంటివి సీసీ కెమెరాలు చేసి పోలీసు కంట్రోల్‌రూంకు అనుసంధానం చేయడం ఈ యాప్ ప్రత్యేకత.

జిల్లాకు చేరిన పరికరాలు: జిల్లాకు ఇప్పటికే 50 సీసీ కెమెరాలతో పాటు యూపీఎస్, డేటాకార్డులు వచ్చాయి. వీటిని ఐటీ కోర్ సిబ్బంది ఇన్‌స్టాల్ చేస్తున్నారు. మెదటిగా ఈ విధానాన్ని అనంతపురంలో ప్రారంభించారు. అనంతరం ప్రకాశం, చిత్తూరు జిల్లాల్లో అమలు చేశారు. మరో రెండు రోజుల్లో శ్రీకాకుళం, కాశీబుగ్గల్లో అమల్లోకి తీసుకురానున్నారు. సమారు 10 మీటర్ల వరకు కెమెరా దృశ్యాలను చిత్రీకరించడం దీని ప్రత్యేకత.



దొంగతనాలు అరికట్టేందుకే: జిల్లాలో దొంగతనాలు అరికట్టేందుకే లాక్‌డ్ హౌస్ మోనటరింగ్ సిస్టం అమలు చేయనున్నాం. సీసీ కెమెరాలతో నిఘా పెంచనున్నాం. తద్వారా దొంగలను నేరుగా పట్టుకునేందుకు వీలవుతుంది. దీనిపై ప్రజలకు అవగాహన కల్పించాలని సిబ్బందిని ఆదేశించాం. ప్రజలు బయట ప్రాంతాలకు వెళ్లినప్పుడు యాప్ ద్వారా సమాచారం అందించాలి. **- త్రివిక్రమవర్మ, ఎస్పీ, శ్రీకాకుళం**

ఫ్రంట్ డెస్క్

ముఖ్యమంత్రి పట్టణ ఆరోగ్య కేంద్రంలో ఫ్రంట్ డెస్క్ కీలకపాత్ర పోషిస్తోంది. ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగి మొదటిగా ఫ్రంట్ డెస్క్ వద్దకు వెళ్లి తన ఆధార్ కార్డును అక్కడ ఉండే పారామెడిక్ (ఏ.ఎన్.ఎం)కు అందించాలి. వెంటనే ఆమె రోగి వివరాలు, చిరునామా ఆధార్‌కార్డు సంఖ్య నమోదు చేసి టోకెన్ ఇస్తారు. దీనిని తీసుకుని సమీపంలో ఉండే వైటాల్ విభాగానికి వెళ్లాలి. అక్కడ ఉంటే వైద్య సిబ్బంది రోగికి టోకెన్ ఆధారంగా రక్తపోటు, బరువు, ఎత్తు తదితర వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేసి వైద్యుని వద్దకు పంపిస్తారు. అక్కడ మూడు దశల్లో వైద్యం అందిస్తారు. మొదటిది రోగిని పరీక్షించిన వైద్యులు వ్యాధి వివరాలు తెలుసుకుని మందులు రాసిస్తారు. రెండోది రోగి లక్షణాలు, వ్యాధి తీవ్రత ఆధారంగా అవసరమైన వైద్య పరీక్షలు కోసం ల్యాబ్‌కి పంపిస్తారు. మూడోది తీవ్రమైన వ్యాధి లక్షణాలు లేదా దీర్ఘకాలిక రోగమైతే వాటిని గుర్తించి అంతర్జాలంలో వేచి ఉండే వైద్యులకు సిఫార్సు చేస్తారు. ఈ విధంగా వైద్యసేవలందిస్తారు. రోగులు వచ్చిన వెంటనే ఆంతర్జాలంలో ఫొటోతో పాటుగా వివరాల నమోదుతో యునిక్ నెంబరు ఇచ్చి ఐడీ ఏర్పాటు చేస్తారు. భవిష్యత్తులో రాష్ట్రంలో ఏ ఆసుపత్రికి వెళ్లినా ఐడీ నెంబరు చెబితే రోగి వివరాలు అందు బాటులోకొస్తాయి. అక్కడ నుంచే వైద్యసేవలు పొందవచ్చు. ఇక్కడ రోగులకు శీతల భవనాలతోపాటు వేడి, చల్లని, సాధారణ నీరు అందుబాటులో ఉంటోంది. అదేవిధంగా 0-16 ఏళ్ల వయసు లోపువారికి ఉచితంగా టీకాలు వేస్తారు.



ఆదివారంపేట ఫ్రంట్ డెస్క్‌లో రోగి వివరాలు నమోదు చేస్తున్న పారామెడిక్

అన్‌లైన్‌లో టెలీమెడిసిన్

ముఖ్యమంత్రి పట్టణ ఆరోగ్య కేంద్రంలోని వైద్యులు ఆన్‌లైన్‌లో ఉండే వైద్యనిపుణలకు ఇక్కడ రోగి పరిస్థితి వివరించడానికి ముందుగా వారి అనుమతి తీసుకుంటారు. ఆన్‌లైన్‌లో జనరల్ మెడిసిన్, ఎముకల వైద్య నిపుణులు, హృదయ సంబంధ వైద్య నిపుణులు, మూత్రపిండాలకు సంబంధించిన వైద్యనిపుణులు, అందుబాటులో ఉంటారు. ఆరోగ్య కేంద్రానికి వచ్చే వారి ఆరోగ్య లక్షణాల ఆధారంగా సంబంధిత ఆన్‌లైన్ వైద్యునితో రోగిని నేరుగా మాట్లాడించి వారు ఆన్‌లైన్‌లో సూచించే వైద్య పరీక్షలు, మందులు ఇవ్వడం ద్వారా రోగం నయం చేసే విధానం అందుబాటులో ఉంది. టెలీ మెడిసిన్ గదిలో రోగిని ఉంచి హెడ్‌ఫోన్స్ తగిలిస్తారు. ఆరోగ్య కేంద్రం వైద్యుడు హెడ్‌ఫోన్స్‌తో సిద్ధంగా ఉంటారు. టెలీమెడిసిన్ విభాగంలోని బుల్లితెరపై సంబంధిత వైద్యనిపులు ప్రత్యక్షం కాగానే, ఇక్కడ వైద్యుడు రోగి వివరాలు తెలుపుతారు. అదేవిధంగా రోగి ఆరోగ్య పరిస్థితి, గతంలో వాడిన మందులు, వైద్యం తదితర వివరాలు అంతర్జాలం ద్వారా వైద్యనిపుణునికి చేరడంతో ఆయన వాటిని పరిశీలించి రోగితో నేరుగా మాట్లాడి ధైర్యం చెప్పి వ్యాధి నయం కావడానికి మందులిస్తారు. ఈ విధంగా చేయడం ద్వారా రోగిలో మానసిక ధైర్యం పెరగడంతో పాటు ముఖ్యమంత్రి పట్టణ ఆరోగ్య కేద్రాల్లో అందుతున్న వైద్యంపై సంపూర్ణ విశ్వాసం పొందడంతో వ్యాధి త్వరితగతిన నయమవుతోంది.



వైద్య సేవలపై అంతర్జాలం ద్వారా వైద్యునితో మాట్లాడుతూ..

ఆకట్టుకుంటూ.. ఆదుకుంటూ!

● ఆధునిక వైద్య సౌకర్యాలతో ముఖ్యమంత్రి పట్టణ ఆరోగ్య కేంద్రాలు

● రోగులకు అందుబాటులోకి వచ్చిన అధునాతన వైద్య, ఆరోగ్యసేవలు

ప్రభుత్వం అందరికీ ఆరోగ్యం అనే లక్ష్యంతో ముందుకు సాగుతోంది. దీనికనుగుణంగా ఆసుపత్రుల్లో ఆధునిక వైద్యసేవలు సమకూరుస్తోంది. ముఖ్యంగా పట్టణాల్లో ఏర్పాటుచేసిన ముఖ్యమంత్రి పట్టణ ఆరోగ్య కేంద్రాలు కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా తీర్చిదిద్దారు. ఒకప్పుడు అపారిశుద్ధ్యంతో, జవాబు దారీ తనం లేని ఆసుపత్రులకు వెళ్లాలంటే భయపడే రోగులు ప్రస్తుతం పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో వైద్యం చేయించుకోవడానికి ఉత్సాహంగా వెళుతున్నారంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. ఆహ్లాదకర మైన వాతావరణంలో ఎక్కడ కూడా ఆలస్యం లేకుండా చకచక పనిచేసే వైద్య సిబ్బంది ఉండటంతో వీటికి రోజురోజుకి ఆదరణ పెరుగుతోంది. వాస్తవానికి ప్రభుత్వాసుపత్రులకు వెళ్లాలంటే వెనకడుగు వేసేవారు ప్రస్తుతం వీటిని చూసి ఎంత బాగా నిర్మించారో అనేంతగా తీర్చి దిద్దడంతో ఆశించిన లక్ష్యం వైపు అడుగులు పడుతున్నాయి.

న్యూస్‌టుడే, గుజరాతీపేట(శ్రీకాకుళం), పలాస

జిల్లాలోని నగరపాలక, పురపాలక సంఘాల్లోని ప్రజలకు ఆధునిక వైద్యసేవలందించాలన్న లక్ష్యంతో జిల్లాలో గతంలో ఎనిమిదిగా ఉన్న పట్టణ ఆరోగ్య కేంద్రాలు నేడు అయిదుగా మార్పు చేశారు. శ్రీకాకుళం నగరంలోని గుజరాతీపేట, బర్మాకాలనీ, దమ్మలవీది, ఆదివారంపేట నాలుగు కేంద్రాలతో పాటు పలాస పట్టణంలో ఒకటి ఉన్నాయి. వీటన్నింటికీ ఈ వైద్య అనే సంస్థ నిర్వహణ చేస్తోంది. తాజాగా ఇచ్ఛాపురం, కాశీబుగ్గ, ఆమదాలవలసలో మరో మూడు కేంద్రాల ఏర్పాటుకు సన్నహాలు చేస్తున్నారు.



పలాస పట్టణ ఆరోగ్యకేంద్రంలో వైద్యుని పరీక్షలు



రోగులకు ఆధునిక వైద్యసేవలు : ముఖ్యమంత్రి పట్టణ ఆరోగ్య కేంద్రాలకు వచ్చే రోగుల సంఖ్య పెరుగుతూ వస్తోంది. ఆధునిక వైద్యసేవలు అందుబాటులో ఉన్న ఈ కేంద్రాలకు సగటున రోజుకు 60 నుంచి 70 మంది వరకు వస్తున్నారు. ఇటీవల ఎం.ఆర్. టీకా వేస్తున్నందున ఆగస్టులో రోజుకు 100 మందికిపైగా నమోదయ్యారు. సెప్టెంబరు నుంచి ఓపీ పెరుగుతుందనుకుంటున్నాం.

–శ్రీనివాసరావు, సహాయ మేనేజర్, ముఖ్యమంత్రి పట్టణ ఆరోగ్య కేంద్రాలు

పనివేళలు: ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, తిరిగి సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు



రోగులకు కార్పొరేట్ వైద్యసేవలు : కార్పొరేట్ ఆసుపత్రుల్లో అందే వైద్య సౌకర్యాలన్నీ ఇక్కడ అందుతున్నాయి. ఆహ్లాదకరమైన వాతావరణంలో రోగి కోలుకునేలా ఇక్కడ వైద్యులు సేవలందిస్తున్నారు. రోగి వ్యాధి తీవ్రత ఆధారంగా అన్‌లైన్‌లో వైద్య నిపుణులను సంప్రదించి రోగులతో మాట్లాడించి వారి ఆరోగ్య సమస్యలు తెలుసుకుని వైద్యసేవలందించే టెలీమెడిసిన్ అందుబాటులో ఉంది.

–సరిత, సమన్వయాధికారిణి, ముఖ్యమంత్రి పట్టణ ఆరోగ్య కేంద్రాలు

అధునాతన ల్యాబ్: జిల్లాలోని అయిదు ముఖ్యమంత్రి పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో ఒకొక్కచోట 28 రకాల వైద్యపరీక్షలు చేసి నివేదికలు ఇచ్చే విధంగా ల్యాబ్‌లు ఏర్పాటు చేసి సాంకేతిక సిబ్బందిని నియమించారు. వైద్యులు రాసి ఇచ్చిన పరీక్షల ఆధారంగా ఇక్కడి సిబ్బంది వైద్యపరీక్షలు చేసి గంట వ్యవధిలో నివేదికలు ఇస్తారు. మూత్రపిండాలు, గుండె తదితర వాటికి సంబంధించిన వైద్య పరీక్షలు 3 గంటల సమయం పడుతుంది. అధునాతన ప్రయోగశాలలు ఏర్పాటు చేసి వాటిల్లో రోగి నుంచి సేకరించిన రక్తం, మలం, మూత్రం, తదితర వాటిని తీసుకుని అత్యంత సాంకేతిక పరిజ్ఞానం గల వైద్య పరికరాలతో పరీక్షలు పూర్తి చేసి పక్కా వివరాలతో కూడిన నివేదికలు అన్‌లైన్‌లో సంబంధిత వైద్యునికి అందేలా చేస్తున్నారు.



గుజరాతీపేట: వైద్య పరీక్షలు చేస్తున్న ల్యాబ్‌టెక్నీషియన్

చక్కని ఫార్మశీ: ఆరోగ్య కేంద్రంలోనే అన్ని మందులతో కూడిన ఫార్మశీ ఏర్పాటు చేశారు. అక్కడ ఉండే సిబ్బంది వైద్యులు రాసిచ్చిన మందులను రోగులకు ఉచితంగా అందజేస్తారు. మందులు పూర్తిగా వాడిన తరువాత రోగి తన వద్ద ఉన్న ప్రిస్క్రిప్షన్ చీటీ తీసుకుని ఆసుపత్రికి వస్తే వైద్యులు పరిశీలించి వ్యాధి తీవ్రత పరిశీలించి అవసరమైతే వైద్యపరీక్షలు చేయడం, లేదంటే ఆరోగ్యం బాగైందని చెప్పి పంపిస్తున్నారు.



ఆదివారంపేట ఫార్మశీ నుంచి మందులు పొందుతున్న మహిళ

గత 3 నెలలుగా జిల్లాలోని 5 ముఖ్యమంత్రి పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో చికిత్సకు వచ్చిన రోగుల వివరాలు (సగటున రోజుకు)

నెల	గుజరాతీపేట	బర్మా కాలనీ	ఆదివారంపేట	దమ్మలవీధి	పలాస
జూన్	70	70	65	65	60
జులై	70	70	60	70	70
ఆగస్టు	110	125	100	120	100



అందరికీ ఆరోగ్యం ముఖ్యమంత్రి లక్ష్యం : అందరికీ ఆరోగ్యం అందించాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధతో ముఖ్యమంత్రి పట్టణ ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేశారు. అధునాతన వైద్య పరికరాలు, అంతర్జాలం ద్వారా వైద్యనిపుణులతో చర్చించి రోగిని ఆరోగ్యవంతునిగా చేయడానికి అవసరమైన అన్ని సౌకర్యాలున్నాయి. పిల్లలకు టీకాలు వేయడంతో పాటు మాతాశిశు సంరక్షణకు ఏర్పాట్లు చేశాం.

– సనపల తిరుపతిరావు, జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి

జనానికి పునరావాసం.. వృక్షానికి వనవాసం...

నేటిచిత్రం



నాడు: పెద్దకొల్లివలస జనంతో రచ్చబండ



నేడు ఇలా..

వంశధార రిజర్వాయర్ పనులను ప్రభుత్వం ముమ్మరం చేసింది. పోలీసు బలగాలతో గ్రామాలను ఖాళీ చేయిస్తున్నారు. ఆరు నెలలు క్రితం నుంచి నిర్వాసితులను హెచ్చరిస్తూ వచ్చారు. దీంతో ఎల్‌ఎన్‌పేట మండలం పెద్దకొల్లివలస గ్రామ నిర్వాసితులు గ్రామాన్ని ఖాళీ చేసి జగన్నాధపురం పునరావాస కాలనీకి వచ్చేశారు. పెద్దకొల్లివలసలో అప్పట్లో కళకళలాడిన రచ్చబండలు నేడు జనాలు లేక వెలవెల బోతున్నాయి. అయినా నీడనిచ్చే ఆ వృక్షాలు మొక్కవోని చందంగా నిలిచాయి. అనుబంధాలను గుర్తుచేసుకుంటూ వనవాసం చేస్తున్నాయి. అవే ఈ చిత్రాలు.

- న్యూస్‌టుడే, ఎల్‌ఎన్‌పేట.


ఓ ఇంజినీరింగ్ విద్యార్థి!

● నిరుద్యోగుల అవస్థలపై కథన రచనలు

● ప్రచురించిన లండన్ ప్రచురణ సంస్థ ● సాఫ్ట్‌వేర్ ఇంజినీరు కృష్ణచైతన్య ప్రతిభ

ఇంజినీరింగ్ చదువుకు ఒకప్పుడు సముచిత స్థానం ఉండేది. కాలక్రమేణ అది తగ్గుతూ వస్తోంది. అధిక శాతం మంది విద్యార్థులు ఇంజినీరింగ్ విద్యకే అధిక ప్రాధాన్యమిస్తుండడంతో నిరుద్యోగం పెరిగిపోయింది. ఈ నేపథ్యంలో విద్యార్థులు ఉపాధి పొందేందుకు నానా అవస్థలు పడాల్సి వస్తోంది. ప్రస్తుతం ఉపాధి మార్గాలు కరవై దిక్కులు చూస్తున్న నిరుద్యోగుల అవస్థలు, ఒత్తిళ్లు, ఆత్మహత్యలు తదితర అంశాలపై అధ్యయనం చేసి దిశానిర్దేశం చేస్తూ ఓ సాఫ్ట్‌వేర్ ఇంజినీరు వివిధ ఆంగ్ల నవలలు రచిస్తూ గుర్తింపు పొందుతున్నారు సాఫ్ట్‌వేర్ ఇంజినీరు ధర్మాన కృష్ణ చైతన్య.

న్యూస్‌టుడే, నరసన్నపేట




కృష్ణచైతన్య రచించిన 'ఏన్ అన్‌ఎంప్లాయిడ్ ఆటోబయోగ్రఫీ' పుస్తకం

నరసన్నపేట మండలం దేవాది గ్రామానికి చెందిన ఇంజినీరింగ్ విద్యార్థి ధర్మాన కృష్ణచైతన్య ఆంగ్లంలో పలు నవలలు రచించారు. ఇంజినీరింగ్ విద్యార్థులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై క్షుణ్నంగా పరిశోధించిన ఆయన తన నవలల ద్వారా దిశానిర్దేశం చేస్తున్నారు. ఆర్థిక ఇబ్బందులతో విద్యార్థి దశలో ఎదుర్కొనే సమస్యలు, తల్లిదండ్రులు తమ పిల్లలపై పెట్టుకునే ఆశలు, ఉద్యోగాలు లేక నిరుద్యోగ యువత పడుతున్న అవస్థలు తదితర అంశాలపై ఆయన తన రచనల్లో విభిన్న కోణాల్లో వివరించారు. ఈయన టెక్కలి మండలం కె.కొత్తూరు ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలో సాఫ్ట్‌వేర్ ఇంజినీరుగా చదువులు పూర్తి చేసుకున్న వెంటనే టెక్ మహేంద్ర సంస్థలో ఉద్యోగం సాధించారు. నిరుద్యోగ యువత పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఆయన తన రచనల రూపంలో తన భావాలను నిరుద్యోగ యువతకు అందిస్తున్నారు.

విద్యార్థుల జీవితాలకు మార్గదర్శకంగా... : విద్యార్థి దశలో యువకులు భవిష్యత్తు కోసం ఆలోచించకుండా ఆకతాయిగా కాలం గడిపేస్తారు. విద్యా సంస్థల్లో విద్యార్థి దశ నుంచి ఉపాధి వైపు నడిపించేందుకు తగిన తర్ఫీదు ఉండదు. దీంతో యువకులు నిరుద్యోగులుగా నిరాశానిస్పృహలకు గురై ఒత్తిడికి గురవుతున్నారు. తన నవలల ద్వారా యువకుల్లో స్ఫూర్తిని నింపి బంగారు భవిష్యత్తు అందుకోవాలన్నదే నా తపన. తనకున్న పరిమిత ఆంగ్లసాహిత్యంతో యువకులకు అర్థమయ్యేలా పలు రచనలు చేశాను. నవలల్లో యువకుల భవిష్యత్తుకు ప్రాధాన్యమిచ్చాను.

-ధర్మాన కృష్ణ చైతన్య, ఆంగ్ల నవలారచయిత

నిరుద్యోగుల కోసం ప్రత్యేకం...: నిరుద్యోగుల నేపథ్యంతో ఈయన ఇప్పటివరకు ఏడు నవలలను రచించారు. వాటిల్లో 'ఏన్ అన్ ఎంప్లాయిడ్ ఆటోబయోగ్రఫీ' అనే నవలను లండన్‌కు చెందిన ఒలింపియా పబ్లిషర్సు సంస్థ తాజాగా పుస్తకంగా ప్రచురించింది. దీంతో పాటు కృష్ణ చైతన్య రచించిన ఆంగ్ల రచనల్లో 'హాఫ్ బాయిల్డ్ సాఫ్ట్‌వేర్ ఇంజినీరు', ద సైకో, ద అవేర్ తదితర రచనలు రూపొందించారు. ఒక్కో రచనలో ఒక్కో తరహాగా విద్యార్థుల చుట్టూ నెలకొన్న సమస్యలు, పరిష్కారాలు మొదలైన విషయాలతో కూడిన అంశాలను ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులకు సందేశాత్మకంగా వీటిని రూపకల్పన చేశారు. ఈయన రచించిన నవలల్లో ఇంకా కొన్ని ప్రచురణకు ఎదురుచూస్తుండగా, మరిన్ని కథావస్తువులను రూపొందించేందుకు ఆసక్తిగా ఉన్నారు. తన ఆంగ్ల రచనల ముద్రణకు తోడ్పడాలని కోరుతున్నారు.



రచనల్లో నిమగ్నమైన కృష్ణ చైతన్య

ఆ కళ్లలో.. కలత!



● ముంచుకొస్తున్న ముప్పు..

● ప్రతి 16 మంది విద్యార్థుల్లో ఒకరికి కంటి సమస్యలు

● చాపకింద నీరులా పెరుగుతున్న సంఖ్య ● ముందు జాగ్రత్తే కీలకం

అందమైన లోకాన్ని వీక్షించే కనులే మసకబారితే ఆ భాద వర్ణాతీతం. ఇక బాల్యంలోనే ఈ రుగ్మత అవరిస్తే ఇక లోకమే చీకటి. ఇటీవల జిల్లాలో జాతీయ అంధత్వ నివారణ కార్యక్రమంలో భాగంగా జిల్లా అంధత్వ నివారణ సంస్థ విద్యార్థులకు చేపట్టిన కంటి పరీక్షలో వెలువడిన ఫలితాలు ప్రమాదక హెచ్చరికలు జారీ చేసింది. సగటున ప్రతి 16 మందికి విద్యార్థుల్లో ఒకరు ఏదో ఒక కంటి సమస్యతో బాధపడుతున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. దీనిపై తక్షణమే అటు ప్రభుత్వం, ఇటు తల్లిదండ్రులు దృష్టిపెట్టాల్సిన అవసరాన్ని తెలియజేస్తున్నాయి.

హిరమండలం, పాతపట్నం

మానవ దేహంలో కంటికి అత్యంత ప్రాధాన్యం ఉంది. సృష్టిని వీక్షించే భాగ్యం నేత్రాల ద్వారానే సాధ్యపడుతుంది. చూపు లోపిస్తే ఆ బాధ చెప్పలేనిది. మారుతున్న ఆహారపు అలవాట్లు, లోపిస్తున్న శారీరకశ్రమ, అందుబాటులోకి వచ్చిన సాంకేతిక పరిజ్ఞానం కారణంగా విద్యార్థుల కంటి చూపును దెబ్బతీంటోంది. చిరు ప్రాయం నుంచి వృద్ధాప్యం వరకు కళ్లను శ్రద్ధ చూసుకోకపోవడంతో కంటి సంబంధ వ్యాధులు చాపకిందనీరులా వ్యాపిస్తోంది. గతంలో యుక్తవయస్సు దాటితేనే కంటి సంబంధిత వ్యాధులు సంక్రమించేవి. నేడు అధిక శాతం మంది చిరుప్రాయం నుంచి ఈ వ్యాధుల భారినపడుతున్నారు. రేచీకటి, మెల్లకన్ను, చూపు సక్రమంగా కనిపించకపోవడం తదితర సమస్యలతో భావిభారతపౌరులు ఇబ్బందులు పడుతున్నారు.

విద్యార్థులకు తప్పని పరీక్షలు: ● శ్రీకాకుళం జిల్లాలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత, ఉన్నత, జెడ్.పి.హెచ్.ఎస్., మోడల్, కస్తూర్బా పాఠశాలల్లో 6 నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు కంటి పరీక్షలను నిర్వహిస్తున్నారు. ● జిల్లాలో ఉన్న విజన్ కేంద్రాలు : 10 ● 2016-17 విద్యా సంవత్సరంలో మొత్తం 72 ప్రభుత్వ పాఠశాలల్లో 17,690 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షల్లో 767 మంది విద్యార్థులకు దృష్టిదోషం గుర్తించి, కళ్లద్దాలను పంపిణీ చేశారు. ● 2017-18 విద్యా సంవత్సరంలో 40 ప్రభుత్వ పాఠశాలల్లో 4140 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఇందులో 440 మంది విద్యార్థులకు దృష్టిదోషం ఉన్నట్లు గుర్తించారు.

వ్యాధులకు కారణాలు: పౌష్టికాహార లోపం, ఫ్యాక్టరీల నుంచి వచ్చే దుమ్ము ధూళి, గర్భిణిగా ఉన్న సమయంలో అధిక మోతాదులో మందులు వాడకం, మేనరిక వివాహాలు, వంశపారంపర్యం వంటి కారణాలతో పిల్లల్లో దృష్టి దోషాలు ఏర్పడుతున్నట్లు వైద్యులు చెబుతున్నారు. విటమిన్ ఏ లోపంతో కూడా కంటి సమస్యలు వస్తున్నాయి. చిన్నది ప్రారంభమయ్యే సమస్య పెద్దదిగా మారుతోంది. పిల్లలకు దృష్టిదోషం తదితర వ్యాధులు ఉన్నట్లు గుర్తించడంలో తల్లిదండ్రులు విఫలమవుతున్నారు. బాగా తీవ్రమైనప్పుడు గుర్తిస్తున్నారు. అప్పటికే అధిక శాతం మంది చూపును నష్టపోతున్నారు.

నివారణ మార్గాలు: దృష్టి సంబంధిత వ్యాధులను మొదట్లోనే గుర్తించడం ద్వారా నివారించే వీలుంటుంది. కొన్నింటిని చికిత్సల ద్వారా, మరికొన్నింటిని శస్త్ర చికిత్సల ద్వారా నయం చేసుకోవచ్చు. మెల్లకన్ను, రేచీకటిని మొదట్లోనే గుర్తిస్తే నివారించే వీలుందని వైద్యులు చెబుతున్నారు. తల్లిదండ్రులు పిల్లల దృష్టిపై ఓ కన్నేసి ఉంచాలి. బాలింతలు, గర్భిణులు సరైన పౌష్టికాహారం తీసుకోవాలి. కళ్లకు సంబంధించి ఎప్పటికప్పుడు పిల్లలకు వైద్య పరీక్షలు చేయించాలి. మెల్లకన్ను, రేచీకటి లాంటివి ముందుగానే తెలుసుకునే అవకాశముంది. వీటికి కారణాలను తెలుసుకుని నియంత్రించేందుకు ముందస్తు చర్యలు తీసుకుంటే బాగుంటుంది.

గుర్తించే చర్యలకు శ్రీకారం : కంటి సంబంధిత దోషాలను గుర్తించేందుకు జిల్లాలో 120 మంది ప్రభుత్వ పాఠశాలల్లోని సైన్స్ ఉపాధ్యాయులకు కంటి పరీక్షలపై శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నారు. తరగతి గదిలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆధారంగా వారిని పరీక్షించి, తగు సూచనలు ఇస్తున్నారు. దీంతో అధిక శాతం ప్రయోజనం కలుగుతుందని వైద్య, ఉపాధ్యాయులు చెబుతున్నారు.



విద్యార్థులకు కంటి వైద్య పరీక్షలు

కంటి వైద్య శిబిరాలతో ప్రయోజనం



జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి, వైద్యసేవలందించాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నాం. గతేడాది, ఈ ఏడాది పలు పాఠశాలల్లో పరీక్షలు నిర్వహించడం వల్ల వందల మందికి కళ్లద్దాలను అందించగలిగాం. ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడంతోపాటు అవగాహనను కల్పించడంతోపాటు విద్యార్థుల్లోని కంటి సమస్యలను గుర్తించి కళ్లద్దాలను అందిస్తున్నాం. ఈ ఏడాది కూడా ఆయా లక్ష్యాల మేరకు పాఠశాలల్లో పరీక్షలు నిర్వహించి, దృష్టి దోషాలను గుర్తిస్తాం. ఆయా కార్యక్రమాలకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సహకరించాలి.

- డా. జి.వి.రమణకుమార్, జిల్లా ప్రొగ్రాం అధికారి, అంధత్వ నివారణ సంస్థ, శ్రీకాకుళం

CLASSIFIEDS

EDUCATION

S.V.J. AGL Polytechnic College Kaviti - Srikakulam. Seats Available AGL DIP (AD) we need English Lecturer. Cont: 9440212469.

JOBS

మాకంపెనీలో చేసుకునేందుకు ఫుల్ టైమ్/పార్ట్ టైమ్ అవకాశం కలదు. శ్రీకాకుళం జిల్లా పరిసర ప్రాంతాలవారు అర్జెంటుగా కావలెను. 7032229490, 8247345098.

ప్రముఖ ఫైనాన్స్ సర్వీసెస్ కంపెనీలో ఏరియాలవారీగా ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్స్ ఏజెంట్స్ (M/F) పార్ట్/ ఫుల్‌టైం పనిచేయుటకు కావలెను. సంప్ర॥ J. శ్రీనివాస్ - 9701157111.

BUSINESS SERVICES

BUSINESS OFFER

ప్లాస్టిక్ పరిశ్రమ - మెషిన్లు అమ్మకం. ఇంటివద్దనే సరుకు తయారీ, ముడిసరుకు ఇచ్చి తయారైనది కొంటాం. నెలకు 20 వేలు పైగా ఆదాయం. 5 సం॥ బై బ్యాక్ అగ్రిమెంట్. RJ ఎం॥ప్రై॥, ✆ 95818 49878.

సత్యదేవ – ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మెషిన్లు అమ్మకం. నెలకు 20 వేలు పైగా ఆ॥, ముడిసరుకు ఇచ్చి తయారైనవి కొంటాం, 5 సం॥ బై బ్యాక్ అగ్రిమెంట్. ✆ 77994 70139.

తక్కువ పెట్టుబడితో ఇంట్లోనే ఉంటూ పేపర్ ప్లేట్స్ తయారుచేసే మెషిన్లు కలవు. ముడిసరకు ఇస్తాం, తయారైనవి మేమే కొంటాం, అగ్రిమెంట్ కలదు, Govt. రిజిస్ట్రేషన్. సాయి విగ్నేష్ ఏజెన్సీస్, ✆ 99630 02088.

తక్కువ పెట్టుబడితో ఇంట్లోనే ఉంటూ ప్లాస్టిక్ వస్తువులు (మూతలు) తయారు చేయండి, తయారైన సరకు మేమే కొంటాం, అగ్రిమెంట్ కలదు. Govt. రిజిస్ట్రేషన్. ✆ 90302 68788, రాజమండ్రి.

స్వయం ఉపాధి:- ఇంట్లోనే పేపర్ ప్లేట్లు తయారు చేసే మిషన్స్ కలవు. ముడిసరుకు ఇస్తాం. తయారయినవి మేమే కొంటాం. అగ్రిమెంట్ కలదు. అయ్యప్ప ఏజీన్సీ శ్రీకాకుళం. ✆ 9885769073 (నో ఛార్జెస్).

థర్మాకోల్ & పేపర్ ప్లేట్స్, టీ కప్స్, అగరబత్తి తయారుచేయు మెషిన్లు & రా మెటీరియల్ కలవు. నె॥ 20 వేలు పైగా ఆ॥, బై బ్యాక్ అగ్రిమెంట్. సై్క ఇంజినీరింగ్ కం॥, వైజాగ్. ✆ 77940 62711.

EDUCATION

ANM కోర్సులకు అడ్మిషన్లు జరుగుచున్నవి. MPHW (F) కోర్సు చేయదలచిన వారికి మంచి అవకాశం. అర్హత: ఇంటర్ పాస్ (Any Group) సంప్ర: శ్రీ సత్యసాయి MPHW (F) ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ C/o డా॥ A. శ్రీరామమూర్తిగారి హాస్పిటల్, Near RTC కాంప్లెక్స్, విజయనగరం. Cell: 8328098775, 9618336790. X-Ray టెక్నీషియన్ కావలెను.

HEALTH CARE

REAL ESTATE

PLOT FOR SALE

వుడాప్లాట్లు – వైజాగ్ భోగాపురం ఇంటర్నేషనల్ స్కూల్‌కి అతిదగ్గరగా 3KM సమీపంలో అతితక్కువ ధరకే & రఘు Engg కాలేజికి అతి సమీపంలో & ఆనందపురంలో కలవు. ✆ 9505047287 / 9505000633.

శ్రీకాకుళం P.N.కాలనీ జం॥ నుండి 2 కి.మీ॥ లోపు దుప్పలవలస దరి, 26x55, 26x50 సైజులు గల ప్లాట్లు అమ్మకమునకు కలవు. సంప్ర॥ 9052938906, 9154482214.

SHOP FOR SALE

పాలకొండ RTC కాంప్లెక్స్ దరి, వడమ జంక్షన్ ఆనుకొని E/F 10'x10' RCC Roof Slab Shops అపార్ట్‌మెంట్ పద్ధతిన అమ్మకము. సంప్ర॥ 9848034900.

TO-LET

WANTED

ఆఫీసుకొరకు భవనం అద్దెకు కావలెను. 4000 Sft విస్తీర్ణంగల వాస్తు కలిగిన భవనం శ్రీకాకుళం పట్టణంలో ఆఫీసు కొరకు కావలెను. సం॥ 9553208209, 7989372986.

JOBS

శ్రీకాకుళంలో నూతనంగా ప్రారంభించబడిన సంస్థలో Job చేయుటకు 33 మంది (స్త్రీ+పు)లు కావలెను. Age 24 సం॥లోపు. 10th (P/F). జీతం: 6000+18000+ రూమ్ ఫ్రీ+ భోజనం. Cont: 7730937232.

అర్జెంట్‌గా కావలెను. హైద్రాబాద్, పలాస, బొబ్బిలి, వైజాగ్, నక్కపల్లిలో ప్రముఖ MNC ఫార్మాసిటీ కం॥లో హెల్పర్స్, ప్యాకర్స్, సె॥గార్డ్స్, టెలికాలర్స్ కావలెను. అ: 5th - డిగ్రీ. జీ॥ 12,600/- to 18,000/- ✆ 9121572707.

10th to డిగ్రీ, డిప్లొమో, ITI, P/F కలిగిన SBCO ఆఫీస్‌లో పర్మినెంట్/ టెంపరరీగా జాబ్ చేయుటకు 28 సం. లోపు యువకులు కావలెను. రూమ్ ఫ్రీ. ✆ 90005 32911.

డైరెక్ట్ జాబ్ నర్సింగ్ కేర్, పేషెంట్ కేర్ (M/F) స్టాఫ్ కావలెను. జీ॥ 8000-16000/- వరకు ఉచిత వసతి + భోజనం చదువున్నా లేకున్నా ✆ 9966310431/ 9010137634.

హోటల్‌నందు టిఫిన్‌మాస్టర్, సౌత్ఇండియన్ దోసామాస్టర్ మరియు అసిస్టెంట్స్ అనుభవం కల్గినవారు వెంటనే కావలెను. ఆకర్షణీయమైన జీతం. ✆ 9177822472, 8886688442, 45.

మీ జిల్లాలోని కంపెనీలో జాబ్ చేయుటకు సూ॥వైజర్స్, టీంలీడర్స్, కం॥ఆపరేటర్స్, సె॥గార్డ్స్, రిసెప్షనిస్టు, టెలికాలర్స్ కావలెను. జీ: 13,300+ OT, రూం+మీల్స్ ఫ్రీ. ✆ 7036832127.

Hyd, హైటెక్‌సిటి 5 స్టార్ హోటల్‌లో పనిచేయుటకు యువకులు కావలెను. జీతం: 7 నుంచి 9 వేలు + భోజనం + రూం ఫ్రీ. ✆ 9618949412/ 8096648884

షిప్‌పై ఉద్యోగం 10th పాస్ అయినా యువకులు మర్చంట్ నేవీలో చేరండి మంచి ఉద్యోగం ఉత్తమ జీతము వయస్సు 17.5-25 సం॥లు Ph: 09632455221

పలాసలో నూతనంగా ప్రారంభించబడిన సంస్థలలో జాబ్ చేయుటకు 18 మంది (స్త్రీ+పు) కావలెను. Age: 24 సం॥ జీతం: 6000 + 18,000, రూమ్, ఫ్రీ, భోజనం. 7661049458.

VZM, SKLM లో ఉద్యోగ అవకాశములు. అర్హత 10th, ఇంటర్, డిగ్రీ, డిప్లమో. జీతం ట్రైనింగ్‌లో 5 వేలు - 8 వేలు తరువాత 20 వేలు - 25 వేలు + బైక్. Cont: 9646523050.

DRIVERS

డ్రైవర్స్ కావలెను. బ్యాడ్జ్ నెం కల్గిన డ్రైవర్స్ కావలెను. 24 గం॥ డ్యూటీ, 24 గం॥ రెస్ట్, జీతం: 24 గం॥ డ్యూటీ - రో॥ 800/- ESI + P.F కలదు. ✆ 7702011223/ 7794948145/ 7095766333

TOURS & TRAVELS

Singapore & Malaysia @ 49,999/- Dubai & Abudabi @ 49,999/- Bangkok, Pattaya & Phuket @ 39,999/- Kakani Holidays P.Ltd., ✆ 97016 95555.

దసరా రైలు యాత్రలు: 19/9/17 8 రో॥లు సంపూర్ణ కేరళ, కన్యాకుమారి, 8,800/- 10/10/17 10 రో॥లు ఢిల్లీ, ఆగ్రా, ఋషికేష్, "సీ" ట్రావెల్స్: 9032393835, 9985935597.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.



మాట్లాడుతున్న ఐటీడీఏ పీవో శివశంకర్



పరీక్షల్లో పాల్గొన్న గిరిజన విద్యార్థులు

ప్రతిభను వెలికితీసేందుకే పోటీలు

సీతంపేట, న్యూస్‌టుడే: గిరిజన విద్యార్థుల్లోని జనరల్, ప్రాక్టికల్ నాలెడ్జి ఎంత ఉందో గుర్తించేందుకే క్విజ్, వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్లు ఐటీడీఏ పీవో లోతేటి శివశంకర్ పేర్కొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా నెలనెలా వెన్నెల కార్యక్రమంలో భాగంగా గిరిజన సంక్షేమశాఖ ఆశ్రమ, గురుకుల పాఠశాలల విద్యార్థులకు ఐటీడీఏ స్థాయి క్విజ్, వ్యాసరచన పోటీలు సీతంపేటలోని యువశిక్షణ కేంద్రంలో ఆదివారం నిర్వహించారు. జిల్లాలోని 34 గి.స. శాఖ విద్యా సంస్థలకు చెందిన 140 మంది గిరిజన విద్యార్థులు ఈపోటీలకు హాజరయ్యారు. 6, 7 తరగతులకు సంబంధించి(జూనియర్స్ విభాగం) 61 మంది, ఉన్నత పాఠశాల స్థాయిలో(సీనియర్స్ విభాగంలో) 79 మంది గిరిజన విద్యార్థులు హాజరయ్యారు. వీరికి జనరల్ క్విజ్, హిందీ క్విజ్, తెలుగు క్విజ్‌తో పాటు వ్యాసరచన పోటీ నిర్వహించారు. ఈ సందర్భంగా వీరిని ఉద్దేశించి పీవో శివశంకర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉన్న మేధోసంపత్తి దీని ద్వారా బయటకు తెలుస్తుందన్నారు. ఐఏఎస్ ఇంటర్వ్యూ సైతం క్విజ్ మాదిరిగా ఉంటుందని, జీవితంలో ఇది ఎంతో ఉపయోగపడుతుందన్నారు. 6, 7 తరగతుల వారికి ఐదు బృందాలుగా, 8, 9, 10 తరగతుల వారికి ఏడు బృందాలుగా ఎంపికలు చేసి ఫైనల్ క్విజ్ పోటీ జరుపుతామన్నారు. ఇక నుంచి ఇలాంటి కార్యక్రమాలు పక్కాగా చేపడతామని తెలిపారు. అనంతరం ఐటీడీఏ కార్యాలయంలోని సమావేశ మందిరంలో క్విజ్ ఫైనల్ పోటీలు జరిపారు. విజేతలకు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల రోజున బహుమతులు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ డిప్యూటీ డీఈవో గున్ను రామ్మోహనరావు, ప్రతిభా కళాశాల ప్రిన్సిపల్ యుగంధర్, వాటర్‌షెడ్ ఏపీడీ డి.లక్ష్మి, సీఎంవో నల్లయ్య, ఏఎంవో శ్రీనివాసరావు ఏఏఎంవో నందేశ్వరరావు, జీసీడీవో జ్యోతి, సమన్వయకర్త కామేశ్వరరావు, పొట్నూరు కోటిబాబు, పరిపాలనాధికారి లోకనాధం, ఆనందరావు, మేనేజర్ నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

ఎచ్చెర్లలో చరణ్ గ్రూప్ నూతన వెంచర్ ప్రారంభం



ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్న నిర్వాహకులు పరందాంనాయుడు (బాబు), సురేష్ జైన్ తదితరులు

ఎచ్చెర్ల, న్యూస్‌టుడే : ఎచ్చెర్ల మండలం స్థానిక కేశవరెడ్డి స్కూల్, ట్రిపుల్‌ఐటీలకు ఆనుకొని జాతీయ రహదారికి సమీపంలో చరణ్ గ్రూప్ అతి పెద్ద నూతన వెంచర్‌ను ఆ సంస్థ ఎండీ పరందాంనాయుడు(బాబు), సంగ్వీ ప్రైవేటు లిమిటెడ్ ఎండీ సురేష్ జైన్‌లు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంచర్ ప్రారంభానికి సంబంధించి ప్రత్యక పూజలు చేసి మార్కెటింగ్ మేనేజర్లతో సమావేశం నిర్వహించారు. మొత్తం 180 ప్లాట్‌లను ఏర్పాటు చేస్తున్నామని అందరికీ అందుబాటులో ఉండే ధరల్లో విక్రయించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కొద్ది రోజుల్లో పూర్తిస్థాయిలో రహదారులు, ఇతర సౌకర్యాలతో అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చరణ్‌గ్రూప్ బ్రాంచ్ మేనేజర్ కల్పన, సీనియర్ మార్కెటింగ్ సభ్యులు పాల్గొన్నారు.

శేషతల్పంపై సీతారామస్వామి

పాలకొండ గ్రామీణం, న్యూస్‌టుడే : స్థానిక తంతితపాలా రహదారిలో ఉన్న సీతారామస్వామి ఆలయంలో స్వామివారికి శేషతల్పం అలంకరించడంతో నూతన శోభ సంతరించుకుంది. అడారుకు చెందిన వారణాసి రమణమూర్తి సుమారు రూ1.50 లక్షలు వెచ్చించి ఈ శేషతల్పాని తయారు చేసి స్వామి వారికి బహుకరించారు. ఆదివారం ఆలయ కార్యనిర్వహణాధికారి కేవీ రమణమూర్తి, ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు కొండదాడి శ్రీనివాసరావులకు వీటిని అందించడంతో స్వామి వారికి అలంకరించారు. అంతకు ముందు ఆలయ అర్చకులు ఛామర్తి వేంకటరామాచార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేకపూజలను నిర్వహించారు.



శేషతల్పం అలంకరణలో సీతారామస్వామి ఉత్సవమూర్తి

చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలి

మేధావుల వేదిక జిల్లా అధ్యక్షులు పప్పల జగన్నాధరావు

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని, అప్పుడే ప్రశ్నించే తత్వం అలవడి తద్వార మెరుగైన సేవలను పొందేందుకు వీలుపడుతుందని విశ్రాంత జిల్లా జడ్జి, మేధావుల వేదిక జిల్లా అధ్యక్షులు పప్పల జగన్నాధరావు తెలిపారు. ఆదివారం స్థానిక పశుసంవర్ధక శాఖ జేడీ కార్యాలయంలోని మేధావుల వేదిక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్టాలపై వినియోగదారులకు అవగాహన లేకపోడం వల్లనే నష్టపోతున్నారని, బాలల హక్కుల చట్టం, విద్యాహక్కు చట్టం, సమాచార హక్కు చట్టం, ఆహార భద్రత చట్టం, తదితర చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.మల్లిబాబు, భాస్కరరావు, కె.పోలినాయుడు, ఎ.మల్లేశ్వరరావు, నాగేశ్వరరావు, లక్ష్మనాయుడు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మేధావుల వేదిక జిల్లా అధ్యక్షులు పప్పల జగన్నాధరావు



రుణం.. అరచేతిలో స్వర్గం!

న్యూస్‌టుడే- రాజాం

- ఎస్సీ, బీసీ, ఎస్టీ, మైనార్టీ కార్పొరేషన్ రుణాల కోసం శుక్రవారం రాజాం మండల పరిషత్తు కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఇంటర్వ్యూ అంటే ఎవరైనా ఏమనుకుంటారు! అధికారులు, బ్యాంకర్లు, ఆయా కార్పొరేషన్ అధికారుల సమక్షంలో జరుగుతాయనే కదా అనుకుంటారు. కాని కార్యాలయానికి వచ్చిన దరఖాస్తుదారులు నిర్ఘాంతపోయారు. ఎంపీపీ, ఎమ్పీడీవో తప్ప కార్పొరేషన్, బ్యాంకు అధికారులు లేకపోవడంతో దరఖాస్తులు ఇచ్చి వెనుతిరిగారు. కార్పొరేషన్ రుణాల ఎంపిక తీరుకు ఈపరిస్థితి అద్దం పడుతోంది.
- కార్పొరేషన్ రుణాల కోసం ఏటా వేలాది మంది దరఖాస్తు చేస్తున్నారు. బ్యాంకులు, అధికారుల చుట్టూ తిరుగుతున్నారు. నాయకుల ప్రసన్నం కోసం పరితపిస్తున్నారు. రుణం మంజూరైతే జీవితాలు స్థిరపడతాయని, ఆర్థిక భరోసా లభిస్తుందని ఆశిస్తున్నారు. చివరికి రుణం ఎండమావిగా మారుతోంది. అధికారులు కరుణిస్తే బ్యాంకులు మొండి చేయి చూపుతున్నాయి. బ్యాంకులు పచ్చజెండా ఊపితే జన్మభూమి కమిటీలు అడ్డుపుల్ల వేస్తున్నాయి. ఫలితంగా యూనిట్లు మంజూరుకు గండి పడుతోంది.
- గత ఆర్థిక సంవత్సరంలో బీసీ కార్పొరేషన్ రుణాలు 2,174 మందికి ఇవ్వాలని నిర్ణయించారు. అధికారులు యూనిట్ విలువ తగ్గించి ఏకంగా 3,080 మందికి మంజూరు చేశారు. బ్యాంకులు సమ్మతం తెలిపినట్లు ప్రకటించారు. రాయితీ నిధులు ప్రభుత్వం మంజూరు చేసింది. కాని ఇంత వరకు ఒక్కటంటే ఒక్క యూనిట్ కూడా ప్రారంభం కాకపోవడం పరిస్థితికి అద్దం పడుతోంది.
- 2017-18 ఆర్థిక సంవత్సరంలో కాపు కార్పొరేషన్ ద్వారా 1,200 యూనిట్లు మంజూరు చేయాలని లక్ష్యంగా నిర్ణయించగా, ఏకంగా 4,850 మంది దరఖాస్తు చేశారు. అంటే ఒక్కో యూనిట్‌కు నాలుగురు పోటీ పడుతున్నారు. ఎవరికి రుణం మంజూరు చేయాలో తెలియక అధికారులు తలలు పట్టుకుంటున్నారు.

రాజాం మండలం కంచరాం గ్రామానికి చెందిన రామకృష్ణ బీసీ కార్పొరేషన్ రుణం కోసం గతేడాది దరఖాస్తు చేశాడు. అధికారులు ఇంటర్వ్యూకు పిలిచారు. రుణం వస్తుందని సంబర పడ్డాడు. కాని చివరికి మొండి చేయి చూపారు. ఈఏడాది మళ్లీ దరఖాస్తు చేయక్కర్లేదని ఇంటర్వ్యూకు రమ్మని పిలిచారు. కాని రుణం మంజూరుపై స్పష్టంగా చెప్పకుండానే పంపేశారు.

బ్యాంకుల ద్వారా రుణం మంజూరు చేసి.. కార్పొరేషన్లు నుంచి రాయితీ సమకూర్చితే నిరుద్యోగులకు స్వయం ఉపాధి లభిస్తుంది. వారి కాళ్లమీద వారు నిలబడడమే కాదు..మరికొందరికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలన్నది ప్రభుత్వ లక్ష్యం! ఇందుకు అనుగుణంగానే ఏటా రూ.కోట్లు రాయితీల కోసం కుమ్మరిస్తోంది. లక్ష్యాలు విధించి యూనిట్లు గ్రౌండ్ చేయాలని చెబుతోంది. కాని క్షేత్రస్థాయిలో భిన్నమైన పరిస్థితి నెలకొంటోంది. గతేడాది యూనిట్లే ఇంత వరకు గ్రౌండ్ కాకపోగా, ఈఆర్థిక సంవత్సరంలో మళ్లీ వేలాది యూనిట్లు ఏర్పాటుకు లక్ష్యలు నిర్ణయించి కార్యాచరణ ప్రకటించింది. చురుగ్గా వ్యవహరించాల్సిన యంత్రాంగం నిర్లిప్తత ప్రదర్శిస్తుండడంతో లక్ష్యాలకు గండిపడుతోంది.

- **లక్ష్యాలు ఘనం..ఆచరణలో ఘోరం**
- **వేలమంది నిరుద్యోగుల నిరీక్షణ**
- **ఈ ఏడాది మళ్లీ యూనిట్లు కేటాయింపు**
- **కార్యాచరణ అమలుపైనే అనుమానాలు**
- **కార్పొరేషన్ల దా'రుణాల' తీరిది**

జిల్లాలో బీసీ, ఎస్సీ, కాపు కార్పొరేషన్ రుణాల మంజూరుపై ప్రభుత్వం కార్యాచరణ ప్రకటించింది. దీన్ని అమలు చేయాలని నిర్దేశించింది. ప్రభుత్వ లెక్కల ప్రకారం సెప్టెంబరు 30వ తేదీ నాటికి యూనిట్లు గ్రౌండ్ చేయాలి. ఈనెలాఖరు నాటికి లబ్ధిదారుల ఎంపిక, బ్యాంకు డాక్యుమెంటేషన్ పూర్తి చేయడం, బ్యాంకుల్లో ఖాతాలు ప్రారంభించడం వంటివి పూర్తి చేయాలి. అక్టోబరు పదో తేదీ నుంచి మూడో పార్టీ విచారణ చేపట్టి యూనిట్లు గ్రౌండింగ్‌పై నిజనిర్ధారణకు రావాలి. కాని జిల్లాలో భిన్నమైన పరిస్థితి నెలకొంది. యూనిట్లు తక్కువ లబ్ధిదారులు ఎక్కువగా ఉండడంతో పోటీ విపరీతంగా పెరిగింది. ఒక్కో యూనిట్‌కు నలుగురు చొప్పున దరఖాస్తు చేశారు. కాపు, బీసీ, ఎస్సీ ఇలా అన్ని కార్పొరేషన్‌లలోనూ ఇదే పోటీ నెలకొంది. ప్రస్తుతం జిల్లా అంతటా ఇంటర్వ్యూలు కొనసాగుతున్నాయి.

ఎక్కడెలా?

కార్పొరేషన్	యూనిట్లు	రుణం (రూ.కోట్లులో)	రాయితీ (రూ.కోట్లులో)
బీసీ	5,449	54.49	54.49
ఫెడరేషన్	65	9.75	9.75
కాపు	1,200	12.00	12.00
ఎస్సీ	2,495	61.39	24.99

పోటీ తీవ్రంగా ఉన్నా..

యూనిట్లు సంఖ్యకు నాలుగు రెట్లు దరఖాస్తులు వస్తున్నా.. ఏటా యూనిట్లు గ్రౌండింగ్‌లో తీవ్ర జాప్యం జరుగుతోంది. బీసీ కార్పొరేషన్ రుణాలకు సంబంధించి 5,449 యూనిట్లు ప్రభుత్వం కేటాయించగా, 21వేలకుపై దరఖాస్తులు వచ్చాయి

- కాపుకార్పొరేషన్ ద్వారా 1,200 యూనిట్లు కేటాయించగా, 4,850 దరఖాస్తులు అందినట్లు అధికారులు గుర్తించారు
- ఫెడరేషన రుణాలకు మంచి డిమాండ్ ఏర్పడింది. వాస్తవానికి 65 యూనిట్లు మాత్రమే ప్రభుత్వం కేటాయించింది. ఒక్కో యూనిట్ విలువ రూ.30లక్షలు ఉండడం, ఇందులో రూ.15లక్షలు ప్రభుత్వం రాయితీగా అందిస్తుండడంతో 15 మంది సభ్యులు చొప్పున సంఘంగా ఏర్పడి రుణాల కోసం దరఖాస్తు చేశారు.

నాయిబ్రాహ్మణులు, రజకులు, కుమ్మరి, విశ్వబ్రాహ్మణులు, మేదర్లు, వడ్డెర, వాల్మీకి, పూసల, ఇలా బీసీ పరిధిలోకి చేతి వృత్తుల కులాలందరికి రుణాలు అందించే విధంగా బృంద రుణాలకు ప్రాధాన్యత ఇచ్చి రాయితీ బాగా పెండం, యూనిట్ విలువ భారీగా ఉండడంతో భారీ వ్యాపారాలకు మార్గం సుగుమమవుతోంది. జిల్లా వ్యాప్తంగా 280 గ్రూపులు రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు అధికారులు తేల్చారు

- ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు సంబంధించి 2,872 మంది లబ్ధిదారులకు 2,495 యూనిట్లు కేటాయించాలన్నది లక్ష్యం. 8,815 మంది దరఖాస్తు చేశారు. ఒక్కో యూనిట్‌కు దాదాపుగా నలుగురు పోటీపడుతున్నారన్న మాట.



గతేడాది రుణాలకు అతీగతీ లేదు

గతేడాది లక్ష్యాలు చేరకోలేక పోయారు. ఇప్పటికీ యూనిట్లు గ్రౌండ్ కాకపోవడంతో ప్రభుత్వం అసంతృప్తి వ్యక్తం చేసింది. యుద్ధ ప్రాతిపదికన వీటి ఏర్పాటుకు చర్యలు ప్రారంభించాలని నిర్దేశించింది. గత అనుభవాల నేపథ్యంలో ప్రభుత్వమే కార్యాచరణ సిద్ధం చేసి తాజాగా ఆదేశాలు ఇచ్చింది

- గతేడాది ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు సంబంధించి రూ.25.25 కోట్లుతో 1,387 యూనిట్లు ఏర్పాటు చేయాలని లక్ష్యంగా కాగా ఇంత వరకు 897 యూనిట్లుకు సంబంధించి బ్యాంకు ఖాతాలు ప్రారంభించారు. 744 యూనిట్లుకు సంబంధించి కార్పొరేషన్ ద్వారా రాయితీని బ్యాంకు ఖాతాలకు జమ చేశారు. యూనిట్లు ఎన్ని గ్రౌండ్ చేశారన్న దానిపై స్పష్టత లేదు.
- బీసీ కార్పొరేషన్‌కు సంబంధించి 2,174 యూనిట్లు లక్ష్యంగా నిర్ణయించారు. ఒక్కో యూనిట్ విలువ రూ.2 లక్షలుగా ప్రకటించారు. దరఖాస్తులు ఎక్కువ రావడంతో కొన్ని చోట్ల యూనిట్ విలువ రూ.30వేలుకు కూడా తగ్గించారు. మొత్తానికి 3,080 యూనిట్లు మంజూరు చేశారు. రూ.19.50 కోట్లు చొప్పున రుణం, రాయితీగా నిర్ణయించారు. రాయితీ నిధుల్లో రూ.16 కోట్లు ఇప్పటికే జమ చేసినట్లు చెబుతున్నా.. క్షేత్రస్థాయిలో యూనిట్లు మాత్రం గ్రౌండ్ కాలేదు
- కాపు కార్పొరేషన్ పరిస్థితి ఇంతే. వరుసగా రెండేళ్లుగా యూనిట్లు గ్రౌండ్ కావడం లేదు. 2015-16 ఆర్థిక సంవత్సరంలో మిగిలి పోయిన 400 వరకు యూనిట్లును 2016-17 ఆర్థిక సంవత్సరం లక్ష్యాల్లో కలిపారు. 1,347 యూనిట్లు గతేడాది లక్ష్యంగా నిర్ణయించగా 1,007 మాత్రమే మంజూరు చేశారు. ఇందులో ఎన్ని గ్రౌండ్ అయ్యాయన్నది అధికారులకే తెలియని పరిస్థితి నెలకొంది. రూ.10 కోట్లు రుణం, మరో రూ.10 కోట్లు రాయితీ కాగా, రాయితీ నిధుల్లో రూ.7 కోట్లు ఇప్పటికే జమ చేశారు.

లక్ష్యాల మేరకు రుణాలు

లక్ష్యాల మేరకు రుణాలు మంజూరు చేస్తాం. ఇప్పటికే చాలా మండలాల్లో ఇంటర్వ్యూలు పూర్తయ్యాయి. ప్రభుత్వ కార్యాచరణ ప్రకటించిన మేరకు జిల్లా కార్యాచరణ కలెక్టర్ ప్రకటిస్తారు. ఈప్రకారం రుణాలుమంజూరవుతాయి. భారీగా దరఖాస్తులు రావడంతో ఒక్కో యూనిట్‌కు నలుగురు వరకు పోటీ పడుతున్నారు.

-ఆదిత్యలక్ష్మి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ, శ్రీకాకుళం

ఏర్పాటుపైనే దృష్టి

ప్రభుత్వం యూనిట్లు కేటాయించింది. బ్యాంకులు రుణాలు ఇచ్చేందుకు ముందుకు వస్తున్నాయి. రాయితీ నిధులు కార్పొరేషన్ ద్వారా జమ చేస్తున్నాం. లబ్ధిదారుల ఎంపిక పూర్తయితే గ్రౌండింగ్‌పై దృష్టి పెడతాం. గతేడాది మంజూరైన రుణాలకు సంబంధించి గ్రౌండింగ్ యుద్ధ ప్రాతిపదినక చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

-రాజారావు, బీసీ కార్పొరేషన్ ఈడీ, శ్రీకాకుళం

'కాంట్రాక్టు లెక్చరర్ల క్రమబద్ధీకరణకు మంత్రి లోకేశ్ హామీ'

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: కాంట్రాక్టు లెక్చరర్ల క్రమబద్ధీకరణకు మంత్రి నారా లోకేశ్‌బాబు హామీ ఇచ్చినట్లు తెలుగునాడు రాష్ట్ర ప్రభుత్వ కళాశాలల కాంట్రాక్టు లెక్చరర్ల అసోసియేషన్ వ్యవస్థాపకులు డి. లక్ష్మునాయుడు తెలిపారు. ఆదివారం నగరంలోని ఏడు రోడ్ల కూడలి సమీపంలో తెలుగునాడు కాంట్రాక్టు లెక్చరర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే క్యాబినెట్ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని మంత్రి లోకేశ్‌బాబు హామీ ఇచ్చారని తెలిపారు. ఈ సమావేశంలో యూనియన్ నాయకులు ఎస్. రవికుమార్, కె.శ్రీనివాస్ యాదవ్, కె.నర్సింగరావు, వేణుగోపాల్, ఠాగూర్, శేషగిరి, రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

వంశధార, కొవ్వాడ పనులపై దృష్టి పెట్టండి

ఇంధన శాఖ మంత్రి కిమిడి కళా వెంకటరావు

గుజరాతీపేట(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: వంశధార, కొవ్వాడ పనులపై దృష్టి సారించాలని రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి కిమిడి కళావెంకటరావు జాయింట్ కలెక్టర్ చక్రధర్‌బాబును కోరారు. ఆదివారం స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో విడిది చేసిన ఆయన జేసీతో మాట్లాడుతూ వచ్చే ఏడాది జనవరి 5వ తేదీ నాటికి వంశధార పనులు పూర్తి చేయాలన్నది రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి ఆశయమని అన్నారు. రాష్ట్రంలో పోలవరం ప్రాజెక్టుతో సహా వంశధార ప్రాజెక్టును ప్రాధాన్యతా జాబితాలో చేర్చి ప్రతి సోమవారం సమీక్షిస్తున్నారని తెలిపారు. నిర్వాసితుల సమస్యలను సామరస్యంగా పరిష్కరించాలని సూచించారు. నిర్వాసితుల కోసం ప్రత్యేక పథకం కింద ఇప్పటికే రూ.421 కోట్లను ప్రభుత్వం విడుదల చేసిందని, అర్హులైన వారు ఉంటే నిబంధనలకు అనుగుణంగా పరిశీలించాలని తెలిపారు. కొవ్వాడ టౌన్‌షిప్, తదితర పనులపై దృష్టి పెట్టాలని కోరారు. ఈ సందర్భంగా జేసీ వంశధార ప్రాజెక్టు ప్రాంతాల్లో తనతో పాటు జిల్లా ఎస్పీ త్రివిక్రమవర్మ చేపట్టిన చర్యలను మంత్రికి వివరించారు.



ఎస్పీ త్రివిక్రమవర్మ, జేసీ చక్రధర్‌బాబులతో మాట్లాడుతున్న మంత్రి కళావెంకటరావు

నలుగురు తహసీల్దార్ల నియామకం

ముగ్గురు ఉప తహసీల్దార్లకు అడహాక్ పదోన్నతి

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: జిల్లాలో నలుగురు తహసీల్దార్లను నియమిస్తూ జిల్లా కలెక్టర్ కె. ధనంజయరెడ్డి ఆదివారం ఉత్తర్వులను జారీ చేశారు. అదేవిధంగా ముగ్గురు ఉప తహసీల్దార్లకు అడహాక్ పదోన్నతి కల్పిస్తూ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. పాతపట్నం తహసీల్దార్‌గా డ్వామా పరిపాలనాధికారి పి. వేణుగోపాల్‌ను నియమించారు. సంతకవిటి తహసీల్దార్‌గా గార సురేశ్, డ్వామా పరిపాలనాధికారిగా జె. గోపాలరావు, ఆమదాలవలస తహసీల్దార్‌గా కె.బాబ్జీరావులను నియమించారు. అడహాక్ పదోన్నతులు పొందిన వారిలో వి.శ్యామలను కలెక్టర్ కార్యాలయంలోని బి-విభాగ పర్యవేక్షకులుగా నియమించారు. బి. రాజమోహన్‌ను కలెక్టర్ కార్యాలయంలోని సి-విభాగ పర్యవేక్షకులు గాను, బూర్జ తహసీల్దార్‌గా కిరణ్‌కుమార్‌ను నియమిస్తూ ఉత్తర్వులను ఇచ్చారు. అదేవిధంగా సెలవులో ఉన్న 14 మంది వీఆర్వోలకు స్థానాలను కేటాయించారు.

ఆదిత్య దర్శనం

● అరసవల్లి శ్రీసూర్యనారాయణస్వామికి సోమవారం వేకువ జామున 5 గంటలకు సుప్రభాత సేవ, అనంతరం ఉషఃకాలార్చన, మంత్రపుష్పం, బాలభోగం, నిత్యపూజలు. ● 6 గంటల నుంచి భక్తులు సర్వ దర్శనం. ● 7.30 నుంచి 11.30 గంటల వరకు ఆర్జిత సేవలు. ● 8 నుంచి ఒంటి గంట వరకు సూర్య నమస్కార సేవ. ● స్వామి క్షేత్ర పాలకులైన శ్రీభువనేశ్వరి సహిత రామలింగేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు, అర్చనలు, క్షీరాభిషేకం. ● నవగ్రహ మంటపంలో నవగ్రహాలకు నిత్యార్చనలతో పాటు చంద్రునికి ప్రత్యేక అర్చనలు, అభిషేకాలు ● మధ్యాహ్నం 12 గంటల నుంచి నిత్యాన్నదానం. ● ఒంటి గంట నుంచి స్వామికి మహారాజభోగం. ● మధ్యాహ్నం రెండు గంటల నుంచి 3.30 గంటల వరకు స్వామి వారి పవళింపు సేవ. ● సాయంత్రం 6 గంటలకు మంత్రపుష్పం, నీరాజనం, మహా హారతి. ● రాత్రి 8 గంటలకు స్వామికి పవళింపు సేవ.

–న్యూస్‌టుడే, అరసవల్లి

శ్రీకూర్మం దేవస్థానంలో పూజలు

● సోమవారం ఉదయం 6 గంటలకు శ్రీకూర్మనాథునికి సుప్రభాత సేవ, నిత్యాభిషేకం, నిత్యార్చన, ప్రాబోధిక, తిరువారాధన, మంగళాశాసనం, బాలభోగం, సర్వదర్శనం ● మధ్యాహ్నం 12 గంటలకు రాజభోగం, సర్వదర్శనం, ● సాయంత్రం 7.30 గంటలకు నిత్యతిరువారాధన, మంగళాశాసనం, ● రాత్రి 8 గంటలకు పవళింపు సేవ. –గార, న్యూస్‌టుడే

శ్రీముఖలింగేశ్వర దర్శనం

సోమవారం వేకువజామున 5 గంటలకు సుప్రభాత సేవ, ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు సర్వదర్శనం, ఆ సమయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, మధ్యాహ్నం 12.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు అన్నభోగం, మధ్యాహ్నం ఒంటి గంట నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కవాటబంధనం, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు సర్వదర్శనం, సాయంత్రం 5.30 గంటలకు నీరాజనం, వంశధార నదికి హారతి, సాయంత్రం 6 గంటల నుంచి శివ సహస్ర నామస్తోత్ర పారాయణం, క్షీరాన్నభోగం, మంత్ర పుష్పం, రాత్రి 8 గంటలకు పవళింపు సేవ.

–న్యూస్‌టుడే, (శ్రీముఖలింగం) జలుమూరు

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: స్పెషల్ ఆరాధన శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా ద్వారకలోని శ్రీకృష్ణ ఆలయ విశేషాలు, బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖ శర్మ ప్రత్యేక ప్రవచనం 'శ్రీకృష్ణ శరణంమమ', **06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: స్పెషల్ శుభమస్తు:** అనుకున్నపనులు జయప్రదం కావాలంటే శ్రీకృష్ణుడిని ఎలా పూజించాలి...? బ్రహ్మశ్రీ చాగంటి విశేష ప్రవచనం? **08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: ఆడుతూ పాడుతూ...** (శ్రీకాంత్, గాయత్రి).

మధ్యాహ్నం

12-00: స్పెషల్ అభి'రుచి': ఘుమఘుమలు 'గసగసాలరైస్', మీచేతివంట **'మూంగ్‌దాల్ కోఫ్తాకర్రీ', 'కొబ్బరి పెసరపొంగలి',** జస్ట్ ఎమినిట్ **'పల్లీపోహ'** తయారు చేసే విధానం. ఇంటింటి వంటింటి చిట్కాలు.., **01-00: స్టార్ మహిళ** (మెగా గేమ్ షో), **02-00: అభిషేకం** (డైలీ సీరియల్), **02-30: అత్తారింటికి దారేది** (డైలీ సీరియల్), **03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2)** (డైలీ సీరియల్), **03-30: ఆడదే ఆధారం** (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: **వసంతం**(డైలీ సీరియల్), **04-30: ఢీ 10** (సుప్రీండాన్స్‌షో) (రిపీట్), **06-00: శ్రీభాగవతం** (భక్తిరసాత్మక దృశ్యకావ్యం) (డైలీ సీరియల్), **06-30: ఒకరికి ఒకరు** (డైలీ సీరియల్).

రాత్రి

07-00: **సావిత్రి** (డైలీ సీరియల్), **07-30: మనసు మమత** (డైలీ సీరియల్), **08-00: స్వాతి చినుకులు** (డైలీ సీరియల్), **08-30: నా పేరు మీనాక్షి** (డైలీ సీరియల్), **09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఆలీతో సరదాగా:** హీరోయిన్ రకుల్‌ప్రీత్‌సింగ్‌తో.., **10-30: సినీవారం:** (స్పెషల్ ప్రోగ్రాం).

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 మైకేల్ మదన్ కామరాజు రిపీట్
01:15 ది బ్రేకప్ కన్సల్టెంట్ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యో రామ రిపీట్
03:30 హంగామా రిపీట్
సాయంత్రం
04:30 నా షో నా ఇష్టం
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 ఈ-జంక్షన్
09:00 పటాస్
09:30 అల్లరే అల్లరి
10:00 సరదాగా కాసేపు
10:30 తారక్ మామా అయ్యో రామ రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

★ మానస (ఉ. 6:00, సా. 6.00, రా. 11.00)
★ డా.ఈటీవీ – (ఉ. 6:30, 11:00, మ. 3:30, సా. 7:30)
★ యోగమంత్ర (ఉ. 7:00, సా.5:30, రా. 11:30)
★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)
★ అమృతం (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
★ హెల్దీ & టేస్టీ – (ఉ. 8:30, మ. 01:00, రా. 8:30)
★ ఆరోగ్యమస్తు (ఉ. 9:00, మ. 03:00, సా. 4:00, రా. 9:00)
★ ఆయుష్ (ఉ. 9:30)
★ లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ (ఉ. 10:00)
★ అందరికి ఆరోగ్యం (ఉ.10:30)
★ విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)
★ హెల్దీ డయాబెటిక్ - (మ. 1:30)
★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్ (మ. 2:00, రా. 7:00)
★ బాడీ మైండ్ & సోల్– అంతరంగం (మ. 2:30, రా. 9:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: ముద్దమందారం (ప్రదీప్, పూర్ణిమ), 10-00: మార్నింగ్ షో: గోవుల గోపన్న (ఏఎన్నార్), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: శ్రీవారికి ప్రేమలేఖ (నరేశ్, పూర్ణిమ), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: అనుబంధం (ఏఎన్నార్, సుజాత), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: శ్రీకృష్ణావతారం (ఎన్టీఆర్), 10-00: సెకండ్‌షో: అమాయకుడు కాదు అసాధ్యుడు (కృష్ణ).

ఈటీవీ అభిరుచి

కృష్ణాష్టమి స్పెషల్

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - కోవా ఉండల పాయసం & చుక్కకూర పెరుగు వడలు, **ఉ.6.30: టేస్ట్ ఆఫ్ ఇండియా** - తిల్ గుల్ వాడి & మటర్ కారాంజీ, **ఉ.7.00: వావ్ ఏమి రుచి** – టమోట సాస్ & ఇటాలియన్ పాస్తా, **ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో** – అంజీర్ కొబ్బరి బర్ఫీ & పప్పు చెక్కలు, **ఉ.9.30: మమ్మీస్ కిచెన్** – రాగి లడ్డులు, **ఉ.9.45:** ప్రముఖ గేయ రచయిత **రఘు కుంచె తో** "చట్‌పట్" – జామకాయ పచ్చడి, **ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు** – బ్రౌన్ రైస్ కిరాన్, **ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ** – రాగి కుడుములు, **ఉ.11.30, రా.8:00: బాబాయ్ హోటల్** - వెన్న ఉండలు & శ్రీ ఖండ్, **మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా** - అంజీర్ ఆల్మండ్ కి కట్లీ, **మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్** – అటుకుల ప్రసాదం విత్ జబర్దస్త్ ఆర్టిస్ట్ నిహాంత్, **మ.12.30, రా.8.45: "కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్** - ధనియ బర్ఫీ, **మ.12.45: సూప్స్ & స్టార్టర్స్** - అరికెల పాయసం, **మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి (స్కివర్స్ స్పెషల్)** – చికెన్ పెప్పర్ స్కివర్స్ & ఫ్లావర్డ్ యోగర్ట్ అసోర్టెడ్ వెజిటబుల్స్, **మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్)** ఓట్స్ పాయసం, **మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్** – ట్రెస్ లిచి, **మ.2.15, రా.10.30: చెఫ్స్ స్పెషల్** – మెంతి పులిహోర, **మ.2.30: చోటా షెఫ్** – స్వీట్ పోహా, **మ.3.15: ఈవారం** – మిక్డ్స్ రవ్వ కిచిడి, **సా.5.15: స్నాక్స్** – చిట్టి ఆవడలు.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతీ, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ కృష్ణాలయం, ఉడిపి, కర్ణాటక, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతీ!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ కృష్ణాలయం, ఉడిపి, కర్ణాటక, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 14-08-2017

SVBC TTD

ఉదయం: 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం - నిత్య పూజలివిగో, 07-00 విష్ణు సహస్రనామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (తోమాలసేవ), 08-00 శతమానం భవతి, 08-30 పూజకు వేళాయే - శివుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీత మాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 గోపాలుడే గోవిందుడు, 03-30 విష్ణుపురాణం, **సాయంత్రం:** 04-30 శ్రీమహాలక్ష్మి వైశిష్ట్యం - మైలవరపు శ్రీనివాసరావు, 05-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుమల + ప్రత్యేక వార్తలు, అళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + శివపంచాక్షరి + లింగాష్టకం, 08-00 భక్తిచైతన్యం, 08-30 మహాలక్ష్మి వైభవం - చాగంటి, 09-00 శ్రీకృష్ణ ఆలయ వైభవం, 09-30 శ్రీ కృష్ణతత్వం - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 శ్రీకృష్ణ జయంతి - వద్దిపర్తి.

భక్తి TV

ఉదయం: 06-00 శ్రీశివసహస్రం, 06-30 నమకంచమకం, 07-00 అర్చన, 07-30 శ్రావణసోమవార వైభవం (లైవ్), 08-00 పుణ్యక్షేత్రం, 08-30 లక్ష్మీవైభవం, 09-00 సంపూర్ణ రామాయణం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శివస్తోత్రం, 05-30 శ్రీశివసహస్రం, 06-00 నమకంచమకం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృతకలశం, 08-00 భజరే నందబాలం, 08-30 హరే రామ.. హరే కృష్ణ, 09-00 శ్రీకృష్ణతత్వం, 09-30 ద్వారక వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

Z తెలుగు

ఉదయం: 07-30 ఓంకారం, 08-00 సినిమా: **తడాఖా,** 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్‌రష్, 01-00 బతుకు జట్కాబండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమభాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: బాబు బంగారం.

maa

ఉదయం: 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 రాశి ఫలాలు, 08-30 ఫన్‌టైమ్, 09-00 సినిమా: **చూడాలని ఉంది, మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 సంసారం ఒక చదరంగం, 02-00 కుంకుమపువ్వు, 02-30 బిగ్‌బాస్ రిపీట్, **సాయంత్రం:** 04-00 బిగ్‌బాస్ రిపీట్, 05-30 ఓకే జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్‌బాస్, 10-30 బిగ్‌బాస్ రిపీట్.

GEMINI

ఉదయం: 06-00 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: **మేజర్ చంద్రకాంత్, మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావు (రిపీట్) 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 నాగిని 2 (రిపీట్), 03-00 సినిమా: శౌర్యం, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని 2, 08-00 నువ్వునాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు. 10-00 సినిమా: **పటాస్.**

HBO SIMPLY THE BEST.

ఉదయం: 06-00 ఎనీగివెన్ సన్‌డే, 08-22 ఎంపైర్ ఆఫ్ ది సన్, 11-04 10000 బీసీ, 12-59 విస్కీ ట్యాంగో ఫాక్స్‌ట్రాట్, **మధ్యాహ్నం:** 12-14 గెట్ స్మార్ట్, 02-47 కుంగ్ ఫూ పాండా, **సాయంత్రం:** 04-21 13 అవర్స్, **రాత్రి:** 09-00 మిషన్ ఇంపాజిబుల్ రోగ్ నేషన్, 11-22 షావొలిన్ సాకర్.

సమస్యాత్మక కలుపు మొక్క.. 'పార్థీనియం' నివారణ

పార్థీనియం(వయ్యారిభామ) ఒక హానికరమైన సమస్యాత్మక కలుపు మొక్క. దీనిని కాంగ్రెస్ గడ్డి, క్యారట్‌గడ్డి, నక్షత్రగడ్డి అని కూడా పిలుస్తారు. ఇది ఏకవార్షిక మొక్క. వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉంటే నెల రోజుల్లో పుష్పించే దశకు చేరుకుంటుంది. దీని పుష్పాలు తెల్లగా ఉంటాయి. ఒక్కో పార్థీనియం మొక్క దాదాపు 10-50 వేల వరకు విత్తనాలను ఉత్పత్తి చేస్తుంది. ఈ మొక్క మనుషులకు, జంతువులకు, మొక్కలకు హాని చేస్తుంది. పంట పొలంలో 40 శాతం దిగుబడిని, పశుగ్రాస పంటలలో 70 శాతం దిగుబడిని తగ్గిస్తుంది. ఈ మొక్క వేర్ల నుంచి స్రవించే కొన్ని రకాల రసాయనాలు పైరు మొక్కలను పెరగనీయక దిగుబడిని తగ్గిస్తాయి. పార్థీనియం ఉత్పత్తి చేసే పుప్పొడి టమాట, వంగ, మిరప, మొక్కజొన్న పుష్పాలపై పడినప్పుడు వాటిలో ఫలోత్పత్తి ఆగిపోతుంది. ఈ మొక్క కొన్ని రకాల వైరస్‌లకు ఆశ్రయమిస్తూ పంట మొక్కలలో వివిధ రకాల వ్యాధులు వ్యాప్తి చెందడానికి కారణమవుతుంది. పార్థీనియం వలన మనుషుల్లో శ్వాసకోశ వ్యాధులు(ఉబ్బసం), ఆకులు చర్మానికి రాసుకుంటే తామర వంటి వ్యాధులు వస్తాయి. ఇది పశువుల ఆరోగ్యాన్ని కూడా దెబ్బతీస్తుంది. పార్థీనియం మొక్కలతో కలిసిన గడ్డిని పశువులు తినడం వలన పాల నాణ్యత దెబ్బతింటుంది. సామాజిక ఆరోగ్య భద్రత దృష్ట్యా పార్థీనియం వంటి సమస్యాత్మక కలుపు మొక్కలను సమర్థవంతంగా నిర్మూలించడం అవసరం మాత్రమే కాదు, సామాజికంగా ఇది మనందరి బాధ్యత. కాబట్టి రైతులు, కాలనీ వాసులు, మున్సిపాలిటీలు, ప్రభుత్వేతర సంస్థలు తమవంతు కృషి చేసి పార్థీనియం కలుపు వల్ల కలిగే దుష్ఫలితాలపై ప్రజల్లో అవగాహన కల్పించి సామూహికంగా పార్థీనియం కలుపు నిర్మూలన చర్యలు చేపట్టాలని ఆమదాలవలస కృషి విజ్ఞాన కేంద్ర ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ డి.చిన్నంనాయుడు తెలిపారు. భౌతిక, రసాయనిక, జీవనియంత్రణ యాజమాన్య పద్ధతులన్నింటిని సమన్వయపర్చి ఉపయోగించడం ద్వారా పార్థీనియంను సమర్థవంతంగా నిర్మూలించవచ్చు.

భౌతిక పద్ధతులు

పార్థీనియంను పూతకు రాకముందే పీకివేసి కంపోస్టు తయారు చేయవచ్చు. పూతకు వచ్చిన తర్వాత పీకిన మొక్కలను తగులబెట్టి విత్తన వ్యాప్తిని నిరోధించాలి.



ఆకులను తొలుస్తున్న జైగోగ్రామా బైకొలరేటా పురుగులు

● పంటమార్పిడి పాటించాలి. బంతితో పంట మార్పిడి చేస్తే తర్వాత వేసే పైరులో పార్థీనియం ఉధృతి తక్కువగా ఉంటుంది.

● పంట పొలాల్లోను, ఉద్యాన తోటల్లోనూ వేసవిలో లోతుదుక్కులు చేసుకుంటే పార్థీనియం విత్తనాలు ఎండ వేడిమికి మొలకెత్తే శక్తిని కోల్పోయి కలుపు ఉధృతి తగ్గుతుంది.

జీవ నియంత్రణ పద్ధతులు: 'జైగోగ్రామా బైకొలరేటా' అనే పెంకు పురుగులు, పార్థీనియం మొక్కలను విపరీతంగా తింటాయి. ఈనెలు మాత్రమే వదిలి పూర్తిగా ఆకులనుతినే ఈ పెంకు పురుగులకు పార్థీనియం కలుపు నివారణలో ఎంతో ప్రాధాన్యం ఉంది. ఒక ఆడ పెంకు పురుగు 1500-1800 గుడ్లు పెడుతుంది. పెట్టిన గుడ్లు నాలుగైదురోజులలో పొదగబడి పిల్ల పురుగులు బయటకు వస్తాయి. పిల్ల పురుగులు కూడా ఆకులను విపరీతంగా తింటాయి. ఈ పెంకు పురుగులు వర్షాకాలంలోనే (జూన్ నుంచి అక్టోబరు వరకు) పార్థీనియంపై కనబడతాయి. ప్రతి మొక్కకు సుమారు 20-30 పురుగులు ఉండి ఒక మొక్క నుంచి వేరొక మొక్క మీదకు పోతాయి. పార్థీనియం కలుపు నివారణ ఈ పురుగువల్ల ఎక్కువగా జరగడానికి అవకాశముంది. కాబట్టి రైతాంగం ఈ పురుగులను కలుపు మొక్కపై గమనిస్తే వాటిని అలాగే పెరగడానికి అవకాశమివ్వాలి. ఎలాంటి పురుగుమందులు చల్లకూడదు.

రసాయనిక పద్ధతులు: ఈ పద్ధతిలో పార్థీనియాన్ని తాత్కాలికంగా మాత్రమే నిరోధించగలం. రసాయనాలు వాడడం వలన పరిసరాల కాలుష్యం పెరుగుతుంది. కాబట్టి సాధ్యమైనంత వరకు జనావాసాల్లో పార్థీనియం నిర్మూలనకు, రసాయన కలుపునాశన మందులను వాడకపోవడమే మంచిది లేదా తక్కువ మోతాదులో వాడాలి. పైరు లేని ఖాళీ భూములలో పార్థీనియం కలుపు నివారణకు 10 మి.లీ. గ్లైఫోసేట్ కలుపు మందును, లీటరు నీటికి చొప్పున కలిపి గాని లేదా 'పారాక్వాట్' 5-7 మి.లీ. లీటరు నీటికి కలిపి ఎకరా విస్తీర్ణానికి 200-250 లీ. మందు ద్రావణం మొక్కలు బాగా తడిచేటట్లు పిచికారీ చేయాలి.

● మొక్కజొన్న, జొన్నవంటి పంటల్లో పార్థీనియం కలుపు నివారణకు విత్తిన వెంటనే 'అట్రాజిన్' అనే కలుపు మందు ఒక కిలో 200 లీ. నీటిలోకలిపి, ఎకరావిస్తీర్ణంలో పిచికారీ చెయ్యాలి.

● పశుగ్రాస పంటల్లో పార్థీనియం కలుపు నివారణకు 3 గ్రాముల 'మెట్రిబుజిన్' కలుపు మందును లీటరు నీటికి చొప్పున కలిపి 20-25 రోజుల మధ్య పిచికారీ చెయ్యాలి.

– న్యూస్‌టుడే, శ్రీకాకుళం (వ్యవసాయం)



ఆధునిక కాలంలో సార్వభౌమ దేశాలన్నింటిలోనూ కేంద్ర బ్యాంక్‌ను ఒక ముఖ్య ద్రవ్య సంస్థగా భావిస్తున్నారు. ఆ దేశాల్లో జరిగే అన్ని బ్యాంకింగ్ కార్యకలాపాలను అది నియంత్రిస్తుంది. దేశ ఆర్థిక విధానాలను అమలు పరచడంలో కేంద్ర బ్యాంకు ప్రముఖ పాత్ర వహిస్తుంది. మన దేశంలో స్వాతంత్ర్యానంతరం ప్రణాళికాబద్ధమైన ఆర్థికాభివృద్ధిని త్వరితగతిన సాధించడానికి ప్రభుత్వ స్వాధీనంలో ఉండే కేంద్ర బ్యాంక్ అవసరమని భావించి, ఆర్‌బీఐని ఏర్పాటు చేశారు.

ప్రతిభ

అంతిమ రుణదాత ఎవరు...?

జనరల్ స్టడీస్
ఇండియన్ ఎకానమీ



రచయిత
-సి.హెచ్.వెంకట్ రెడ్డి
అసిస్టెంట్ ప్రొఫెసర్

భారత రిజర్వ్ బ్యాంక్, ద్రవ్య విధానం

ఆర్థిక వ్యవస్థ ఉత్పాదక రంగంలో అవసరమైన పెట్టుబడులను పొదుపు ద్వారా సమీకరించడంలో బ్యాంకులు కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఆర్థిక వ్యవస్థలోని వివిధ రంగాలకు అవసరమైన పెట్టుబడులను అందించడానికి వాణిజ్య బ్యాంకులు పరపతిని సృష్టిస్తున్నాయి. ఈ ప్రక్రియలో అప్పుడప్పుడు వ్యాపార కార్యకలాపాల్లో వచ్చే ఒడిదొడుకుల ఫలితంగా వ్యాపార చక్రాలు ఏర్పడతాయి. ద్రవ్యోల్బణం, నిరుద్యోగ సమస్యలు కూడా తలెత్తుతాయి. ధరల స్థాయిల్లోని ఒడిదొడుకులను అదుపులో పెట్టడానికి పరపతి, ద్రవ్య పరిమాణాలను నియంత్రించడం అవసరం. కాగితపు ద్రవ్యం, దాని మార్పిడి రేటును స్థిరీకరించడం కూడా అవసరం. తద్వారా మొత్తం బ్యాంకింగ్ వ్యవస్థ, ద్రవ్య వ్యవస్థ చివరికి ఆర్థికాభివృద్ధికి దారితీయాలి. దీన్ని సాధించడానికి, బ్యాంకింగ్ వ్యవస్థను నియంత్రించడానికి అధికారం కలిగి ఉన్న అత్యున్నత సంస్థ అవసరం. భారతదేశంలో భారత రిజర్వ్ బ్యాంక్ అనే కేంద్ర బ్యాంకు ఈ కార్యకలాపాలను నిర్వహిస్తుంది.

పుట్టు పూర్వోత్తరాలు

మొట్టమొదటి కేంద్ర బ్యాంక్ 1656 లో స్వీడన్ రిక్స్ బ్యాంకు స్థాపనతో మొదలైనా, కేంద్ర బ్యాంక్ అనే భావన ఈ మధ్యకాలంలో బాగా ప్రసిద్ధి చెందింది. 1694 లో స్థాపించిన 'బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్' ఒక కేంద్ర బ్యాంక్ నిర్వహించాల్సిన అన్ని విధులను నిర్వహించింది. బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్‌ను అనుసరించి 19 వ శతాబ్దంలో యూరప్‌లో మరెన్నో కేంద్ర బ్యాంకులు పుట్టుకొచ్చాయి.

1800 లో స్థాపించిన 'బ్యాంక్ ఆఫ్ ఫ్రాన్స్' దేశ ఆర్థిక వ్యవస్థకు సంబంధించిన అన్ని కార్యకలాపాలను నిర్వహించింది. బ్యాంక్ ఆఫ్ నెదర్లాండ్స్‌ను 1814 లో, 'బ్యాంక్ ఆఫ్ రష్యా'ను 1860 లో ఏర్పాటు చేశారు. దేశీయ ద్రవ్య పద్ధతిని క్రమపరచడానికి 1882 లో 'బ్యాంక్ ఆఫ్ జపాన్'ను స్థాపించారు. 'ఇటలీ సెంట్రల్ బ్యాంకు' 1893 లో ఏర్పడగా, స్విస్ జాతీయ బ్యాంకు 1907 లో స్థాపితమైంది. ప్రపంచంలో అతి పెద్ద పెట్టుబడిదారీ దేశమైన అమెరికాలో 'ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్'ను 1913 లో, కెనడాలో 1934 లో స్థాపించారు.

1920 లో బ్రెస్సెల్స్‌లో జరిగిన అంతర్జాతీయ విత్త సమావేశంలో కేంద్ర బ్యాంకు లేని దేశాల్లో వీలైనంత తొందర్లో కేంద్ర బ్యాంకులను స్థాపించాలని తీర్మానించారు. దీనికి అనుగుణంగా చాలా దేశాల్లో కేంద్ర బ్యాంకులను స్థాపించారు.

కేంద్ర బ్యాంకు నిర్వచనం

కేంద్ర బ్యాంకు నిర్వచనం అది నిర్వహించే విధులను అనుసరించి ఉంటుంది. కేంద్ర బ్యాంకు విధులు వివిధ దేశాల్లో వివిధ రకాలుగా ఉంటాయి. ఒకే దేశంలో వివిధ కాలాల్లో వివిధ రకాలుగా ఉంటాయి. అందువల్ల కేంద్ర బ్యాంకుకు అందరికీ ఆమోదయోగ్యమైన నిర్వచనాన్ని ఇవ్వడం కష్టం.

- కేంద్ర బ్యాంకు ప్రధానమైన విధి స్థిరత్వాన్ని కాపాడటం. అంటే ద్రవ్య ప్రవాహాన్ని నియంత్రించడం. - కిష్, ఎల్‌కిన్
- ప్రజల శ్రేయస్సు దృష్ట్యా ఆర్థిక వ్యవస్థలోని ద్రవ్య పరిమాణాల పెరుగుదల, తరుగుదలను అజమాయిషీ చేయడం కేంద్ర బ్యాంకు ముఖ్య విధి - కెంట్
- కేంద్ర బ్యాంకు అనేది వాణిజ్య బ్యాంకులకు అంతిమంగా రుణాలిచ్చి ఆదుకునే వ్యవస్థ - హాత్రే
- ద్రవ్య విధానాన్ని అమలు పరచడం కేంద్ర బ్యాంకు ముఖ్యవిధి - సేయర్స్
- కేంద్ర బ్యాంకు ద్రవ్య, బ్యాంకింగ్ నిర్మాణంలో శిఖరం ఆక్రమిస్తున్న బ్యాంకు. ఇది కరెన్సీ నోట్లను జారీ చేయడంలో గుత్తాధిపత్యాన్ని కలిగి ఉండటంతోపాటు అంతిమ రుణదాతగా వ్యవహరిస్తుంది - డికాక్

భారత రిజర్వ్ బ్యాంక్

* భారతదేశ కేంద్ర బ్యాంక్ రిజర్వ్ బ్యాంక్. దీన్ని RBI చట్టం 1934 కు అనుగుణంగా 1935 ఏప్రిల్ 1 న రూ.5 కోట్ల మూలధనంతో వాటాదార్ల బ్యాంకుగా (Share holders bank) స్థాపించారు.
* 1949 జనవరి 1 న రిజర్వ్ బ్యాంక్‌ను జాతీయం చేశారు. ప్రారంభంలో రిజర్వ్ బ్యాంక్ కేంద్ర కార్యాలయం కలకత్తాలో ఉండేది. 1937 లో దీన్ని శాశ్వతంగా ముంబయికి మార్చారు. సమర్థవంతంగా విధులను నిర్వహించడానికి వీలుగా కోల్‌కతా, దిల్లీ, బెంగళూరు, నాగ్‌పూర్, చెన్నై, హైదరాబాద్, పట్నా నగరాల్లో శాఖలను ఏర్పాటు చేశారు. రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు. నలుగురికి మించకుండా ఉపగవర్నర్లు ఉంటారు. ఆర్‌బీఐ ప్రస్తుత గవర్నర్ ఉర్జిత్ పటేల్.

ఆర్‌బీఐ లక్ష్యాలు

ఎ) కరెన్సీని క్రమబద్ధం చేయడం
బి) ఆర్థిక వ్యవస్థలో ద్రవ్య స్థిరత్వాన్ని, సుస్థిరతను సాధించడం
సి) పటిష్ఠమైన ద్రవ్య విధానాన్ని అమలుపరుస్తూ, పరపతిని నియంత్రించడం ద్వారా ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడం.
డి) దేశంలో వాణిజ్య బ్యాంకులకు స్నేహితుడిగా, తత్వవేత్తగా, మార్గదర్శకుడిగా వ్యవహరించడం.
ఇ) దేశవ్యాప్తంగా ఒకే రీతిలో పరపతి విధానాన్ని అమలు చేయడం.
ఎఫ్) దేశ ఆర్థిక, కోశ విధానాల్లో ప్రభుత్వానికి సలహాదారుగా వ్యవహరించడం.

ఆర్‌బీఐ విధులు

ఆదర్శమైన ఒక కేంద్ర బ్యాంక్ నిర్వహించే అన్ని ప్రాచీన, ఆధునిక విధులను భారత రిజర్వ్ బ్యాంక్ నిర్వహిస్తుంది. భారత రిజర్వ్ బ్యాంక్ చట్టం 1934 ప్రకారం ఆర్‌బీఐ ఈ కింది విధులను నిర్వహిస్తుంది.

1. ద్రవ్యాన్ని ముద్రించి, చలామణీ చేసే గుత్తాధిపత్యం:

భారత రిజర్వ్ బ్యాంక్ చట్టం 1934 సెక్షన్ 22 ప్రకారం కరెన్సీ నోట్లను ముద్రించే గుత్తాధిపత్య అధికారం భారత రిజర్వ్ బ్యాంకుకు ఉంటుంది. రెండు రూపాయల కరెన్సీ నుంచి రూ.2 వేల నోట్ల వరకు ఆర్‌బీఐ ముద్రించి, పంపిణీ చేస్తుంది.

* ఒక రూపాయి నోటు, ఒక రూపాయి నాణేలను భారత ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వ శాఖ జారీ చేసినా, వాటి పంపిణీ బాధ్యత మాత్రం ఆర్‌బీఐదే.
* 1956 కు ముందు ఆర్‌బీఐ కరెన్సీ నోట్ల జారీకి అనుపాత నిల్వల పద్ధతిని పాటించింది. 1956 లో అనుపాత నిల్వల పద్ధతిని రద్దు చేసి, 'కనిష్ఠ నిల్వల పద్ధతి' (Minimum Reserve System) ప్రవేశపెట్టింది.
* కరెన్సీ జారీకి రూ. 400 కోట్లు కనీస నిల్వలుగా నిర్ణయించారు. ఇందులో రూ.200 కోట్ల మేర బంగారం, రూ.200 కోట్ల విదేశీ మారక ద్రవ్యం ఉండాలి. 1957 లో కరెన్సీ నిల్వల పరిమాణాన్ని రూ.400 కోట్ల నుంచి రూ. 200 కోట్లకు తగ్గించారు. ఇందులో రూ. 115 కోట్ల మేరకు బంగారం నిల్వలు, రూ. 85 కోట్ల మేరకు విదేశీ మారక ద్రవ్యం ఉండాలి.

2. ప్రభుత్వ బ్యాంకు:

ఆర్‌బీఐ నిర్వహించే రెండో ముఖ్య విధి- ప్రభుత్వ బ్యాంకుగా వ్యవహరించడం. కేంద్ర ప్రభుత్వానికి, జమ్మూ కశ్మీర్ రాష్ట్రాన్ని మినహాయించి మిగిలిన అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రభుత్వ బ్యాంకుగా, ప్రభుత్వ ఏజెంటుగా ఇది వ్యవహరిస్తుంది. ఆర్థిక, ద్రవ్య విధానాల విషయాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సలహాదారుగా ఉంటుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తరపున రుణాలను స్వీకరిస్తుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు 90 రోజుల కాలపరిమితితో స్వల్పకాలిక రుణాలను మంజూరు చేస్తుంది. వీటిని 'వేస్ అండ్ మీన్స్' అడ్వాన్స్ అంటారు. కొన్ని అత్యవసర పరిస్థితుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఓవర్ డ్రాఫ్టు సౌకర్యాన్ని కూడా కల్పిస్తుంది.

3. బ్యాంకులకు బ్యాంకు:

వాణిజ్య బ్యాంకులకు నాయకత్వం వహించి, వాటి కార్యకలాపాలను నియంత్రిస్తుంది. వాణిజ్య బ్యాంకులు తమ లావాదేవీలను ఎప్పటికప్పుడు ఆర్‌బీఐకి పంపాల్సి ఉంటుంది. ఒక కొత్త బ్యాంకు ఆవిర్భవించాలన్నా, ఒక కొత్త శాఖను ఏర్పాటు చేయాలన్నా వాణిజ్య బ్యాంకులు ఆర్‌బీఐ నుంచి లైసెన్సు పొందాల్సి ఉంటుంది.

4. అంతిమ రుణదాత:

అర్హత కలిగిన బిల్లులను రీ-డిస్కౌంట్ చేయటం ద్వారా గానీ, అర్హమైన సెక్యూరిటీల మీద రుణాలు, అడ్వాన్సుల రూపంలో వాణిజ్య బ్యాంకులు రిజర్వ్ బ్యాంక్ నుంచి ఆర్థిక సహాయం పొందవచ్చు. బ్యాంకింగ్ వ్యవస్థలో సంక్షోభం ఏర్పడే పరిస్థితుల్లో వాణిజ్య బ్యాంకులను ఆదుకోవటానికి ఆర్‌బీఐ అందుబాటులో ఉంటుంది. అందుకే ఆర్‌బీఐని అంతిమ రుణదాత అంటారు.

5. పరపతి నియంత్రణ ద్వారా ఆర్థిక స్థిరత్వం:

వాణిజ్య బ్యాంకులు సృష్టించే పరపతి పరిమాణం ఆర్థిక వ్యవస్థలో ద్రవ్యోల్బణ, ప్రతిద్రవ్యోల్బణానికి దారితీసి ఒడిదొడుకులు ఏర్పడవచ్చు. పరిమాణాత్మక, గుణాత్మక పరపతి నియంత్రణ సాధనాలను ఉపయోగించడం ద్వారా ఆర్‌బీఐ పరపతి నియంత్రణ చేస్తుంది.

6. అంతర్జాతీయ ద్రవ్యనిధుల పరిరక్షణ:

విదేశీ ద్రవ్య వ్యవహారాలన్నీ ఆర్‌బీఐ ద్వారానే నడుస్తాయి. అంతర్జాతీయ చెల్లింపుల శేషంలో ఏర్పడే లోటును పూరించడానికి విదేశీ మారకంగా ఉపయోగించే బంగారు నిల్వలను, విదేశీమారక ద్రవ్య నిల్వలను పరిరక్షించడం ఆర్‌బీఐ విధుల్లో ఒకటి.

7. క్లియరింగ్ హౌస్‌ల నిర్వహణ:

బ్యాంకుల నిత్యావసరాల్లో పనులను సులభతరం చేసే నిమిత్తం కొన్ని ముఖ్య కేంద్రాల్లో ఆర్‌బీఐ క్లియరింగ్ హౌస్‌లను నిర్వహిస్తోంది. క్లియరింగ్ హౌస్‌ల ద్వారా జరిగిన వ్యవహారాల వల్ల ఏయే వాణిజ్య బ్యాంకులు ఎక్కువ రుణాలు ఇస్తున్నాయో ఆర్‌బీఐకి తెలుస్తుంది.

8. పర్యవేక్షక విధులు:

భారతదేశ బ్యాంకింగ్ వ్యవస్థలో రిజర్వ్ బ్యాంకు శిఖరాగ్ర సంస్థ. బ్యాంకింగ్ సంస్థలపై నియంత్రణ, పర్యవేక్షణ ద్వారా డిపాజిటర్ల ప్రయోజనాలను కాపాడుతుంది. ఆర్థిక వ్యవస్థలో మోసపూరిత కార్యకలాపాల నియంత్రణకు అవసరమైన విధివిధానాలను అమలుపరచడం ద్వారా బ్యాంకు నిధులు సమర్థవంతంగా ఆర్థికాభివృద్ధికి ఉపయోగపడేలా చూస్తుంది.

9. అభివృద్ధిపరమైన విధులు:

భారతీయ రిజర్వ్ బ్యాంక్ అనేక అభివృద్ధిపరమైన, ప్రగతి పూర్వకమైన విధులను నిర్వహిస్తుంది. వ్యవసాయ, పారిశ్రామిక రంగాల అభివృద్ధికి, అవస్థాపన సౌకర్యాల కల్పనకు ప్రత్యక్షంగా, పరోక్షంగా అవసరమైన చర్యలను ఆర్‌బీఐ చేపడుతుంది.

* వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి కోసం 1963 లో వ్యవసాయ పునఃవిత్త కార్పొరేషన్‌ను, 1982 లో నాబార్డ్‌ను స్థాపించారు.
* పారిశ్రామికాభివృద్ధి సాధించడానికి 1948 లో భారత పారిశ్రామిక విత్త కార్పొరేషన్‌ను, 1953 లో రాష్ట్ర విత్త కార్పొరేషన్లను, 1964 లో భారత పారిశ్రామిక అభివృద్ధి బ్యాంకు (ఐడీబీఐ), భారతదేశ యూనిట్ ట్రస్ట్ (యూటీఐ)ను ఆర్‌బీఐ స్థాపించింది.

ఆర్‌బీఐ ద్రవ్యవిధానం

ఆర్థిక వ్యవస్థలో ద్రవ్య పరిమాణం ముఖ్యంగా పరపతి రూపంలో బ్యాంకులు సృష్టించే ద్రవ్యం ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతుంది. కానీ, అదే సమయంలో ద్రవ్యోల్బణం, స్పెక్యులేటివ్ కార్యకలాపాలకు, ఆదాయ అసమానతలు పెరగడానికి, వ్యాపార చక్రాలు ఏర్పడటానికి ద్రవ్య పరిమాణం కారణం అవుతుంది. కాబట్టి ఈ సమస్యలను అధిగమించి, నిర్దిష్ట లక్ష్యాలను సాధించడానికి భారత రిజర్వ్ బ్యాంక్ ద్రవ్య విధానాన్ని అమలు చేస్తుంది.

ద్రవ్య విధానం ముఖ్య లక్ష్యాలు:

ఎ) ధరల స్థాయి నియంత్రణ, వ్యాపార చక్రాల నియంత్రణ
బి) సంపూర్ణ ఉద్యోగిత సాధించడం
సి) త్వరిత ఆర్థికాభివృద్ధికి తోడ్పడటం
డి) ఆదాయ అసమానతలు తగ్గించడం
ఇ) విదేశీ మారకపు రేట్ల స్థిరత్వానికి కృషి చేయడం
ఎఫ్) చెల్లింపుల శేషంలో సమతౌల్యం సాధించడం
జి) ప్రాంతీయ సమానాభివృద్ధికి కృషి చేయడం

ద్రవ్య విధాన/ పరపతి నియంత్రణ సాధనాలు

రిజర్వ్ బ్యాంక్ ద్రవ్య పరిమాణం, ఉపయోగాలను నియంత్రించడానికి చేపట్టే విధానాన్నే 'ద్రవ్యవిధానం' అంటారు. ద్రవ్య విధాన సాధనాలు లేదా పరపతి నియంత్రణ సాధనాలు రెండు రకాలు: అవి.

1. పరిమాణాత్మక పరపతి నియంత్రణ సాధనాలు
2. గుణాత్మక పరపతి నియంత్రణ సాధనాలు

* పరిమాణాత్మక పరపతి నియంత్రణలో భాగంగా రిజర్వ్ బ్యాంక్ దేశంలో పరపతి పరిమాణాన్ని, ద్రవ్య సరఫరాను నియంత్రిస్తుంది.
* గుణాత్మక పరపతి విధానం అంటే పరపతి, ద్రవ్య సరఫరా ఉపయోగాన్ని నియంత్రించడం. దీనికోసం మార్జిన్లను మార్చడం, విచక్షణాత్మక వడ్డీరేటు, వినియోగదారుల పరపతి నియంత్రణ, పరపతి రేషనింగ్, నైతికోద్బోధ, ప్రత్యక్ష చర్యలు లాంటి విధానాలను ఆర్‌బీఐ పాటిస్తుంది.

IBPS - RRBs Recruitment

No. of Questions: 80 Maximum Marks: 80 Time: 45 Mts.

ప్రతిభ

IBPS Officers Prelims Model Paper - 2017

Reasoning Ability

Directions (1-5): In each of the following questions, relationship between different elements is shown in the statements. The statements are followed by two Conclusions numbered I and II. Study the Conclusions based on the given statements and mark the appropriate answer: Give answer

1) If both the Conclusion I and Conclusion II are true
2) If either Conclusion I or Conclusion II is true
3) If neither Conclusion I nor Conclusion II is true
4) If only Conclusion I is true
5) If only Conclusion II is true

1. Statements: A ≤ R ≤ N = G ≥ T > S
Conclusions: I. A < S II. A = S

(2 - 3):
Statements: C > R ≤ E = T; R < Y; U ≥ E

2. Conclusions: I. C > Y II. U ≥ Y

3. Conclusions: I. U ≥ R II. T ≤ U

(4-5):
Statements: P ≥ R = B ≤ S; C ≤ B > Z

4. Conclusions: I. Z = P II. S ≤ Z

5. Conclusions: I. C < S II. C = S

Directions (6 - 7): These questions are based on the position of English alphabets.

6. Four of the following five are alike in a certain way and so form a group. Which is the one that does not belong to the group?
1) LOJ 2) FID 3) RUP
4) ILN 5) CFA

7. Which of the following will be the next letter in the following letter series?
B C E H L ?
1) Q 2) P 3) O
4) Cannot be determined 5) None of these

Directions (8 - 10): Study the following information to answer the given questions:

A building has seven floors numbered one to seven, in such a way that the ground floor is numbered one, the floor above it, number two and so on such that the topmost floor is numbered seven. One out of seven people viz. A, B, C, D, E, F and G lives on each floor. A lives on fourth floor. E lives on the floor immediately below F's floor. F does not live on the second or the seventh floor. C does not live on an odd numbered floor. B does not live on a floor immediately above or below C's floor. D does not live on the top-most floor. G does not live on any floor below E's floor.

8. Who lives on the topmost floor?
1) B 2) C 3) E 4) G
5) Cannot be determined

9. Who lives immediately above D's floor?
1) A 2) B 3) C 4) F 5) G

10. Four of the following five are alike in a certain way and so form a group. Which is the one that does not belong to that group?
1) F 2) D 3) B 4) G 5) C

Directions (11 - 15): Study the following information to answer the given questions:

In a Group of 5, each person has an exclusive and different preference (has/ likes) for a pen, a watch and a car. Pen preferences are



Parker, Lamy, Pointer, Lexi and Cello. Car preferences are WagonR, Swift, Santro, Mica and City. Watch preferences are Timex, Titan, Fastrack, Samay and Citizen. Suman has Mica and Parker but does not prefer among watches -Titan or Fastrack. The one who has Swift, likes Fastrack. Mrudula has preference for City, Cello and Citizen. Amit has preference for Lamy and Timex. Veena prefers WagonR and Lexi. Harsh's preference for a watch is not Titan.

11. Which watch is Suman's preference?
1) Titan 2) Fastrack 3) Samay
4) Cannot be determined 5) None of these

12. Which pen is Harsh's preference?
1) Lamy 2) Pointer 3) Lexi
4) Cannot be determined 5) None of these

13. Which watch is Harsh's preference?
1) Samay 2) Fastrack 3) Timex
4) Cannot be determined 5) None of these

14. Who's preference is Swift?
1) Harsh 2) Amit 3) Veena
4) Cannot be determined 5) None of these

15. Which watch is Veena's preference?
1) Samay 2) Fastrack 3) Titan
4) Cannot be determined 5) None of these

Directions (16 - 18): In each question below is given a statement followed by two assumptions numbered I and II. An assumption is something supposed or taken for granted. You have to consider the statement and the following assumptions and decide which of the assumptions is implicit in the statement. Give answer

1) If only assumption I is implicit.
2) If only assumption II is implicit.
3) If either assumption I or II is implicit.
4) If neither assumption I nor II is implicit.
5) If both assumptions I and II are implicit.

16. Statement: Please send an official letter rather than semiofficial on this subject this time.
Assumptions:
I. The format and emphasis of different types of letters is different.
II. We can send different types of letters on the same subject.

17. Statement: Please check the availability of 2 tickets from Delhi to Lucknow.
Assumptions:
I. Person checking knows the desired mode of travel.
II. Person checking knows the details of the person travelling.

18. Statement: If you want to increase your writing speed, use 0.7 pen.
Assumptions:
I. There are different types of pens available.
II. The person being told understands what is 0.7 pen.

Directions (19 - 20): Each of the questions below consists of a question and two statements numbered I and II given below it. You have to decide whether the data provided in the statements are sufficient to answer the question. Read both the statements and Give answer

1) If the data in statement I alone is sufficient to answer the question, while the data in statement II alone is not sufficient to answer the question.
2) If the data in statement II alone is sufficient to answer the question, while the data in statement I alone is not sufficient to answer the question.
3) If the data either in statement I alone or in statement II alone is sufficient to answer the question.
4) If the data in both the statements I and II together are not sufficient to answer the question.
5) If the data in both the statements I and II together are necessary to answer the question.

19. On which day was Yasir born? (His date of birth is February 29)
I. He was born between year 2005 and 2011.
II. He will complete 4 years on February 29, 2012.

20. Out of 64 students, 38 play both chess and cricket. How many students play only chess?
I. Out of 64 students, 22 students don't play any game. 4 students play only cricket.
II. Out of 64 students, 20 are girls and 10 of them don't play any game.

Directions (21 - 25): Study the following information carefully and answer the questions given below:

Nine persons – P, Q, R, S, T, U, V, W and X - are seated in a straight line facing north but not necessarily in the same order. T sits fourth to the left of W. Neither T nor W sits at the extreme ends of the line. Only one person sits between X and R. Neither X nor R is an immediate neighbour of W. P sits second to the right of X. Only two persons sit between P and S. Q is not an immediate neighbour of S or P. V is not an immediate neighbour of X.

21. What is the position of V with respect to Q?
1) Fifth to the right
2) Immediate neighbour
3) Second to the right
4) Third to the right
5) Other than those given as options

22. Which of the following represents persons seated at two extreme ends of the line?
1) S, R 2) Q, S 3) R, P
4) X, Q 5) V, X

23. How many persons are seated between R and P?
1) One 2) Two 3) Three
4) Four 5) None

24. If T is related to V and Q is related to P in a certain way, to which of the following would X be related to following the same pattern?
1) Q 2) T 3) R 4) S 5) W

25. Who amongst the following sits exactly in the middle of the persons who sits seventh from the left and the person who sits sixth from the right?
1) P 2) Q 3) T 4) S 5) V

Directions (26 - 30): Study the following information carefully and answer the questions given below :

Seven persons namely, M, N, O, P, Q, R and S attended seminars in seven different cities viz, London, Paris, Bangkok, New York, Madrid, Tokyo and Seoul on seven different days of the same week starting from Monday to Sunday, but not necessarily in the same order. S attended Seminar on Wednesday. Only one person attended Seminar between S and the person who attended Seminar in Seoul. Only three persons attended Seminars between R and the person who attended Seminar in Seoul. Only one person attended Seminar between Q and the person who attended Seminar in Seoul. O attended Seminar immediately before P. Only two persons attended Seminars between P and the person who attended Seminar in Bangkok. M did not attend Seminar on Saturday. M attended Seminar immediately before the person who attended Seminar in Tokyo. N attended Seminar immediately before the person who attended Seminar in London. O did not attend Seminar in New York. N attended Seminar in Madrid but not on Monday.

26. Four of the following five are alike in a certain way as per the given arrangement and hence form a group. Which is the one that does not belong to that group?
1) O – Wednesday 2) N – Friday
3) M - Thursday 4) Q – Saturday
5) S - Tuesday

27. Which of the following represents the day on which N attended a Seminar?
1) Saturday 2) Sunday 3) Thursday
4) Tuesday
5) Other than those given as options

28. Who amongst the following attended Seminar in Seoul?
1) M 2) O 3) Either M or P 4) P
5) Cannot be determined

29. Which of the following combinations of Day-Person-City is definitely true?
1) Monday – Q – Bangkok
2) Friday – M – London
3) Saturday – R – Tokyo
4) Tuesday – N – Madrid
5) Thursday – O – Paris

30. Which of the following statements is true as per the given arrangement?
1) The one who attended Seminar in New York attended on Tuesday.
2) N attended Seminar on Saturday immediately after P.
3) M attended Seminar exactly between S and O
4) P attended Seminar on Tuesday in Paris
5) None of the given statements is true

Key

1-3	7-1	13-2	19-3	25-1
2-3	8-4	14-1	20-1	26-3
3-1	9-3	15-3	21-5	27-1
4-3	10-5	16-5	22-2	28-4
5-2	11-3	17-1	23-3	29-5
6-4	12-2	18-5	24-4	30-2.

(మిగతా ప్రశ్నలు రేపటి పేజీల్లో)

Mail your feedback to..
pratibhadesk@eenadu.net

హాయ్! బుజ్జీ!!

కృష్ణా ముకుందా ముకుందా!

చిన్ని కన్నయ్య పుట్టిన రోజు కృష్ణాష్టమి. ఈ పండగ వచ్చిందంటే మన దేశమంతా సందడే సందడి. వీధి వీధినా ఉట్లు కొడుతూ, గోపాలుణ్ని భక్తిగా ఆరాధిస్తూ అన్ని చోట్లా వేడుకలే. ఈ సందర్భంగా కృష్ణుడికి సంబంధించిన కొన్ని విశేషాలు తెలుసుకుందామా!





ఎత్తైన గుడి!

- ప్రపంచంలోనే ఎత్తైన కృష్ణుడి గుడిగా 'బృందావన చంద్రోదయ మందిర్' రికార్డులకెక్కింది.
- దీని ఎత్తు 700 అడుగులు అంటే దాదాపు 70 అంతస్తుల భవనమంత ఎత్తు.
- ఇదున్నది ఉత్తర్‌ప్రదేశ్ లోని బృందావన్‌లో.
- 2014లో ప్రారంభమైన దీని నిర్మాణం మరికొంత కాలంలోనే పూర్తికానుంది.
- పండగ సందర్భంగా ఇక్కడి రాధాకృష్ణుల విగ్రహ మూర్తులకు భక్తి శ్రద్ధలతో పూజలు చేస్తారు.



శ్రీకృష్ణునికీ ఉందో మ్యూజియం

- ఈ మ్యూజియం పేరు 'శ్రీకృష్ణ సంగ్రహాలయ్.'
- హరియాణాలోని కురుక్షేత్రలో ఉంది.
- రకరకాల కృష్ణుడి ప్రతిమల్ని ఇక్కడ చూడొచ్చు. కళాకారులు వేసిన కళాఖండాలు ఓవైపు కనువిందు చేస్తాయి. శిలలతో చెక్కిన శిల్పాలొకవైపు; మట్టి, కంచుతో తయారుచేసిన రకరకాల విగ్రహాలు మరోవైపు దర్శనమిస్తాయి.
- అర్జునుడికి కృష్ణుడు భగవద్గీతను బోధించడం, అంపశయ్యపై ఉన్న భీష్ముడు... లాంటి మహాభారతంలోని సన్నివేశాలు ఇక్కడ నిలువెత్తు బొమ్మల రూపంలో కనువిందుచేస్తాయి.

మీకు తెలుసా?

- ఈ పండగను మనతోపాటు నేపాల్, బంగ్లాదేశ్, ఫిజి, పాకిస్థాన్... దేశాల్లోనూ చేసుకుంటారు.



చేత వెన్నముద్ద!

- చిన్ని కృష్ణుడి వెన్న ముద్ద తమిళనాడు లోని మహాబలిపురంలో ఉంది.
- వాస్తవానికి ఇది ఓ పెద్ద రాయి. దీని పేరే 'కృష్ణుని వెన్న ముద్ద'.
- కన్నయ్య ఓసారి అమ్మ మజ్జిగ కుండ లోని వెన్నముద్దను దొంగిలించి తెచ్చాడని, అదే ఇక్కడ రాయి రూపంలో మారిందని చెబుతారు.



- దాదాపు ఆరు మీటర్ల ఎత్తు, ఐదు మీటర్ల వెడల్పు ఉన్న ఇది 250 టన్నులకు పైగా బరువుంటుందట.
- పూర్తిగా ఏటవాలు ప్రదేశంలో కొంచెం మాత్రమే భూమిపై ఆనుకుని ఉంటుందిది. చూస్తే అమ్మో కిందికి దొర్లి పడిపోతుందేమోనని భయమేస్తుంది. అలా ఎప్పుడైనా జారిపోతుందేమోనని దీన్ని ఇక్కడి నుంచి కదల్చడానికి చాలా ప్రయత్నించారు. 1908లో ఒకసారి ఏడు ఏనుగులతో దీన్ని పక్కకి లాగించారు. అంతకంటే ముందు పల్లవ రాజైన నరసింహ వర్మన్ సైతం దీన్ని జరిపించేందుకు ప్రయత్నించారు. అయితే 1200 ఏళ్లుగా ఇది ఒక్క అంగుళమైనా కదల కుండా అలానే ఉంది.

ఐదు తేడాలు కనుక్కోండి





కలలుకంటూ కూర్చుంటే పని అణువంతైనా ముందుకు సాగదు, కష్టపడితేనే పూర్తవుతుంది

- భగవద్గీత

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- flute = వేణువు
- నవనీతం = తాజావెన్న

నవ్వుల జల్లులు!

మొదటివ్యక్తి: నాలుగో నెంబరు ప్లాట్‌ఫారానికి ఎలా వెళ్లాలండీ?
రెండో వ్యక్తి: ఫ్లాట్‌ఫారం టిక్కెట్టు కొనుక్కుని!

- ***దండెం రాజయ్య,*** *డోర్నకల్*

టీచర్: గోపీ అదేంటి? సగం పుస్తకం చింపేశావు?
గోపి: మీరే కదా టీచర్ పొదుపుగా ఉండాలన్నారు. అందుకే మరో సగం ఇంట్లో దాచా.

- ***ఎం. లింగమూర్తి,*** *నల్లగొండ*

చిలిపి ప్రశ్న

వేగంగా పరిగెత్తే నది?

- **రెడ్డి రామలక్ష్మి,** కాకినాడ

చెప్పగలరా?

మాటలో ఉన్నా కానీ ఆటలో లేను,
ధరంలో ఉన్నా కానీ వరంలో లేను,
ఆవులో ఉన్నా కానీ ఆకులో లేను,
పాడులో ఉన్నా కానీ పాములో లేను.
ఇంతకీ నేనెవరో చెప్పగలరా?

కిట్టయ్యవే అన్నీ!

ఇక్కడున్న సినిమా పేర్లు పట్టికలో ఉన్నాయి. కనుక్కోండి.

శ్రీకృష్ణ పాండవీయం, శ్రీకృష్ణ విజయం, శ్రీకృష్ణ సత్య, శ్రీకృష్ణమాయ, శ్రీకృష్ణతులాభారం, కృష్ణ లీలలు. ముకుంద, మురారి, గోపాల గోపాల, కన్నయ్యకిట్టయ్య, శ్రీకృష్ణార్జునయుద్ధము

గో	శ్రీ	కృ	ష్ణ	స	త్య	శ్రీ	ము
పా	కృ	ష్ణ	కు	క	ణి	రా	ద్ధ
ల	ష్ణ	లీ	య	న్న	రి	శ్రీ	యు
గో	తు	ల	మా	య్య	ము	కృ	న
పా	లా	లు	ష్ణ	కి	కుం	ష్ణ	ర్జు
ల	భా	రా	కృ	ట్ట	ద	వి	ష్ణా
రు	రం	ధ	శ్రీ	య్య	స	జ	కృ
శ్రీ	కృ	ష్ణ	పాం	డ	వీ	యం	శ్రీ

కృష్ణయ్య నామాలు

ఇక్కడి పదాలు పట్టికలో ఉన్నాయి. కనుక్కోండి

L	H	R	S	H	I	K	E	S	H	A
Y	M	A	F	X	Y	T	Q	Y	Q	P
Z	U	L	C	T	R	V	K	A	H	A
F	R	Z	L	Y	G	N	D	M	R	R
P	L	M	U	K	U	N	D	A	D	M
T	I	G	N	L	I	T	D	L	B	A
Z	D	G	F	V	M	O	A	V	L	D
X	H	L	O	C	M	R	Z	R	D	H
K	A	G	G	A	Y	K	R	L	G	A
L	R	Q	D	C	N	R	M	D	G	V
M	A	D	H	U	S	U	D	A	N	A

GOVINDA, MUKUNDA, HRSHIKESHA, MADHAVA, MURLIDHARA, ACYUTA, DAMODARA, MADHUSUDAN

జవాబులు: **చిలిపిప్రశ్న:** గంగా! **చెప్పగలరా:** మాధవుడు
ఐదు తేడాలు కనుక్కోండి: మురళి, నెమలీక, వెన్న, కుండ, కడియం

ఉట్టికొట్టేందాం..: కృష్ణాష్టమినాడు ఉట్టిఉత్సవం ఒక ఆచారం. కృష్టాష్టమి వచ్చిందంటే యువకులలో సందడే సందడి.. ఊట్టి కట్టి.. రంగులు పూసుకొని.. ఉత్సాహంగా ఈ వేడుకలలో పాల్గొంటారు. తిరుమల తిరుపతి దేవస్థానం హిందూధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో జిల్లాలో పది ఆలయాల్లో ఉట్టిఉత్సవాలు నిర్వహించనుంది. శ్రీకాకుళం సమీపంలో పెద్దపాడు, హయతీనగరం నగరంలో, నారాయణతిరుమల ఆలయంలో, నరసన్నపేట, మందస, టెక్కలి పాలకొండ, పాతపట్నం, రేగిడి ఆమదాలవలస ఇచ్ఛాపురం, మెళియాపుట్టి, జలుమూరు తదితర మండలాల్లోని పలుగ్రామాల్లో ఉట్టి ఉత్సవాలను నిర్వహించనున్నారు. యువకులు ఈ ఉట్టికొట్టే కార్యక్రమంలో పాల్గొనున్నారు. మెళియాపుట్టి మండలంలోని చాపర గ్రామంలో కొలువైన వేణుగోపాల స్వామి ఆలయంలో మూడేళ్లుగా యువకులు ఉట్టిసంబరాలు చేస్తున్నారు.



కృష్టజన్మాష్టమి వచ్చిందంటే చాలు..తమ పిల్లలకు ఓ గోచీపెట్టి, చేతులకు, కాళ్లకు గజ్జెలు కట్టి, చేతిలో వేణువు, తలపై నెమలి పింఛంతో అలంకరించేస్తుంటారు తల్లిదండ్రులు. తమపిల్లలు ఆడైనా, మగైనా వారిలో వేణుగానలోలుణ్ని చూసుకొని మురిసిపోతారు. అంతగా తెలుగువారిని ప్రభావితం చేశాడు ఆ కొంటెకృష్ణుడు. సోమవారం శ్రీకష్ణాష్టమి. తోయంపు కురులతో తూగేటి శిరసుతో, మోగుతున్న కనకపు మువ్వల పాదాలతో పాయక యశోద వెంట పారాడు శిశువు..బుడిబుడి అడుగులేస్తూ మనింటికి వస్తున్నాడు చిన్ని కృష్ణుడు. చేతవెన్నముద్దతో చెంగల్వపూదండతో స్వాగతం పలుకుదామా మరి!

–న్యూస్‌టుడే, శ్రీకాకుళం (సాంస్కృతికం), మెళియాపుట్టి



రా.. రా.. కృష్ణయ్యా మాఇంటికి

నేడు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

జిల్లాలో శ్రీకృష్ణవేడుకలు అత్యంత ఉత్సాహం, ఉల్లాసభరితంగా జరుపుకుంటారు. శాలిహుండంలో, శ్రీకాకుళం, మెళియాపుట్టి మందస ప్రాంతాల్లో ఉన్న శ్రీవేణుగోపాలస్వామి దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. జిల్లాలో రెండురోజులు పాటు ఈవేడుకలను జరుపుకోవడం సంప్రదాయం. శ్రీవైష్ణవ సంప్రదాయంలో ఒకరోజు, యాదవసామాజిక వర్గంవారు ఇంకొక రోజు పండుగను సంతోషంగా జరుపుకుంటారు. వారంరోజుల ముందు నుంచే అక్షయపాత్రలు తలపై పెట్టుకొని కృష్ణుని గీతాలను ఆలపిస్తూ.. శ్రీకృష్ణాష్టమి పండుగ రాకను తెలియజేశారు భక్తులు. శ్రీకృష్ణపుట్టుకను లీలలను గానరూపంలో వివరించారు. ఆలయాల్లో సాంస్కృతిక, ఆధ్యాత్మిక సంస్థల ఆధ్వర్యంలో చిన్నికృష్ణుని పోటీలు నిర్వహించనున్నారు.

● **చిన్ని పాదాలు.. చిట్టి పాదాలు :** ఈ పండుగనాడు ఇళ్లల్లో కృష్ణపూజించి, ఇంటిముందు చిన్నిచిన్ని పాదాలు ముగ్గులు వేసి మరీ బాలకృష్ణుడిని ఆహ్వానిస్తారు. బాలకృష్ణుని బొమ్మను ఊయల్లో వేసి జ్యోఅచ్చుతానంద జోజో ముకుందా అంటూ జోలలుపాడతారు.

రాధాగోవిందుడు

మెళియాపుట్టి, న్యూస్‌టుడే : ఆంధ్రా-ఒడిశా సరిహద్దు ప్రాంతమైన మెళియాపుట్టి మండలంలో మహేంద్రతనయ నదీపరివాహక ప్రాంతంలో కొలువై.. ఉత్కళ సంస్కృతిక సంప్రదాయాలతో ప్రఖ్యాత గాంచిన శ్రీరాధగోవిందుని ఆలయంలోని గోవిందుడు పర్లాఖెముండి రాజుల ఇలవేల్పు. కృష్టాష్టమి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక ఆలంకరణలతో పూజాకార్యక్రమాలు నిర్వహించనున్నారు.







చిన్నారుల శ్రీకృష్ణవేషధారణలు

ఇస్కాన్ ఆలయంలో ...

ఎచ్చెర్ల, న్యూస్‌టుడే: ఎచ్చెర్ల మండలం తోటపాలెం పంచాయతీ పరిధిలో నవభారత్ కూడలి వద్ద ఉన్న ఇస్కాన్ ఆలయంలో (అంతర్జాతీయ శ్రీ కృష్ణ సంఘం) సోమవారం ఉదయం నుంచి ఘనంగా శ్రీ కృష్ణజన్మాష్ఠపూజలు నిర్వహించనున్నారు. ఇస్కాన్ ఆలయం ఇన్‌ఛార్జి లక్ష్మీకాంత్ మాట్లాడుతూ ఉదయం నుంచి సంకీర్తన, ప్రత్యేక దర్శనం, మహాప్రసాద వితరణ, పుస్తక ప్రదర్శన, అభిషేక పూజలు, జన్మాష్ఠమి పూజలు, నందోత్సవం, విందు భోజనం, వ్యాసపూజ, మహాభిషేకం తదితర పూజలు నిర్వహిస్తామన్నారు. పొన్నాడ పంచాయతీలోని పొన్నాడ కొండపై ఇస్కాన్ దేవాలయం నిర్మాణానికి స్థలం కేటాయించినా ఇప్పటికి స్థలం చదును పనులు మాత్రమే చేపట్టామని, ఇంకా పూర్తిస్థాయిలో నిర్మాణ పనులు ప్రారంభించలేదని తెలిపారు.



అభయాలిచ్చే రాజగోపాలస్వామి



మందస, న్యూస్‌టుడే : మందసలోని పురాతన ఆలయాల్లో శ్రీరాజగోపాలస్వామి ఆలయం ఒకటి. మందస సంస్థానాన్ని పాలించిన రాజుల కాలంలో నిర్మితమైన ఈ ఆలయం రెండు దశాబ్దాల క్రితం పిడుగు పడి పాడయ్యింది. దానిస్థానంలోనే మళ్లీ ఆలయాన్ని నిర్మించారు. ఏటా శ్రీకృష్ణాష్టమికి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఉట్టి సంబరం ఇక్కడి ప్రత్యేకత. మండలంలోని వివిధ గ్రామాల నుంచి యాదవులంతా ఈ సంబరంలో పాల్గొంటారు.



మన్యంలో భారీ వర్షం



సీతంపేట:పరవళ్లు తొక్కుతూ దిగువకు పారుతున్న బగ్గామర్రిపాడు గెడ్డ నీరు

సీతంపేట, న్యూస్‌టుడే : సీతంపేట మన్యంలో ఆదివారం భారీ వర్షం కురిసింది. ఒక్కసారిగా వాతావరణంలో మార్పులు జరిగి భారీ వర్షం కురవడంతో గంగ తేలింది. అటవీ ప్రాంతంలో అదే మాదిరిగా వర్షం కురవడంతో కొండవాగుల మీదుగా భారీగా నీరు దిగువకు ప్రవహించింది. బగ్గామర్రిపాడు గెడ్డతో పాటు ఇతర కొండవాగులు పరవళ్లు తొక్కుతూ దిగువకు ప్రవహించి నదుల్లో కలిశాయి. తాజా వర్షంతో మన్యంలో వరి దమ్ములు పూర్తి చేసుకునేందుకు వీలు కలుగుతుందని అంటున్నారు. గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షానికి ఇది తోడవ్వడంతో మరింత నీరు నిల్వ అయ్యింది. దీంతో పాటు స్వల్ప గాలి వీచింది. భామిని మండలంలోనూ జల్లులు కురిశాయి.

మెళియాపుట్టి, న్యూస్‌టుడే : మండలంలో కురిసిన భారీ వర్షానికి ముక్తాపురం గ్రామం జలమయంగా మారింది. రాత్రి 10గంటల సమయంలో గ్రామంలోకి ప్రవాహపు నీరు చేరింది. సాయంత్రం కురిసిన వర్షంతో నీటి ప్రవాహం ఉద్ధృతంగా ప్రవహించింది. భరణికోట పంచాయతీ పరిధిలో చెరువులు పొంగి పొర్లడంతో తంగిణి, ముక్తాపురం పరిధి పలు చెరువులకు గండ్లు పడినట్లు సమాచారం. గ్రామస్థులు తెలిపిన వివరాలు మేరకు రాత్రి సమయంలో వ్యవసాయ క్షేత్రలు ముంపునకు గురై గ్రామంలోని ఎస్సీ వీధి, ప్రధాన వీధులలోకి నీరు ప్రవహించింది. దీంతో ప్రజలు రాత్రంతా అవస్థలు పడ్డారు.



ముక్తాపురం గ్రామంలోకి వచ్చిన వరద నీరు